ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

16-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 74 పేజీలు: 16 వెల: 6.50

వీసాల రద్దుపై కోర్టును ఆశ్రయించిన విదేశీ విద్యార్థులు 5లో

జెనీవాలో వేలానికి గోల్కొండ నీలి వజ్రం

## నేషనల్ హెరాల్డ్‌కేసులో సోనియా, రాహుల్ పేర్లు

### చార్జిషీట్ దాఖలు చేసిన ఇడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ విదేశీ విభాగం చీఫ్ సామ్ పిట్రోడాపై మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చార్జిషీట్ దాఖలు చేసింది. ప్రత్యేక కోర్టు ఏప్రిల్ 25ను విచారణ తేదీగా నిర్ణయించింది. ప్రస్తుత ప్రాసిక్యూషన్ ఫిర్యాదును తదుపరి విచారణకు తీసుకుంటారు, అభియోగం ఆధారంగా... కక్షిదారుల తరపు ప్రత్యేక న్యాయవాది మరియు దర్యాప్తు అధికారి కూడా కేసు డైరీలను కోర్టు పరిశీలన కోసం సమర్పించేలా చూసుకోవాలి అని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే అన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై చార్జిషీట్ దాఖలు చేయడం ఇదే మొదటిసారి. శనివారం ఇడి రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తుల స్వాధీనంకోసం నోటీసులు జారీచేసింది. వీటిని నవంబర్ 2023లో >>2



మంగళవారం మంత్రిమండలి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం

- రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లుతో హైకోర్టు భవనాల నిర్మాణం
- స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటుకు ఓకే
- విశాఖలో ఐటీ హిల్-3 పైన టిసిఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయింపు : సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, ఏప్రిల్15, ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌ను రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపినట్లు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఎస్సీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం జరిగింది. సమావేశంలోదాదాపు 24అజెండా అంశాలపై మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రి వర్గంలో కీలక చర్చ జరిగింది.రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. జాతీయ ఎస్సీ కమిషన్ పరిశీలన తర్వాత తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వచ్చింది. ఈ క్రమంలో ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

దీనిపై మంత్రివర్గంలో చర్చించి తుదినిర్ణయం తీసుకుంది.మంత్రి వర్గం సిఆర్‌డిఏ 46 ఆధారిటీ నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్లకు ఆమోదం తెలిపింది.ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదించింది.. రూ. 617 కోట్లతో అసెంబ్లీ బేస్ మెంట్ + జీ+3+ వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు + పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు,ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్‌ఓఏ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. రూ.786 కోట్లతో హైకోర్టు బేస్ మెంట్ + జీ + 7 అంతస్తుల్లో నిర్మాణం, బిల్డప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు ఎత్తు 55 మీటర్లు... ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్‌ఓఏ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదించనుంది. అలాగే పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 5వ సమావేశం నిర్ణయాలను ఆమోదిస్తుంది. రూ. 30, 667 కోట్ల పెట్టుబలతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల ఎస్ఐపిబిలో నిర్ణయం తీసుకుంది. వీటి ద్వారా 32,133 ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, గుంటూరు, చిత్తూరు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాలో సీనరేజీ ఫీజు వసూలు కాంట్రాక్టు గడువు పెంచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపింది. విశాఖ ఐటీ హిల్స్‌లో టిసిఎస్‌కు 21.66 ఎకరాల భూమిని రూ. 99 పైసలకు లీజు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతుంది. టిసిఎస్ ఏర్పాటు ద్వారా రూ.1370 కోట్ల రూపాయల మేర >>2



## చదువుకు పేదరికం అడ్డు కాదు

### 'షైనింగ్ స్టార్స్2025'లో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారని, ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మీరంతా విజేతలు.. మీకు హ్యాట్సాఫ్.. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం.. మిమ్మల్నిచూసి చాలా గర్వపడుతున్నాని భావోద్వేగానికి గురయ్యారు. ప్రైవేటు ఇంటర్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యనభ్యసించి మార్కుల్లో రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచిన 52 మంది విద్యార్థులను 'షైనింగ్ స్టార్స్ 2025' >>2

## పోలవరం, అమరావతి నిర్మాణం ప్రభుత్వ లక్ష్యం

### సచివాలయంలో మంత్రులు కేబినెట్ వివరాల వెల్లడి

**విజయవాడ. ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికి జీవనాడి పోలవరం,అమరావతి మహా నగరాన్ని నిర్మించే దిశలో ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోందని రాష్ట్ర మంత్రులు తెలిపారు.అయిదేళ్ల విధ్వంస పాలననుంచి ఆర్థికంగాను, సామాజికంగాను 10 నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో సాధించామని తెలిపారు. రాష్ట్ర జల వనరులు, సాంఘిక సంక్షేమం,హోం,పర్యాటక శాఖల మంత్రులు డా.నిమ్మల రామానాయుడు, డా.డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత,కందుల దుర్గేశ్‌లు మంగళవారం సచివాలయం ప్రాంగణంలో ప్రభుత్వం పథకాలు, మంత్రివర్గంలో తీసుకున్న పలు నిర్ణయాలు మీడియాకు వివరించారు. పూల సుబ్బయ్య వేలిగొండ ప్రాజెక్ట్‌లోని ప్యాకేజీలకు సంబంధించి నల్లమల జలాశయాన్ని నింపడానికి అవసరమైన కీలక పనులకు రూ.106.39 కోట్ల పరిపాలనామోదానికి చేసిన ప్రతిపాదనలకు,"ఫీడర్ కాలువ మరియు తీగలేరు కాలువ హెడ్ వర్క్" పనులు కొనసాగించడానికి ఎంఇఐఎల్,హైదరాబాద్‌కు మరియు "తూర్పు ప్రధాన కాలువ యొక్క హెడ్ రెగ్యులేటర్" పనులను ఎస్.సి.ఎల్ ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్, హైదరాబాద్‌కు వర్క్ ఆర్డర్ జారీకి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రవర్గం ఆమోదం తెలిపింది. పోలవరం ప్రాజెక్ట్ యొక్క మిగిలిన హెడ్ వర్క్స్ పనులు అప్పగించబడిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌కు, ఒప్పంద షరతుల ప్రకారం చెల్లించవలసిన రూ.57.56 కోట్ల మొత్తాన్ని మరియు తుదిబిల్లుతో పాటు చెల్లించవలసిన రూ.36.37 కోట్ల చెల్లించేందుకు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పేషీలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఒక వీడియోగ్రాఫర్ పోస్ట్‌ను నెలకు రూ.60,000/ పారితోషికంతో నియమించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈవీడియోగ్రాఫర్ పదవీ కాలం ఉప మంత్రిపదవీ కాలానికి అనుగుణంగా కొనసాగించబడుతుంది. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం,రెల్లి గ్రామంలో రాష్ట్ర హోం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రానికి సర్వే నెంబర్లు 3671, 368లలో గల 516.58 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎకరం రూ. 27లక్షలకు కేటాయి స్తూ గతంలో జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 630 ను రద్దు పరుస్తూ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

2018 ఆగస్టులో సంభవించిన తుఫాన్ కారణంగా కురిచిన భారీ వర్షాలకు యర్రకాల్వ పరివాహక ప్రాంతంలో పడిన గండ్లు ఇతర 48 పునరుద్ధరణ పనులను తాత్కాలిక ప్రాతిపదికన రూ.331 లక్షల అంచనా వ్యయంతో చేసిన పనులకు పోస్ట్ ఫ్యాక్టో పరిపాలన ఆమోదానికి చేసినప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. చిత్తూరు జిల్లా, కుప్పం మండలం, బైరుగనిపల్లె మొత్తం 1.99 ఎకరాల ప్రభుత్వ భూమిని, అదే గ్రామం లోని మొత్తం 1.31 ఎకరాల పట్టా భూమితో మార్పిడి చేయడానికి మంత్రివర్గం ఆమోదించింది. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా,ముత్తుకూరు వ కృష్ణపట్నం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ పార్క్ కు 87.56 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎవరికీ అన్యాయం జరగకుండా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని, అన్ని వర్గాలను సమానంగా చూడాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

ఈ సందర్భంగా దామాషా పద్ధతిలో ఎవరెవరికి ఏ రకమైన ప్రయోజనాలు కల్పించాలన్న ఆలోచనకు రూపమే కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం అన్నారు. గడిచిన ఐదేళ్లలో గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గతంలో నియంతృత్వం, కక్షసాధింపు తప్ప మరే ఆలోచన చేయని గత ప్రభుత్వానికి, అందరికీ మంచి >>2



మంగళవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు నిమ్మల, దుర్గేష్, అనిత, వీరాంజనేయ స్వామి

## కొత్తగా 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు

### ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను సృష్టిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 1136 ఎస్జీటీలు, 1124 మంది స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు ఉన్నాయి. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా వీటిని భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆటిజం సహా, మానసిక వైకల్యం కలిగిన వారికి విద్యను బోధించేలా ఈ ప్రత్యేక ఉపాధ్యాయులను భర్తీ చేయాల్సిందిగా పేర్కొంటూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఇక మెగా డిఎస్సీ ద్వారా మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనుంది. ఆయా జిల్లాల్లోని స్థానికులతోనే 80 శాతం ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పాఠశాల విద్యా శాఖ పరిధిలో 13,661 పోస్టులు, ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలో 439, బిసి సంక్షేమ శాఖ పరిధిలో 170, ఎస్టీ సంక్షేమ శాఖ పరిధిలో 2024 ఖాళీలు ఉన్నాయి. అలాగే విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ పరిధిలో 49, బాల నేరస్తులకు విద్యా బోధన కోసం 15 టీచర్ పోస్టులు ఉండనున్నాయి.

## విజయసాయికి సిట్ నోటీసులు

**విజయవాడ ఏప్రిల్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ కేసులో తన ప్రమేయం లేదని విజయసాయిరెడ్డి వాదిస్తున్నారు.ఇప్పటికే ఆ మేరకు ఆయన వాంగ్మూలం ఇచ్చారు.ఈ క్రమంలో సిఐడి ఆయనపై విచారణ చేస్తూనే ఉంది.ఈ క్రమంలో ఈ నెల 18న విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొంది. విచారణకు హజరయ్యేందుకు విజయసాయి సుముఖంగా ఉన్నట్లు సమాచారం.ఈ కేసులో ఇప్పటికే ఆయన న్యాయ పోరాటం చేస్తున్నారు.

## అమరావతి భూసేకరణకు నిర్ణయం తీసుకోలేదు


### - మంత్రి నారాయణ



మంగళవారం మీడియాతో మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో మరోసారి భూసమీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు మంత్రి నారాయణ ఐదువేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారని.. దానికోసం భూమి అవసరం ఉందన్నారు..అయితే ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే రైతులు నష్టపోతారనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు మంత్రి చెప్పారు. రాజధానిలోని అనంతవరంలో గ్రావెల్ క్వారీలను మంత్రి నారాయణ పరిశీలించారు. ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు,విజయవాడను కలిపి త్వరలో మెగాసిటీ ఏర్పాటుచేయాలనే ఆలోచనతో >>2

## సకల సౌకర్యాలతో అలిపిరిలో బేస్‌క్యాంప్!



### 25వేలమంది భక్తులు వేచివుండేలా ప్రణాళికలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పన....త్వరితగతిన దర్శనం చేయించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రణాళికలు సిద్దంచేస్తోంది. ఇందుకోసం దేశం నుండి తిరుమలకు వచ్చే భక్తులను అలిపిరివద్ద వేచివుండేందుకు వీలుగా 15 హెక్టార్ల విస్తీర్ణంలో 'బేస్‌క్యాంపు' ఏర్పాటు చేయాలని ఇప్పటికే టిటిడి ట్రస్ట్‌బోర్డు నిర్ణయించింది. గతనెలలో జరిగిన బోర్డు సమావేశంలో ఈ విషయంపై వెల్లడించడంతో ప్రస్తుతం కార్యాచరణ దిశగా అడుగులేస్తోంది. తిరుమలలో ప్రస్తుతం ఉన్న అతిధిగృహాలు, విశ్రాంతి గృహాలు, కాటేజీలు 7,700వరకు గదులు ఉన్నాయి. యాత్రికుల వసతి సముదాయాలు 1,2,3లలో బసచేసేందుకు వీలుగా 6,800 లాకర్లు ఉన్నాయి. ఈ సౌకర్యాలతో 50వేలమంది వరకు భక్తులకు మాత్రమే వసతి కల్పించడం సులభమవుతుంది. ఆపై >>2

## 'క్రాప్ హాలిడే' యోచనలో ఆక్వా సాగు!?



**విజయవాడ, ఏప్రిల్ 15:** ఆంధ్రప్రదేశ్‌లో ఇబ్బడి ముబ్బడిగా ఆదాయానిచ్చే ఆక్వా సాగు ఆశాజనకంగానే ఉన్నా ట్రంప్ సుంకాల భారంతో కుదేలైపోయి, వాటి సాగుదారులు పంట విరామం (క్రాప్ హాలిడే) యోచనలో పడ్డారు.

ఈ సంక్లిష్ట పరిస్థితుల నుంచి రైతు ఎప్పటికీ బయట పడతాడో చెప్పలేని పరిస్థితి ఉంది.ప్రస్తుతమున్న తరుణంలో తమ ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం 'క్రాప్ హాలిడే' (పంట విరామం) గురించి ఆలోచిస్తున్నారు. పెట్టిన పెట్టుబడి చేతి కొచ్చి, సాగు కోసం చేసిన అప్పులు తీరతాయో లేదో అర్థం కాని పరిస్థితిలో తలపట్టుకుని కూర్చున్నాడు. ట్రంప్ సుంకంతో అమెరికాకు ప్రధానంగా వెళ్లాల్సిన రొయ్యల ఎగుమతులు ఆగిపోయాయి. ఆ సమస్య నుంచి ఎప్పటికి గట్టెక్కుతామో, అసలు గట్టెక్కుతామో లేదోకూడా తెలియని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. సాగుకు ముందు హెచ్చరికలు ఉండి ఉంటే రైతులు ప్రత్యామ్నాయం ఆలోచించుకుని ఉండే వారు. కానీ ఈసారి అలాంటి పరిస్థితి లేదు. సాగు బాగా జరిగి తీరా చెప్పుకోదగిన పంట చేతికందాకా అమెరికా సుంకాల భారం నెత్తిన పడింది. దాంతో రొయ్యల పంట ముందుకు కదిలే దారి లేదు. ఆక్వా రైతు ఇరుకున పడ్డాడు. అతని పరిస్థితి అడకత్తెరలో పోక చెక్క మాదిరిగా మారింది.

సుంకాల భారంతో విదేశాలకు వెళ్లాల్సిన రొయ్యల ఎగుమతులు స్వదేశంలోనే ఉండి పోయాయి. ప్రస్తుతం రొయ్యల ఉత్పత్తులు చెరువుల్లోనే ఉన్నాయి. వాటిని నిల్వచేసిన సందర్భంలోనూ నిల్వ ఛార్జీల భారం పెరిగింది. అయినా సాగు ఉత్పత్తుల్ని నిల్వ చేయగల శీతల గిడ్డంగులు కూడా తగినన్ని లేవు. పూర్తిగా ఎగుమతులు జరిగితే తప్ప కొత్త పంట వేసేందుకు అవకాశం లేదు. ఈ పరిస్థితుల్లో ఏమి చేసినా ఆక్వా రైతులకు ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి కనిపించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఆక్వా రైతును ఊరడించడం సాధ్యమయ్యే పని కాదు. అయినా రాష్ట్ర ప్రభుత్వం తాను చేయగలిగినంతా చేస్తున్నామన్న నమ్మకం కలిగించే ప్రయత్నంచేస్తోంది. ఆక్వా రైతు నిలబడాలంటే >>2

## రెండు నెలలు సముద్రంలో వేట నిషేధం

### ఉత్తర్వులు జారీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లాలో వేటనిషేధం అమలులోకి వచ్చింది.ప్రతి ఏడాది రెండు నెలల పాటు సముద్రంలో మత్స్య సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వేట నిషేధం అమలు చేస్తుంది. దానికి అనుగుణంగా జూన్ 15 వరకు సముద్రంలోకి వెళ్లడానికి అవకాశం లేకుండా కోస్ట్ కార్డ్ కోస్టల్ సెక్యూరిటీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేశారు. మరోవైపు వేట విరామం పరిహారం డబ్బులు ఇవ్వాలని మత్స్యకారులు కోరుతున్నారు. ఏడాదిలో పదినెలలు సముద్ర గర్భంలో మత్స్య సంపదను పట్టుకుని కుటుంబాలను పోషిస్తారు. కాకినాడ జిల్లాలో, ఆరు మండలాలలో 24,500 మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. జిల్లాలో మెకనైజ్డ్ బోట్లు 483, మోటార్ బోట్లు 3,800 ఉన్నాయి.ఆ బోట్లకు ఉన్న ఇంజన్‌ల వల్ల సముద్రంలో గుడ్లు పూర్తిగా నాశనం అయిపోతున్నాయి. ఈ కాలంలో ఎక్కువగా మత్స్య సంపద అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

ఈ బోట్లు వలన అంతకంతకు తగ్గిపోతున్నాయి. దాని వలన నిషేధం అమలు చేస్తున్నారు. మరో వైపు జిల్లాలో 419 సాంప్రదాయ బోట్లు ఉన్నాయి. వాటి వలన ఎటువంటి ఇబ్బంది ఉండదు ఇంజన్లు ఉండవు కాబట్టి ప్రమాదం లేదని వాటికి నిషేధం లేదు. యధావిధిగా ఆ బోటులు వేసుకుని సముద్రంలో వేటకు వెళ్లొచ్చు..ఒక్కొక్క బోటు మీద పదిమంది ఆధారపడి జీవనం సాగిస్తారు. కానీ వేట విరామం కావడంతో ఇళ్లకే పరి >>2

16-4pg2exHMNWJQE.qxd:16-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1





ప్రధాని మోడీ హర్యానా పర్యటనలో మంగళవారం వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరితో భేటీ అయిన దృశ్యం

# నిర్మాణం ప్రభుత్వ లక్ష్యం

>> చేయాలన్న ఆలోచన, అందరినీ సమాన భాగస్వామ్యులను చేస్తూ ప్రజాస్వామిక విధానంలో పరిపాలన చేస్తున్న నేటి ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం క్రమం తప్పకుండా కేబినెట్ సమావేశాలు నిర్వహించడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఎలా అమలు చేస్తుందన్న విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుపుతుందన్నారు. తద్వారా ప్రజల ఆలోచనలకు దర్పణం పట్టే అవకాశం ఉందన్నారు. అంతేగాక ప్రజలకు అవసరమైన అంశాలను ప్రధానంగా చర్చించి రూపకల్పన చేసేందుకు కేబినెట్ సమావేశాలు దోహదపడుతున్నాయన్నారు.

కూటమి ప్రభుత్వం మంత్రివర్గ సహచరులతో చర్చించి ప్రజాస్వామిక విధానంలో రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా ప్రజలు ప్రతి ఒక్కరూ తెలుసుకుంటున్నారని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రజాస్వామిక విధానాలకు నీళ్లొదిలేసి నాలుగు గోడల మధ్య నిర్ణయించుకున్న పరిస్థితులకు భిన్నంగా నేడు ప్రజల ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని ఏ రకమైన కార్యక్రమాలను చేపట్టడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించవచ్చన్న విధానంలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు చూపిస్తున్న చొరవ రాష్ట్రానికి శుభసూచకమని ప్రతి ఒక్కరూ భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలన్న ఆలోచనతో, అవకాశాలు లభించక వెనకబడిపోతున్న వర్గాలకు సరైన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో వారిని సమున్నత స్థానంలో నిలబెట్టేందుకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా తెలిపారు.

పర్యాటకం, పర్యావరణం, గ్రామీణాభివృద్ధి, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేయడం, నాణ్యమైన ఎరువుల సరఫరా, ప్రకృతి వ్యవసాయం పెంపొందించడం తదితర అంశాలతో ప్రభుత్వం కొత్త పుంతలు తొక్కుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన పరిపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్షాలు అనవసరమైన అంశాలను భూతద్దంలో చూపించి, దుష్ప్రచారాలు చేస్తూ రాద్ధాంతం చేస్తోందన్నారు. ఇది ఎంతమాత్రం సరికాదని హెచ్చరించారు. మనుషులను కులాలు, మతాలు, వర్గాలుగా విడదీసి ఏదో రకంగా ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోయడం విపక్షానికి పరిపాటిగా మారిందన్నారు. మూడు ప్రధాన పార్టీల సమన్వయంతో నడిచే ప్రభుత్వంపై విష ప్రచారం చేయడం తగదన్నారు. అన్ని కులాలు, మతాలను సమానంగా చూసే ప్రభుత్వమిది అన్నారు. అధికారపక్షంపై విపక్షం ఎంత బురదజల్లాలనుకున్నా ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతోందన్నారు. ప్రతిపక్ష నాయకులు తలక్రిందులుగా తపస్సు చేసినా, లేని విషయం ఉన్నట్లుగా చిత్రీకరించినా, సూటిపోటి మాటలతో బురద జల్లినా, ప్రజలను భ్రమింపజేయాలని చూసినా ఇకపై వారి ఆటలు సాగవని మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా హెచ్చరించారు.

# భూసేకరణకు నిర్ణయం తీసుకోలేదు

>> సిఎం ఉన్నారని మంత్రి తెలిపారు...అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ చెప్పారు.. ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే కేవలం రిజిస్ట్రేషన్ ధరలో రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుందని...అలా కాకుండా ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటే రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు..రైతులు కూడా ల్యాండ్ పూలింగ్‌ను కోరుకుంటున్నారని అన్నారు. భూసమీకరణ ద్వారా ఎయిర్ పోర్ట్ కోసం ముప్పై వేల ఎకరాలు సమీకరించాల్సి ఉంటుందన్నారు.వీటిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వగా మిగిలిన భూముల్లో రోడ్లు,డ్రెయిన్లు,ఇతర మౌలిక వసతుల కోసం మరికొన్ని వేల ఎకరాలు అవసరం ఉంటుందన్నారు...ఇవన్నీ పోగా ఇంకా ఐదువేల ఎకరాలు మాత్రమే మిగులుతుందన్నారు. ..అందుకే ల్యాండ్ పూలింగ్ ద్వారా ఎక్కువ భూమి తీసుకోవాల్సి ఉంటుందన్నారు...అయినప్పటికీ ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ విషయంలో భూసమీకరణ లేదా భూసేకరణ అనేది ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసారు..అమరావతి నిర్మాణం కోసం 2015లో కేవలం 58 రోజుల్లోనే రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు భూమిని పూలింగ్ ద్వారా ఇచ్చారనే విషయాన్ని మంత్రి గుర్తు చేసారు.గత ప్రభుత్వ నిర్ణయంతోనే అమరావతి నిర్మాణ పనులు ఆలస్యంగత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు. పనులు మధ్యలో నిలిపివేసిన నాటి ప్రభుత్వం అప్పటి టెండర్లను కూడా రద్దు చేయకపోవడంతో న్యాయ సమస్యలు రాకుండా వాటినన్నింటిని పరిష్కరించాల్సి వచ్చింది. దీనికోసం 8 నెలల సమయం పట్టిందన్నారు. అయితే ప్రస్తుతం రాజధానిలో పనులు ప్రారంభమయినట్లు మంత్రి తెలిపారు. మొత్తం 68 పనులకు సంబంధించి 42360 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయి. ఈ పనులన్నీ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. నిర్మాణానికి సంబంధించి అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలు సీఆర్డీయేకు కేటాయించిందన్నారు మంత్రి నారాయణ గతంలో అనంతవరం కొండను సీఆర్డీయేకు కేటాయించారని అయితే గత ప్రభుత్వంలో 8 మీటర్లలోతు వరకూ తవ్వేశారని అన్నారు. అయితే డ్రోన్ సర్వే ద్వారా ఎంత లోతు వరకూ తవ్వారనే దానిపై స్పష్టత తీసుకుంటామన్నారు.

ఇక్కడ ఖాళీగా ఉన్న భూమిని కూడా ఏదొక అవసరానికి ఉపయోగించాలని చూస్తున్నామన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిరాజధాని అమరావతి నిర్మాణ పనులు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయన్నారు. ఒక నిర్ధిష్ట కాలపరిమితితో పనులు పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. ఏడాదిలో అధికారుల నివాస భవనాలు పూర్తి చేస్తామన్నారు. ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు,రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

# కేబినెట్ ఆమోదం

>> పెట్టుబడులు రావటంతో పాటు 12 వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విశాఖ ఐటీ హిల్‌లో 3.5 ఎకరాలు, కాపులుప్పాడలో 56 ఎకరాల కేటాయించేందుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. 3 జిల్లాల్లో 199 వ్యవసాయ ఫీడర్ల ఏర్పాటుకు సంబంధించిన డిపిఆర్‌లకు ఆమోదం తెలిపింది. వివిధ ప్రాంతాల్లో సౌర, పవన, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు 6.35 ఎకరాల భూమి కేటాయించనుంది. కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ భూ మార్పిడికి ఆమోదం... నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ఎపిఐఐసికి భూ కేటాయింపులపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోంది.అమరావతి నిర్మాణం కోసం అవసరమైన నిధులు సమీకరించుకునేందుకు సమావేశంలో మంత్రి వర్గం సుదీర్ఘంగా చర్చించింది.,ఇందుకు సీఆర్డీఏ కమిషనర్‌కు అనుమతి ఇచ్చింది.. రాజధాని పరిధిలో 92 పనులకు గాను 65 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసింది. అందుకు మంత్రి మండలి సుదీర్ఘ చర్చించిన మీదట అనుమతినిచ్చింది.

నూతన అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్ దక్కించుకున్న సంస్థలకు పనులు కేటాయించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 5వ ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదించిన పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం తెలిపేంది. దాదాపు 30,667 కోట్లు పెట్టుబడులు, 32,133 ఉద్యోగాలు వచ్చే ప్రతిపాదనలకు ఆమోదం తెలియజేసారు. ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపు చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ నివేదిక పైనా చర్చించి నిర్ణయం తీసుకుంది.అన్ని విధాలు ఈ అంశంపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి మండలి నిర్ణయించింది,రాష్ట్రానికి మరో 31 వేల 617 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా 32 వేల 633 మందికి ఉపాధి లభించనుందని సిఎం తెలిపారు. ఆహారశుద్ధి, ఐటీ, ఇందనం, ఐ అండ్ సీ రంగాల్లో 16 సంస్థలు పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నాయి. వాటి పెట్టుబడుల ప్రతిపాదనలను ఎస్‌పిఐబిఆమోదం తెలిపింది. విశాఖలో 1370 కోట్లతో టిసిఎస్ కేంద్రం ఏర్పాటు చేయనుండగా, 12 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. 4 వేల 200 కోట్లతో ప్రీమియర్ ఎనర్జీ, 2063 కోట్లతో మహామాయ ఇండస్ట్రీస్ పెట్టుబడుల ప్రతిపాదనలకు బోర్డు ఆమోదముద్ర వేసింది. మంత్రిమండలిలో రాష్ట్రానికి మరో 31 వేల 617 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా 32 వేల 633 మందికి ఉపాధి లభించనుందని సిఎం తెలిపారు. ఆహారశుద్ధి, ఐటీ, ఇందనం, ఐ అండ్ సి రంగాల్లో 16 సంస్థలు పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వాటి పెట్టుబడుల ప్రతిపాదనలను టిసిఎస్ ఆమోదం తెలిపింది. విశాఖలో 1370 కోట్లతో కేంద్రం ఏర్పాటు చేయనుండగా, 12 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. 4 వేల 200 కోట్లతో ప్రీమియర్ ఎనర్జీ, 2063 కోట్లతో మహామాయ ఇండస్ట్రీస్ పెట్టుబడుల ప్రతిపాదనలకు బోర్డు ఆమోదముద్ర వేసింది. ఇవే అంశాలపై మంత్రి మండలి సమావేశంలో కీలకంగా చర్చించి ఆమోదం తెలిపారు.

# సోనియా, రాహుల్ పేర్లు

>> కాంగ్రెస్ నియంత్రణలో ఉన్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ లేదా ఎజెఎల్ ఇడి మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తుకు జత చేసింది.ఆ ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని కోరుతూ జారీ చేసిన నోటీసులు ఢిల్లీ, ముంబైలోని బాంద్రా ప్రాంతంలోని ఆస్తులు మరియు లక్నోలోని బిశేశ్వర్ నాథ్ రోడ్‌లోని తిరిలి భవనంపై అతికించారు.ఈ కేసుపై ఇడి దర్యాప్తు 2021లో ప్రారంభమైంది, జూన్ 26, 2014న న్యూఢిల్లీలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ పాటియాలా హౌస్ కోర్టులు జారీ చేసిన ఉత్తర్వు ఆధారంగా. ఈ కేసు బిజెపికి చెందిన సుబ్రమణియన్ స్వామి దాఖలు చేసిన ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా జరిగింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మరియు అనేక మంది ఇతర కాంగ్రెస్ నాయకులు మరియు యంగ్ ఇండియ అనే ప్రైవేట్ కంపెనీతో సహా అనేక మంది ప్రముఖ రాజకీయ నాయకులు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్)కి చెందిన రూ. 2000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ పథకంలో పాల్గొన్నారని ఆరోపిస్తూ ఫిర్యాదు ఆరోపించింది.నేషనల్ హెరాల్డ్‌ను ఎజెఎల్ ప్రచురిస్తున్న సంగతి తెలిసిందే. మరియు యంగ్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంలో ఉంది. కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ యంగ్ ఇండియలో మెజారిటీ వాటాదారులు, వారిలో ఒక్కొక్కరు 38 శాతం వాటాలను కలిగి ఉన్నారు.ఇదిలా ఉండగా, హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా భర్త మరియు రాహుల్ గాంధీ బావమరిది అయిన వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను దర్యాప్తు సంస్థ ప్రశ్నించిన కొన్ని గంటలకే చార్జిషీట్ దాఖలు చేసింది.తనపై వచ్చిన ఆరోపణలను రాజకీయ ప్రతీకారంగా వాద్రా తోసిపుచ్చారు, ఏజెన్సీ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి తాను ఇప్పటికే గంటలు గడిపానని మరియు వేల పేజీల పత్రాలను సమర్పించానని చెప్పారు.

**ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఇడి నోటీసులు**

వ్యాపారవేత్త, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరోసారి నోటీసులు పంపింది. హర్యానాలోని శికోపూర్ గ్రామంలో జరిగిన భూమి కొనుగోళ్లకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మంగళవారం విచారణకు హాజరుకావాలని సమన్లలో పేర్కొంది. ఇడి సమన్లు జారీ అయిన తర్వాత వాద్ర తన నివాసం నుంచి ఢిల్లీలోని ఇడి కార్యలయానికి కాలినడకన వెళ్లారు. ఈ సందర్భంగా ఇడి కార్యలయం ముందు మీడియాతో మాట్లాడారు. ప్రజలకు ఏదైనా మంచి చేసినప్పుడల్లా తనను అణచివేయడానికి ప్రయత్నిస్తారని పేర్కొన్నారు. ఇడి సమన్లు జారీ చేయడాన్ని రాజకీయ ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థల అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. తన దగ్గర ఏమి లేదని, అందుకే తనకు ఎటువంటి భయం లేదని తెలిపారు. అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇస్తానని చెప్పారు.

# వేట నిషేధం

>> మితం కావలసి వస్తుంది.గంగపుత్రులుకి వేరేపని చేయడం కూడా రాదు. బోట్లు రిపేరు చేసుకోవడం, వలలు కట్టుకోవడం వంటి పనులు చేసుకుని కాలక్షేపం చేస్తారు. మరోవైపు గత ప్రభుత్వంలో వేట విరామం సమయంలో ఒక్కొక్క కుటుంబానికి 10,000 ప్రభుత్వం తరఫున సాయం అందించారు. అయితే ఆ ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా ఆ డబ్బులు ఇవ్వలేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 10,000 ను ఇరవై వేలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి గత ఏడాది పెండింగ్ 10000 ఇవ్వడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఏడాది నుంచి పెంచిన 20000 ఎప్పుడు ఇస్తారో ఇంకా క్లారిటీ రాలేదు. అర్హుల జాబితాను నిర్ధారించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.తదియ మ.1.16
అనూరాధ పూర్తి
వర్జ్యం ఉ.7.38–ఉ.9.25
దు.ఉ.11.43–మ.12.33
శుభసమయం : ఉ.9.30–10.10
రాహుకాలం – మ.12.00–1.30

## వార్తాఫలం

**మేషం :** అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు.

**వృషభం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**మిథునం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు.

**సింహం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ధనవ్యయం పెరుగుతుంది.

**కన్య :** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ఋణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. వస్తు సేకరణ.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రముగా వుంటుంది. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** వాక్చాతుర్యంతో ఎదుటవారిని ఆకట్టుకుంటారు. విలువైన ఆభరణాలు కోనుగోలు చేస్తారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా వుంటాయి.

**కుంభం:** ఊహించని ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. అనుకోని ఆహ్వానాలు.

**మీనం :** సన్నిహితులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'క్రాప్ హాలిడే' యోచనలో ఆక్వా సాగు!?

>> ఎన్నో చేయాలి. అన్ని రకాలా మేలు చేసే పనిలో ప్రభుత్వ పెద్దలు నిమగ్నమైనారు. ఆక్వా రైతుకు నష్టం లేకుండా చేయలేకపోతే మరో పంటకు వెళ్లలేని పరిస్థితిలో కొంత కాలం పంటకు విరామం (క్రాప్ హాలిడే) ప్రకటించడమొక్కటే వారి ముందున్న తక్షణ కర్తవ్యం. ఇదే జరిగితే ప్రభుత్వ ఖజానాకు విదేశీ మారక ద్రవ్య నష్టం ఒకటి, ఆక్వా రైతు పంటల మార్పిడికి అవకాశం లేక దిగాలు పడడం రెండవది. వీటిలో ఏది జరిగినా .... వ్యవసాయం, వ్యవసాయ సంబంధిత భూ ఆధార సాగు మీద ఆధార పడిన రైతు కుమిలిపోయి నష్టపోతే చివరకు అంతిమ నష్టం ప్రభుత్వానిదే అవుతుంది.

అమెరికా ఎగుమతులు, సుంకాల విషయంలో ఎప్పుడు స్పష్టత వస్తుందో చెప్పలేని పరిస్థితి. దానాదీనా మహా అయితే 27 శాతం సుంకం నుంచి 26 శాతానికి తగ్గుతుందనే మాట వినవస్తున్నా అది రైతుకు చెప్పుకోదగిన ఊరట కాదు. విదేశీ సంస్థలతో రొయ్యల పెంపకం దారులు, ఎగుమతి సంస్థలు చేసుకున్న ఒప్పందాల మేరకు కొత్త సుంకాల భారంతో గిట్టుబాటు కాక వారి మధ్య ఒప్పందాలు రద్దు చేసుకుంటున్నారని బోగట్టా. దేశీయంగా ఇతర రాష్ట్రాలకు, లేదా ఇతర దేశాలకు రొయ్యల ఉత్పత్తులు ఎగుమతి చేద్దామన్నా రొయ్యల కొనుగోలు సంస్థలు సిండికేట్‌గా ఏర్పడి రొయ్యల కౌంట్ ధరలు తగ్గించేయడం వలన రైతులు చేతులెత్తేశారు. ఆది నుంచి రొయ్యలు, చేపల మార్కెటింగ్‌పై మత్స్య శాఖకు ప్రత్యేక నియంత్రణ ఏదీ లేదు. విదేశీ సుంకాల వ్యవస్థ అస్తవ్యస్త గతి పట్టినప్పుడు కొత్తగా చేయగలిగిన కాయకల్ప చికిత్సలేవీ కేంద్ర ప్రభుత్వం వద్ద లేవు. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఏదో చేయాలని తపన పడుతోంది. ఈ నేపథ్యంలో రొయ్యల మేత తయారీ దారుల బీద మస్తాన్ రావుతో సంప్రదించి కేజీకి నాలుగు రూపాయలు తగ్గింపుపై రైతులకు మేత అందించే నిర్ణయం తీసుకోగలిగారు. వారికి ఏ విధంగా మేలు చేయగలమనే విషయంలో ఆక్వా అనుబంధ సంస్థలతో ముమ్మరంగా సమావేశాలు నిర్వహిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధిలో ప్రధానంగా కోస్తా జిల్లాలోని ఆరు జిల్లాల ఆక్వా పెంపకం దారులు ఆధారపడి జీవిస్తుంటారు. 2023-24 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ ఎగుమతులలో ప్రధానంగా రొయ్యలు అగ్రభాగాన్ని ఆక్రమించాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ నుండి 2.3 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన 327 వేల టన్నుల రొయ్యలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి. కృష్ణాజిల్లాలో చెరువు యాజమానులవద్ద సాలుసరి కౌలుకు తీసుకుని రొయ్యల సాగు చేసుకునే పెంపకం దారులు ఎక్కువ మంది. వారు కౌలు సొమ్ము ముందే చెల్లించి చెరువులు తీసుకోవడం వల్ల, ఈసారి ఎదురయ్యే నష్టాలకు వారే జవాబు దారి వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కౌలు దారు నష్టం పూడ్చడం కష్టమే. అయినా ప్రభుత్వం కాస్త ముందడుగువేసి నష్ట పరిహారాన్ని చెల్లించగలిగితే, వారికి కొంత ఊరట లభించే అవకాశం ఉంది. ఈసారి పరిస్థితులను బట్టిల్లో కౌలు సాగుదారులకి ఎక్కువ ఇబ్బంది ఏర్పడిందన్నది ఎవరూ కాదనలేని నిజం. రొయ్యల సాగు, ఉత్పత్తుల కోల్డ్ స్టోరేజ్, రవాణా కార్యకలాపాల్లో పాల్గొనే వారంతా ఇప్పుడు పరోక్షంగా,ప్రత్యక్షంగా నష్టపోతున్న వారే. గత ఏడాది సెప్టెంబరు నాటికి అనధికారికంగా ఈ లెక్కలను పరిశీలిస్తే చేపలు, రొయ్యల చెరువులు మీద పని చేసే వారి సంఖ్య చూస్తే 20 లక్షల మంది ఉంటారని ఒక అంచనా. అమెరికా తీరుతో ఆక్వా రైతులు, వ్యాపారులు స్వల్ప వ్యవధిలో వందల కోట్ల రూపాయల మేరకు నష్టపోయారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయిన వాటిలో 92 శాతం రొయ్యలే. ఈక్వెడార్ వంటి దేశాలకు ఎగుమతిదారులపై కేవలం 10 శాతం పన్ను మాత్రమేఉండగా భారతదేశం విషయంలో అమెరికా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ సుంకాల విధింపులో వ్యత్యాసం వలన మత్స్య వాణిజ్య ఎగుమతులలో ఇతర దేశాలకు అనుకూలంగా మారింది. అన్ని సుంకాలను కలుపు కుంటే ఈక్వెడార్కు భారతదేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20 శాతం ఉంటుంది . మన రైతాంగం నష్టపోయినట్లే.

ఈ పరిణామాలతో ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు, ఇలా అందరికీ సమస్యలు వచ్చాయి. ఆక్వా రైతులు ఎగుమతి దారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతరమార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భరోసా ఇచ్చింది.



జమ్ములో అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లకోసం మంగళవారం బారులు తీరిన యాత్రికులు

# చదువుకు పేదరికం అడ్డు కాదు

>> పేరుతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించి సన్మానించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన 'షైనింగ్ స్టార్స్ 2025' కార్యక్రమంలో విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందించి ల్యాప్ ట్యాప్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు నా హృదయపూర్వక నమస్కారాలు. విద్యార్థుల విజయాన్ని సెలబ్రేట్ చేసుకునేందుకు ఇక్కడకు రావడం జరిగింది. పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబుయనాయుడు ఆదేశించడం జరిగింది. జూనియర్ కాలేజీల విషయానికి వస్తే వైసీపీ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారు. పాయకాపురంలో ఓ చెల్లితో మాట్లాడినప్పుడు.. తల్లిదండ్రులను కోల్పోయిన తనను చేపలమ్మి వాళ్ల అమ్మమ్మ చదివిస్తోందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించడం వల్ల ఆమెపై భారం తగ్గిందని చెప్పడం జరిగింది.ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారుమీరందరూ విజేతలు. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు. ఇవాళ మీరందరూ బ్రాండ్ అంబాసిడర్స్. విద్యార్థుల మధ్య పోటీ ఉండాలి. నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు ఆడుతూ, పాడుతూ ఉండేవాడిని. క్రికెట్ ఆడేవాడిని. పదో తరగతికి వచ్చిన తర్వాత నన్ను బాగా రుద్దారు. నేను కూడా రుద్దుడు బ్యాచ్ నే. తర్వాత ఇంటర్ రెండేళ్లు బాగా కష్టపడ్డాను. మూడేళ్ల పాటు చాలా కీలక సమయం. తర్వాత స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. వరల్డ్ బ్యాంక్ లో పనిచేశాను. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామన్నారు.

**మిమ్మల్ని చూసి చాలామంది స్ఫూర్తి పొందాలి**

మిమ్మల్ని చూసి చాలామంది ఇన్ స్పైర్ కావాలి. టాప్ మార్కులు సాధించిన వారిలో బాలికలు ఎక్కువమంది ఉన్నారు. వ్యాపారంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తారు. చదువు, వ్యాపారంలో నాకంటే బ్రాహ్మణి చాలా బెటర్. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలి. అన్నివిధాల ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్‌తో పాటు విదేశీ విద్యకు ప్రత్యామ్నాయం తీసుకువస్తాం. నేను స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీయే చదివేందుకు వెళ్లినప్పుడు మీ వద్ద ఎన్ని డబ్బులు ఉన్నాయి, బ్యాంక్ బ్యాలెన్స్ ఎంత ఉందని అడగలేదు. ఇంటర్వ్యూ తర్వాత కావాల్సిన వారికి లోన్, ఇంటర్న్‌షిప్ అందిస్తారు.

**పేదరికం వల్ల విద్య ఆగిపోకూడదనేది మా లక్ష్యం**

డబ్బులు లేవని పిల్లలు ఇబ్బందిపడకూడదనేది మా లక్ష్యం. మీరు ఈ స్థాయికి వచ్చారంటే తల్లిదండ్రుల త్యాగాల వల్లే. ఇది మర్చిపోకూడదు. కఠిన సవాళ్లు ఎదురైనా ఎదుర్కోవాలి. 40 ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకుని పోటీ చేశా. అనేక ఇబ్బందులు ఎదుర్కొని విజయం సాధించాను. స్ట్రగుల్ ఉన్నప్పుడే గెలుస్తారు. కష్టమైనా ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. టార్గెట్ పెట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాకు ఈ శాఖను అప్పగించారు. ఇంటర్ తర్వాత కూడా ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవాలి. అందరూ ఐటీ వైపే వెళ్లానుకోవడం కరెక్ట్ కాదు. ఇవాళ సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ ఒకటి క్లియర్ అయింది. నెల్లూరు, అనకాపల్లి సోలార్ ఎనర్జీ ప్లాంట్‌లు వస్తున్నాయి. కనిగిరిలో రిలయన్స్ కంప్రెస్ట్ బయో గ్యాస్ ప్లాంట్ ను ఏర్పాటుచేసింది. కొత్త సెక్టార్స్ వస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆయా రంగాలను ఎంచుకోవాలి.

**కలల సాధనకు కష్టపడాలి.. ప్రోత్సహించే బాధ్యత నాది**

జీవితం అనేది జర్నీ.. నాట్ డెస్టినేషన్. ఈ మధ్య కాలంలో విద్యార్థులు బాగా సున్నితంగా ఉంటున్నారు. ఇంటర్ ఫలితాలు ఎలా విడుదల చేయాలనేది మేం రెండు గంటల పాటు చర్చించాం. లక్ష్యం కోసం పనిచేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో వసతులను మెరుగుపరుస్తాం. ఇంటర్మీడియట్‌లో యూనిఫాం అందిస్తే బాగుంటుందని చాలా మంది విద్యార్థులు కోరారు. మీ ఫీడ్ బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం. సమస్యలు ఏవైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందాం. ఇంటర్ తర్వాత కాలేజీలకు వెళ్తారు. ఫ్రీడమ్‌ను దుర్వినియోగం చేసుకోవద్దు. కాలేజీల్లో డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్ ను చేపట్టాం అన్నారు.

# నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కందుకూరి పురస్కారాలు: మంత్రి దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకునే తెలుగు నాటక రంగ దినోత్సవం ఏప్రిల్ 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం మరియు 26 జిల్లాలకు గానూ జిల్లా స్థాయిలో 107 మంది ప్రతిభ గల నాటకరంగ కళాకారులు, సాంకేతిక నిపుణులకు కందుకూరి విశిష్ట పురస్కారాలను అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటక, సినీ రచయిత డాక్టర్ బుర్రా సాయి మాధవ్ చైర్మన్ గా 11 మంది నాటక రంగ ప్రముఖులతో నియమించిన ఎంపిక కమిటీ ఈ మేరకు పురస్కార గ్రహీతలను పారదర్శకంగా ఎంపిక చేసిందన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్మాత్మక రంగస్థల పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ. 10 వేల నగదును ఏప్రిల్ 16న సాయంత్రం 6గం.లకు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అందించనున్నామన్నారు.

కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని ప్రతిష్మాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ,నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పురస్కారాల ప్రదానంనాటక, సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ చైర్మన్‌గా 11 మంది సభ్యులతో ఏర్పాటైన కమిటీ ఆధ్వర్యంలో పురస్కారాల ఎంపిక జరిగినట్లు తెలిపారు.

# అలిపిరిలో బేస్‌క్యాంప్!

>> భక్తులు తిరుమలకు చేరుకుంటే ఖాళీస్థలాల్లో, పార్కుల్లో, రోడ్డపక్కన విశ్రాంతి తీసుకోవడం కనిపిస్తుంది. వర్షాకాలం,శీతాకాలంలో భక్తుల అవస్థలు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో తిరుమలలో వసతి కష్టాల నుండి భక్తులకు ఉపశమనం కల్పించి, తిరుపతి అలిపిరి వద్ద వేచివుండేలా చూడనున్నారు. ఇందుకు బేస్‌క్యాంప్ నిర్మాణం అవసరంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి చర్చించారు. విజన్ 2047లో అలిపిరిలో బేస్‌క్యాంప్ కూడా ఒక భాగం.ఇప్పటికే తిరుపతి అలిపిరి సమీపంలో వివిధ హోటళ్ళకు ఇచ్చిన స్థలాల లీజును కూడా టిటిడి ట్రస్ట్‌బోర్డు రద్దుచేసిన విషయం విదితమే.

**అలిపిరి వద్ద బేస్‌క్యాంప్:**

కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు చేరుకొంటుండగా రోజువారీగా 70వేలమంది వరకు భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. వస్తున్న లక్షమంది భక్తులకు సకాలంలో దర్శనం చేయించడం, వసతి కల్పించడం టిటిడికి తలనొప్పి వ్యవహారంగా మారింది. ఇప్పటికే తిరుమలలో దర్శనం టిక్కెట్, టోకెన్ ఉంటేనే భక్తులకు గదులు కేటాయింపు జరుగుతోంది. ఇవేమీ లేకుంటే గదులు ఇవ్వడం లేదు. తిరుపతి అలిపిరి వద్ద బేస్‌క్యాంప్ నిర్మాణం వల్ల 25వేలమంది భక్తులకు పూర్తిసదుపాయాలతో వేచి వుండేందుకు వీలుగా విశ్రాంతి హాళ్ళ, స్నానాల గదులు, అన్నప్రసాదం స్వీకరించేందుకు ప్రత్యేక హాళ్ళ, లాకర్ల సదుపాయం కలుగుతుంది. భక్తులకు అలిపిరి వద్దే వసతి కోసం గదుల కేటాయింపు కేంద్రాలు, దర్శన టోకెన్ కౌంటర్లు ఏర్పాటు అవుతాయి. కళాప్రదర్శన కేంద్రం, ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ఏర్పాట్లు ఉంటాయి. తిరుమలలో వాహనాల ట్రాఫిక్‌ను నియంత్రించడానికి బేస్‌క్యాంప్ కీలకం కానుంది.

**యాత్రికులవాహనాలు అలిపిరిలోనే:**

శేషాచలం కొండల్లో ఏడుకొండలపై పర్యావరణ పరిరక్షణ, కాలుష్యనియంత్రణకు యాత్రికుల వాహనాలు, డీజిల్,పెట్రోల్‌తో నడిచే వాహనాలను ఈ బేస్‌క్యాంప్ వరకే అనుమతించి,అక్కడ నుండి తిరుమలకు ఆర్టీసి బస్సులు, విద్యుత్‌తో నడిచే బస్సుల్లో యాత్రికులను చేర్చాలనే ప్రతిపాదన కూడా ఉంది. వాహనరద్దీ, కాలుష్యం తగ్గించే యోచనలో టిటిడి అధికారులు కూడా బేస్‌క్యాంప్ ఏర్పాటుపై ముందుకు కదులుతున్నారు.తిరుమలలో భక్తుల రద్దీ నియంత్రణతోబాటు వాహనాలను కొంతవరకు క్రమబద్ధీకరించేందుకు కూడా సులభమవుతుంది.

# మే 8 న విశాఖ లో తలసేమియా రన్


## రన్‌లో పాల్గొననున్న ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాత వార్త : ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా రన్ 2025ఎ మూవ్‌మెంట్ ఫర్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ కోసం వైజాగ్ సిద్ధమౌతోంది. 2025 జెనెటిక్ బ్లడ్ డిజార్డర్ అయిన తలసేమియా గురించి అవగాహన పెంచడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ "తలసేమియా రన్‌వైజాగ్"ఒక శక్తివంతమైన కమ్యూనిటీ ఈవెంట్‌ను గర్వంగా ప్రకటిస్తుండగా, డెస్టినీ నగరం లక్ష్యంతో నడిచే రన్నర్ల సముద్రాన్ని చూసేందుకు సిద్ధంగా ఉంది. మే 8న సాయంత్రం 6:00 గంటలకు శక్తివంతమైన ఆర్.కె.బీచ్‌లో రన్ జరుగుతుంది. ఎన్టీఆర్ ట్రస్టీ ముఖ్యమంత్రి సతీమణి, నారా భువనేశ్వరి స్వయంగా ఈ ఈవెంట్ లో పాల్గొంటుండడం విశేషం. అన్ని వయసుల వారికి ఈవెంట్ లో అవకాశం తెరిచి ఉంటుంది. పాల్గొనేవారు వారి ఫిట్‌నెస్ స్థాయిల ఆధారంగా 10కె, 5కె లేదా 3కె రన్ కేటగిరీల కోసం పేర్లు నమోదు చేసుకోవచ్చు.ఈ సంవత్సరం తలసేమియా ఈవెంట్ ప్రపంచ సందేశాన్ని స్వీకరించింది. "సంఘాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం." కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కలిసి అవగాహన కల్పించడం, రోగులకు మద్దతు ఇవ్వడం మరియు స్వచ్ఛంద రక్తదానాలను ప్రోత్సహించడం ద్వారా నిజమైన ప్రభావాన్ని సృష్టించాలన్నదే లక్ష్యం. రిజిస్ట్రేషన్‌లు ఇప్పుడు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ తలసేమియారన్ డాట్ కామ్ లో చేసుకోవచ్చు. లేదా నగరం అంతటా అధికారిక పోస్టర్‌లు మరియు ప్రమోషన్‌లలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోగికి, ప్రతి కుటుంబానికి మరియు ఆరోగ్యకరమైన రేపటి కోసం మనం ఏకం చేద్దాం... పరిగెడదాం... మార్పు తెద్దాం. లక్ష్యం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అధికారులు చెబుతున్నారు. ఇతర వివరాలకు +91 9652974235/9100433499 నెంబర్ల కు సంప్రదించాలని కోరారు.

# 27న ఎస్వీపోటు కార్మికుల కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు



**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర పోటు వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు ఈనెల 27వతేదీ తిరుమలలో జరగనున్నాయి. జిల్లా ఎన్నికల అధికారి అయిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఉత్వర్వులు జారీచేశారు. ఎన్నికల అధికారిగా వి.సురేష్‌బాబు నియమితులయ్యారు. మంగళవారం ఎన్నికల నిర్వహణ వివరాలను ఆయన మీడియాకు తెలిపారు. ఎస్వీపోటు కార్మికుల కో ఆపరేటివ్ సొసైటీలో 471మంది ఓటర్లు ఉన్నారన్నారు. సొసైటీ ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏడుగురు డైరెక్టర్లకు అవకాశం ఉంటుందని, 17వతేదీ గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని తెలిపారు. ఈనెల 21వతేదీ ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. 22న నామినేషన్ల పరిశీలన, 23వతేదీ నామినేషన్ల ఉపసంహారణ ఉంటుందని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి మిగిలిన కార్యక్రమాలు నందకం వెనుకభాగంలో ఉన్న నీలారామ్ బిల్డింగ్‌లో జరుగుతాయన్నారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఏడుమందికంటే ఎక్కువ పోటీలో ఉన్నట్లయితే ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ ఎన్నికలు ఎస్వీ హైస్కూల్లో నిర్వహించేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నుండి అనుమతితీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రక్రియలో మరో నోటిఫికేషన్‌లో అధ్యక్ష, ఉపాధ్యక్ష,కార్యదర్శి పదవులకు ఎంపిక ఉంటుందన్నారు.



# జగన్ కుట్రల్లో పడకండి

## - సీఎం చంద్రబాబు

- అంతర్గత విషయాలు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకురండి
- అమరావతిలో మే2నపర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్,ఆయన పార్టీకి తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలులేవని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.అందుకే జగన్ కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టాలని అవకాశాలు కోసం ఎదురు చూస్తున్నాడన్నారు.అతని కుట్రలను నమ్మవద్దన్నారు.పార్టీలో అంతర్గత విబేధాలు సహజం వాటిని అధిష్టానం దృష్టికి తీసుకుని రండి,బజారున పడటం,అధిష్టానికి అల్టిమేటం ఇవ్వడం వంటి అంశాలను ఎంత మాత్రం సహించమన్నారు.మంత్రులు,ఎంఎల్ఏ ముందు పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.,సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలు, వివిధ అంశాలపై చర్చించారు. కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చకొడుతున్నాడని సీఎం మండిపడ్డారు. తిరుపతి గోశాల అంశం, పాస్టర్ ప్రవీణ్ మరణం, వక్ఫ్ బోర్డు బిల్లు అంశాలతో 3 మతాలను రెచ్చకొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వైఖరి ఎలా ఉందో కళ్లముందు కనిపిస్తోందన్న సీఎం ఆ కుట్రలను సమర్థంగా తిప్పికొడుతూనే ప్రజల్ని చైతన్య పరచాలని మంత్రులకు చెప్పారు. అధికారుల అవినీతిపై తరచూ చర్చ జరుగుతుండటం సీఎం చంద్రబాబు కేబినెట్‌లో ప్రస్తావించారు. రాజకీయంగా అంతా బాగానే ఉన్నా అధికారుల స్థాయిలో ఈ తరహా చర్చలు సరికాదని స్పష్టం చేశారు. ఏ శాఖ పరిధిలోని మంత్రులు ఆ శాఖ అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యూరోక్రసీలో అవినీతిపై ఈ మధ్య ఎక్కువగా చర్చకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయించింది. మత్స్యకార భరోసా అమలుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.అమరావతిలోప్రధాని నరేంద్ర మోదీ మే 2నపర్యటించనున్నట్లు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోదీ పర్యటన మే 2వ తేదీన ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

3 ఏళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, రహదారులు పూర్తి చేయాలన్న సీఎం వెల్లడించారు ఇన్ ఛార్జ్ మంత్రుల పర్యటనల్లో 3 పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని సూచించారు. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలని తేల్చి చెప్పారు. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.

# ఎంబిబియస్ సప్లిమెంటరీ పరీక్షల్లో కాపీయింగ్ పై విచారణ చేపట్టాలి

## - డిఎంఇని ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ.ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రభుత్వ సిద్దార్ధ మెడికల్ కాలేజీలో ఎంబిబియస్ సప్లిమెంటరీ పరీక్షల్లో కాపీయింగ్ జరిగిన ఘటన పట్ల వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం, ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి లోతైన విచారణ జరిపి సమగ్రమైన నివేదికను అందజేయాలని డిఎంఇ డాక్టర్ నరసింహంను మంత్రి ఆదేశించారు. ఈ ఘటనకు దారితీసిన వ్యవస్థాగత, వ్యక్తిగత లోపాలపై దృష్టి సారించి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యల్ని తీసుకునే దిశగా నివేదిక ఉండాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆశీస్సులు అందుకున్నాం: ప్రముఖులు





**తిరుమల,ఏప్రిల్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నానని, స్వామివారి దర్శనం బాగా జరిగిందని ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం ఎంఎల్ఎ పరిటాల సునీత, కేరళ హైకోర్టు జడ్జి జస్టీస్ మురళీపురుషోత్తమన్ వేర్వేరుగాఆలయంలోనికి చేరుకుని విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఏడుకొండలపై యధేచ్ఛగా డ్రోన్లు

## - విజిలెన్స్ అదుపులో రాజస్థాన్ యూట్యూబర్



**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** పొరబాట్లు పైన పొరబాట్లు...అపచారాలు వెరసి కలియుగవైకుంఠం తిరుమల ఆలయ భద్రత గాలిలో దీపంలా మారింది. కొండపై అనుక్షణం అప్రమత్తంగా,డేగకళ్లతో పహారాకాయాల్సిన భద్రత సిబ్బంది పనితీరు నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తోంది. సాక్షాత్తు శ్రీవారు కొలువైన ఆలయంపై పరిసరాల్లో మంగళవారం సాయంత్రం ఓ అనుమానిత డ్రోన్ 10నిమిషాలపైగా ఎగురుతూ పరిసరాలు చిత్రీకరించినా తక్షణం కనిపెట్టలేని దుస్థితిలో విజిలెన్స్ వ్యవస్థ, సెక్యూరిటీ ఉండటం భక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఆ తరువాత అందిన సమాచారంతో అప్రమత్తమైన టిటిడి విజిలెన్స్ నిఘా వర్గాలు డ్రోన్ ఎగిరిన ఆధారాలతో సిసికెమెరా పుటేజీని గమనించారు. ఆ తరువాత ఆలయం ముందున్న రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ అన్షుమన్ తరెజాను విజిలెన్స్ సిబ్బంది హరినామ సంకీర్తన మండపం వద్ద అదుపులోకి తీసుకున్నారు. తదనంతరం సమగ్ర విచారణకు తిరుమల 1టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే తిరుమలకు రావడం ఏకంగా ఆలయం పరిసరాల్లో,ఆలయంపైభాగాన డ్రోన్‌ను ఎగురవేసి చిత్రీకరించడం సంచలనం రేపుతోంది. ఇప్పటికే తరచూ ఆలయంపై విమానాలు ప్రయాణించడం ఆందోళన కలిగిస్తుంటే ఏకంగా ఓ భక్తుడు తిరుమలలో డ్రోన్‌ను ఎగురవేయడం భద్రతావ్యవస్థ పనితీరును మరోసారి హెచ్చరించడమేనని భక్తులు చెబుతున్నారు. మొన్నటికిమొన్న ఆలయంలోనికి ఏకంగా మహారాష్ట్ర భక్తులు పాదరక్షలతో మహద్వారం వద్దకు రావడం, మద్యం బాటిళ్ళు పట్టుబడటం, మద్యం సేవించి మాఢవీధుల్లో ఆగడాలు చేయడం వంటివి జరుగుతున్నా టిటిడి ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించలేకపోతున్నారనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు. తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కఠినంగా ఆదేశాలిస్తున్నా అధికారులు మాత్రం షరామామూలే అన్నట్లు తయారయ్యారు. ఎవరైనా అనుమానాస్పదంగా నిషేధిత పదార్థాలు, ఇతర వస్తువులతో వచ్చినా విజిలెన్స్, పోలీసు వ్యవస్థ చేసేదేముండదనేది విమర్శలు. రాజస్థాన్ యూట్యూబర్ డ్రోన్‌తో తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో ఎలా తప్పించువచ్చాడనేది ఇప్పుడు సమాధానాలు లేని ప్రశ్నలే. అలిపిరి తనిఖీ కేంద్రంలో ఎస్‌పిఎఫ్ సిబ్బంది స్థానంలో లాఅండ్ఆర్డర్ సివిల్, ఏఆర్ పోలీసులను నియమించాలని, టిటిడి సెక్యూరిటీగాకుండా వారిస్థానంలో ఆక్టోపస్ సిబ్బందిని తనిఖీలకు ఉంచాలనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాలు.


# ఎస్సీ,ఎస్టీ వర్గాలు ముఖ్యమంత్రి చంద్రబాబువైపే

## - మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి

**సచివాలయం,ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** సమాజం లో ఎస్సీ ఎస్టీ వర్గాలు 90శాతం చంద్రబాబుకి జై కొడుతున్నారని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి తెలిపారు.మంగళవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలుచేపట్టిన తర్వాత అట్టడుగు వర్గాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నారన్నారు. ప్రతికుటుంబానికి ఆదుకునే విధంగా ప్రణాళికలు రచిస్తూ సమాజంలోని అన్నివర్గాలను భాగస్వాములను చేస్తూ ఇది ప్రతిఒక్కరూ బాధ్యతగా గుర్తుచేస్తూ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.పి ఫోర్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో నలుమూలలు పర్యటిస్తూ ఆర్ధిక వ్యత్యాసాలను రూపుమాపేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు.ఈ విషయాన్ని జీర్ణించుకోవాలని వైకాపా నాయకులు పనికట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ నియోజకవర్గంలో దళితులైన రెండు వర్గాలను ఒక వేదికమీదకు తెచ్చి వారి అభివృద్ధి బాధ్యతను తీసుకుంటున్నట్లు ప్రకటించడంపై రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎస్టీలు హర్షం వ్యక్తంచేస్తున్నారని వివరించారు.వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని రెండు దశాబ్దాల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారని అదే విషయం ఇప్పుడు కార్యరూపం దాల్చిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండే వర్గీకరణ మతాల మధ్య ముస్లిం సంబంధించి బిల్లులపై రాజకీయాలు చేస్తుందన్నారు.

# కేంద్ర గిరిజన వర్సిటీ నిర్మాణానికి సహకారం :సిఎం చంద్రబాబు

## - ముఖ్యమంత్రిని కలిసిన వర్సిటీ విసి, అధికారులు



**విజయవాడ ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయనగరం జిల్లా మెంటాడ మండలం కుంటినవలసలో నిర్మాణమవుతోన్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం సత్వర పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వీసి ప్రొఫెసర్ టీ.వీ. కట్టిమణి, డీన్ ప్రొఫెసర్ ఎం.శరత్ సీఎం చంద్రబాబును మంగళవారం సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వర్సిటీ నిర్మాణ పనులు, అక్కడి స్థితిగతులపై వారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గిరిజన వర్సిటీ నిర్మాణానికి కేంద్రం రూ.800 కోట్లు కేటాయించగా, వాటిలో రూ.340 కోట్లు ఇప్పటికే విడుదల అయ్యాయి. మొత్తం 561 ఎకరాల వర్సిటీ ప్రాంగణంలో అడ్మిన్ బిల్డింగ్‌తో పాటు వసతి భవనాలు, అకడమిక్ బ్లాక్స్ నిర్మిస్తున్నారు. ఈ పనులు వేగవంతం చేయాలని వీసికి సీఎం సూచించారు. ఏడాదిలోగా అన్ని నిర్మాణాలు పూర్తి చేసి....భవనాలను అందుబాటులోకి తేవాలని అన్నారు. నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తిగా సహకరిస్తామని సీఎం చెప్పారు. వర్సిటీకి అవసరమైన తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్ వంటి పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సత్వరం కార్యాచరణ చేపట్టాలని సమావేశంలోనే సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. వర్సిటీకి రెండు కి.మీ మేర అప్రోచ్ రోడ్ పనులు పూర్తి చేస్తే తమకు సౌకర్యవంతంగా ఉంటుందని వీసి చెప్పగా...ఆ పనులు వెంటనే ప్రారంభిస్తామని సీఎం అన్నారు. 100 మంది టీచింగ్ స్టాఫ్ అవసరం ఉండగా...ప్రస్తుతం కేవలం 18 మంది మాత్రమే ఉన్నారని వర్సిటి అధికారులు తెలిపారు. సిబ్బందిని మరింత పెంచాల్సిందిగా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తానని సీఎం తెలిపారు. మే నెలలో నిర్వహించే యూనివర్సిటీ స్నాతకోత్సవానికి రావాల్సిందిగా రాష్ట్రం నుంచి కూడా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తామని వర్సిటీ అధికారులతో సీఎం చంద్రబాబు అన్నారు.2018లో నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కాగా అప్పటి నుంచి అద్దె భవనాల్లో క్లాసులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం వర్సిటీని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల పనులు జరగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వర్సిటీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో 600 మంది విద్యార్థులు వివిధ కోర్సులను అభ్యసిస్తున్నారు. సొంత భవనాలు పూర్తి అయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని...

.నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. కొలువులు సాధన, నైపుణ్యం పెంచేలా బోధన ఉండేలా చూడాలని సీఎం వర్సిటీ అధికారులను కోరారు. ప్రస్తుత పరిశ్రమ, సమాజ అవసరాలకు అనుగుణంగా కోర్సులను అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# ఏవియేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

## - మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి



కెప్టెన్ దివ్యతో బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ను ఏవియేషన్ హబ్ గా తీర్చిదిద్దే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. ు రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకంజ వేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు సైతం పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ కు తరలి వస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.. అందులో భాగంగా సచివాలయంలోని ఆర్ బీ మంత్రి కార్యాలయంలో పలువురు పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని తెలియజేసారని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకారం అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పెట్టుబడుదారులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఆసక్తి ఉన్న ఔత్సాహిక పెట్టుబడుదారులు, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ముందుకు రావాలని కోరడం జరిగింది..మంగళవారంవ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబర్చిన పెట్టుబడుదారుల వివరాలను గమనిస్తే మాగ్నం వింగ్స్ సీఈవో అభిరామ్ చావా . ఈవిటోల్స్ డ్రోన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ రంగంలో మొత్తంగా రూ. 1500 కోట్ల పెట్టుబడుల్లో.. తొలి దశలో రూ. 350 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.. అరిస్టాటిల్ ఏవియేషన్ అకాడమీ డైరెక్టర్ కెప్టెన్ శిరీష్ ఎయిర్ క్రాఫ్ట్ సిమ్యూలేటింగ్ ట్రైనింగ్ యూనిట్ రంగంలో రూ. 600 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

# ఇంద్రకీలాద్రిపై చోరీ

**విజయవాడ, ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద కారులో ఉంచిన బంగారం చోరీకి గురైంది. ఓంకారం టర్నింగ్ పాయింట్ వద్ద పార్క్ చేసిన కారులోని బంగారం భారీగా చోరీ అయింది. 25 కాసులకుపైగా బంగారం చోరీ అయిందని బాధితులు వాపోయారు.

అమలాపురంలో జరగనున్న వివాహానికి హాజరయ్యేందుకు వెళ్తూ.. మార్గ మధ్యలో దుర్గమ్మ వారిని దర్శించుకొనేందుకు కారును ఓంకారం టర్నింగ్ వద్ద ఉంచారు. అనంతరం వారంతా దుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. తిరిగి వచ్చి చూసే సరికి కారులోని బంగారం మాయమైనట్లు గుర్తించారు.

దీంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే బంగారం చోరీకి గురైన ప్రాంతంలో సీసీ ఫుటేజ్ పరిశీలించేందుకు పోలీసులు సమాయత్తమయ్యారు. అయితే సదరు సీసీ కెమెరాలు పని చేయడం లేదని పోలీసులు ఈ సందర్భంగా గుర్తించారు.

# జగన్ పాపిరెడ్డిపల్లి పర్యటనపై పోలీసుల ఫోకస్

- పైలెట్, కో పైలెట్‌కు నోటీసులు ఇచ్చిన సికెపల్లి పోలీసులు
- నేడు న్యాయ వాదుల సమక్షంలో విచారణకు రానున్న పైలెట్లు
- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు



పాపిరెడ్డిపల్లిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న వైఎస్ జగన్

**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలానికి ఈ నెల 8వ తేదిన హెలీక్యాప్టర్‌లో వచ్చినప్పుడు కుంటిమద్ది హెలీప్యాడ్‌లో జరిగిన సంఘటనలపై సికెపల్లి పోలీసులు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. కుంటిమద్ది హెలీప్యాడ్‌లో ఏం జరిగిందన్న దానిపై వివచణ ఇవ్వాలంటూ పైలెట్ అనిల్‌కుమార్‌తోపాటు కో పైలెట్ శ్రయాజ్ జైన్‌కు సికెపల్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. జిప్సన్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు కూడా నోటీసులు ఇచ్చారు. ఈ నెల 16వ తేదిన విచారణకు రావాలని 161 సిఆర్‌పిసి కింద సికెపల్లి పోలీసులు నోటీసులు ఇచ్చినట్లు తెలియవచ్చింది. కుంటిమద్దిలోని హెలీప్యాడ్‌లో హెలీక్యాప్టర్‌కు సంబంధించిన విండ్ షీల్డ్ దెబ్బతింటే హెలీక్యాప్టర్‌ను ఏ విధంగా టేకాఫ్ చేశారని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వైఎస్.జగన్ పర్యటన తర్వాత కుంటిమద్ది నుంచి హెలీక్యాప్టర్‌ను డెస్టినేషన్ పాయింట్‌కు తీసుకెళ్లకుండా హెలీక్యాప్టర్‌ను ఎక్కడకు తీసుకెళ్లారన్న కోణంలో కూడా పోలీసులు విచారించనున్నట్లు సమాచారం. బెంగుళూరు జక్కూర్‌లోని ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి హెలీక్యాప్టర్ కుంటిమద్దికి వచ్చినట్లు తెలుస్తోంది. కుంటిమద్ది నుంచి జక్కూర్‌కు మళ్లీ వెళ్లలేదని పోలీసుల అనుమానం. అదే విధంగా కుంటిమద్దిలో హెలీక్యాప్టర్ దిగేందుకు పోలీసుల అనుమతి తీసుకోలేదని కూడా పోలీసు అధికారులు ప్రశ్నిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో హెలీక్యాప్టర్‌కు సంబంధించి జిప్సన్ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మాత్రం సరిగా స్పందించలేదని, తామంతా ఏవియేషన్ అధికారుల సూచనల మేరకు హెలీక్యాప్టర్ ల్యాండింగ్ డెస్టినేషన్ ఉంటుందని, తాము పక్కాగా నిబంధనలను పాటిస్తామని ఆ సంస్థ అధికారులు చెబుతున్నట్లు తెలియవచ్చింది. హెలీక్యాప్టర్‌లో విండ్ షీల్డ్ దెబ్బతిన్న తర్వాత విఐపిలను తీసుకుని వెళ్ల కూడదని తామైతే వెళ్లవచ్చని చెప్పడం ద్వారానే వైఎస్.జగన్ రోడ్డు మార్గాన వెళ్లారన్నారు.

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

ఆర్‌సి/1013/2019 తేది.28.04.2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం జిల్లా
వర్సస్
శ్రీ తిరుమలరాజు కృష్ణంరాజు & వేరొకరు

టు
(సిడి-1) శ్రీ తిరుమలరాజు కృష్ణంరాజు, తండ్రి : టి. నరసింహరాజు, డి.నెం. 9-19-22, బుద్ధరాజు నిలయం, ప్రిన్స్ అపార్ట్‌మెంట్స్ (8) ఎదురుగా, సిబిఎమ్ కాంపౌండ్, విశాఖపట్నం జిల్లా.
(సిడి-2) మెస్సర్స్ వైటిఆర్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ : శ్రీ తిరుమలరాజు సూర్యనారాయణరాజు, తండ్రి : అప్పల నరసింహరాజు, డి.నెం. 9-19-22, బుద్ధరాజు నిలయం, ప్రిన్స్ అపార్ట్‌మెంట్స్ (8) ఎదురుగా, సిబిఎమ్ కాంపౌండ్, విశాఖపట్నం జిల్లా.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.1101/2018లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.24,86,873/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఎనిమిది వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 8.75% చొప్పున నెలవారీ వడ్డీతో మరియు ఖర్చులతో కలిపి తేది:05-11-2018 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు రూ.45,005/- మీరు చెల్లించవలెను (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర).
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం బుణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 20-08-2025 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 28వ రోజు ఏప్రియల్ 2023న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్

16-4Pg6exHMNWJQE.qxd:16-4Pg6exHMNWJQE.qxd 1/1/02 7:40 AM Page 1



# రాష్ట్రంలో మొత్తం 16 మంది డిప్యూటీ కలెక్టర్లు బదిలీ

**విజయవాడ,ఏప్రిల్ 15.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మొత్తం 16 మంది డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి కుంచే జ్ఞానవేణిని ఎస్‌డీసీ, ఎన్‌హెచ్ 16, విశాఖపట్నంగా నియమించింది. ఎం రామ సుబ్బయ్యను ఎస్‌డీసీ, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, సత్య సాయి జిల్లా. కె. భవానీని పశ్చిమ గోదావరి జిల్లాలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. కె. ఉమారాణి, వైఎస్ఆర్ కడప జిల్లాలోని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. బి. నారాయణ.. కృష్ణా జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. టి. చిరంజీవిని.. కర్నూలు జిల్లా హైసింగ్ పీడీగా నియమించింది. డి. హుస్సేన్ సాహెబ్, నెల్లూరు జిల్లా టీజీపీ హౌసింగ్, స్పెషల్ కలెక్టర్‌గా నియమించింది. జి. మమ్మి.. కాకినాడ జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. పి.రామాంజనమ్మ.. వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్‌డీసీ, కేఆర్ఆర్‌సీగా నియమించింది. జి సువర్ణమ్మ. తిరుపతి టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్‌గా నియమించారు. టి. సవరమ్మ..విజయనగరంలోని చీపురుపల్లిలో తోటపల్లి బ్యారేజ్ యూనిట్ 2 ఎస్‌డీసీగా నియమించింది. కే. శ్రీనివాస్, గుంటూరు ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా..జిల్లేపల్లి మాధవిని విశాఖపట్నం జిల్లా పర్యాటక శాఖ అధికారిగా నియమించింది.బి. లీలా రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పేరాజంపేట బదిలీ చేశారు.శ్రీ పి. వెంకట రమణను తిశి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ జనరల్ మేనేజర్‌గా నియమించారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీ టి. వెంకట సునీలు టిటిడి డిప్యూటీ ఈఓగా నియమించారు.

# ప్రపంచ ఆహార పథకంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్య ఒప్పందం

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ఆహార పథకం తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్య ఒప్పందం కుదిరింది.మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆహార పథకం సంస్థతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. వ్యవసాయ వాతావరణ మార్పులు ,వాటిని తట్టుకునే వివిధ అంశాలపై కీలకంగా అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు శ్రీలంక మరియు భారతదేశం లోని ప్రాంతీయ వ్యవసాయ పరిస్థితులకు అనుగుణమైన వాతావరణ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక పై ఒప్పంద పత్రం ను మార్చుకున్నారు . ప్రపంచ ఆహార పథకం డైరెక్టర్ ఎలిజబెత్ ఫెయిరీ,రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఒప్పంద పత్రం లపై సంతకాలు చేశారు. ఈ పథకాన్ని మన దేశములో ఆంధ్ర ప్రదేశ్,ఒడిశా మరియు తమిళ నాడు రాష్ట్రములో 5 సంవత్సరముల వరకు అమలు పరచడం జరుగుతుంది . సన్న ,చిన్న కారు ,మహిళా రైతులను వ్యవసాయ రంగములో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన స్థానిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందిస్తూ , ఆ పరిస్థితులను తట్టుకుని వారిని బలోపేతం చేయడం పథక ఉద్దేశము అని తెలిపారు. మన రాష్ట్రములో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యములో మొట్ట మొదటగా వైఎస్ఆర్ కడప జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మరియు ఆహార పథకం భాగస్వాయంతో అమలు పరచడం జరుగుతుంది. ఈ పథక డైరెక్టర్ ఎలిజబెత్ ఫెయిరీ మాట్లాడుతూ ,ఈ పథకం ద్వారా అమలు పరిచే విధానాల వల్ల సన్న ,చిన్న ,మహిళా రైతులు తీవ్రంగా మారుతున్న వ్యవసాయ వాతావరణ పరిస్థితులకు తట్టుకుని సుస్థిర వ్యవసాయం సాధించే దిశగా వారిని బలోపేతం చేయడానికి దోహదపడుతుంది అని తెలిపారు .



:ప్రపంచ ఆహార పథకం డైరెక్టర్ ఎలిజబెత్ ఫెయిరీ,రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

బుడితి రాజశేఖర్ ఐఏఎస్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల చిన్న రైతులకు వారి ప్రాంతాలకు అనుగుణమైన స్థానిక సమాచార సూచనలను పొందటం వల్ల ఎప్పటికప్పుడు

మార్పులు చేసుకుంటూ ,వాతావరణ వ్యతిరేక పరిస్థితులనుండి పంటలను రక్షించుకునే అవకాశం వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీవీ చలపతి రావు ఐఎఫ్ఎస్,రాష్ట్ర చీఫ్ ఫారెస్ట్ అధికారి ,అటవీ శాఖ; డాక్టర్ శారద జయలక్ష్మీ ,వైస్ ఛాన్సలర్,ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,డాక్టర్ సుదర్శన్ మాయసేన్ ,

ఆహార పథక కోఆర్డినేటర్ ,బి రామా రావు ఐఏఎస్,రైతు సాధికార సంస్థ ,కరుణ సాగర్వ,వాతావరణ శాఖ,వివి విజయ లక్ష్మీ , డి హరిబాబు చౌదరి వ్యవసాయ శాఖ నుండి పాల్గొన్నారు.

## సమాచార, పౌరసంబంధాల సంచాలకులు హిమాన్షు శుక్లా ఔదార్యం

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:**.కర్నూలు జిల్లా మంత్రాలయం కు చెందిన కుటుంబం ఒక సమస్యతో ఏపీ సచివాలయానికి వచ్చింది.తమ సమస్యను ఎవ్వరికి వివరించాల్లో తెలియక అయోమంలో అక్కడే ఆ కుటుంబసభ్యులు.అటుగా వచ్చిన సమాచార, పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా. చేసి,వారెందుకు వచ్చారో దగ్గరకు వెళ్ళి అడిగారు.వారు తమ సమస్యను ఆయనకు వివరించారు.వెంటనే ఆ జిల్లా కలెక్టర్ తో హిమాన్షు శుక్లా తక్షణమే ఫోన్‌లో మాట్లాడారు. వారి ముందే సమస్యను పరిష్కిరించారు.. అది ఆయన సమస్యపై స్పందించే తీరుకు సమస్య పట్ల చిత్తశుద్ధికి ఈ సంఘటన నిదర్శనం. నిత్యం వందలాది మంది తమ సమస్యల పరిష్కారానికి నాయకులు, అధికారుల దగ్గరకు వస్తుంటారు. అయితే ఇక్కడ పేద దంపతులు తమ సమస్య పరిష్కారానికి కూడా వచ్చారు. అయితే వారికి లోపలికి ఎలా వెళ్లాలో తెలియదు.. ఎవరిని కలవాలో తెలియదు.. మామూలుగా అయితే అధికారులు తమ పనిఒత్తిడి వల్ల సహజంగా ఎవ్వర్నీ పట్టించుకోరు.. అయితే సహజంగానే ప్రజా సమస్యల శుక్లా స్పందిస్తారు.ఈ రోజు అదే జరిగింది. తమ సమస్యను తమ సమస్యగా భావించి వారు ఎక్కడ నుంచి వచ్చారో తెలుసుకుని సమస్య పరిష్కారంలో తన వంతు చేసి పరిష్కరించిన హిమాన్షుకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## అరవింద్ పనగరియాకు మంత్రి పయ్యావుల ఘనస్వాగతం

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** 16 వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ అరవింద్ పనగరియా,ఇతర సభ్యులకు విజయవాడకు మంగళవారం రాత్రి చేరుకున్నారు.వారికి విజయవాడ(గన్నవరం)ఎయిర్పోర్ట్ లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈరోజు రాత్రి వారు విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో బసచేస్తారు.బుధవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తారు.సీఎం చంద్రబాబు,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో వారు పలు అంశాలపై చర్చిస్తారు.

రాష్ట్రంలో ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి నాలుగు రోజుల పాటు పర్యటించనున్న ఫైనాన్స్ కమిషన్ బృందం.

నాలుగు రోజుల పర్యటనలో విజయవాడ, తిరుపతి నగరాల్లో పర్యటించనున్న పనగారియా బృందం.

## అంబేద్కర్ విగ్రహానికి అవమానం

## బాబా సాహెబ్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులు

### దళిత సంఘాలు నిరసన - సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ బిందు మాధవ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 15 ప్రభాతవార్త** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకుంటున్న శుభతరంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన సంఘటన చోటుచేసుకుంది.సంఘటన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించి ఆందోళనకారులతో చర్చించారు. దీనికి సంబంధించి స్థానికులు అన్నవరం పోలీసులు తెలిపినవరాల ప్రకారం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ లోగల శంఖవరం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసి అవమానపరిచారు. అంబేద్కర్ మెడలో చెప్పులు దండను ఉదయం గమనించిన స్థానికులు అన్నవరం పోలీసులకు ఫిర్యాదు. చేశారు దీంతో భారీ ఎత్తున దళిత సంఘాల నేతలు గ్రామాని చేరుకుని రహదారిపై ఆందోళన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న అడ్మిన్ ఎస్ పి భాస్కరరావు పోలీసు బలగాలతో సంఘటన ప్రాంతాన్ని చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. గ్రామంలో ఉద్రిక్తత నెలకొనడంతో పలు ప్రాంతాల నుంచి వచ్చే దళిత సంఘాల నేతలను నిలిపివేశారు సాయంత్రం సంఘటన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించి ఆందోళనకాలతో చర్చించారు అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజ్ ఆధారంగా 24 గంటల్లో నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని ఎవరు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని ఇప్పటికే విస్తృతంగా పోలీసు బలగాలు గాలిస్తున్నాయని దళితుల్లో 20 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు . సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుని గుర్తించిన వారికి తగిన పారితోషకం ఇవ్వడం జరుగుతుందని పోలీసులు ప్రకటించారు నిందితులు దొరికేవరకు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు అడ్మిన్ ఎస్పీ భాస్కరరావు శంకవరంలో ఉంటారని తెలిపారు.

# రాష్ట్రానికి ఈ ఏడాది వానలు ఎక్కువే , మరో మూడు నెలలు ఎండలు ఎక్కువే-ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహాపాత్ర

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:**భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగళవారం చల్లటి వార్త తెలిపింది. మన దేశంలో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువే వర్షపాతం నమోదవుతుందని పేర్కొంటూ అంచనాలను విడుదల చేసింది.ము ఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు వాన తాకిడి ఎక్కువగా ఉందని వివరించారు. ఈదఫా మొత్తం వర్షాకాలం సీజన్‌లో ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. మంగళవారం దిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహాపాత్ర వెల్లడించారు. "జూన్ నుంచి సెప్టెంబరు వరకు నాలుగు నెలల పాటు వర్షాకాలం ఉంటుంది. ఈ వ్యవధిలో సాధారణం కంటే ఎక్కువే వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీర్ఘకాలిక వర్షపాత సగటు 87 సెంటీమీటర్లు. ఇందులో దాదాపు 105 శాతం మేర సగటు వర్షపాతం ఈసారి వానాకాలం సీజన్‌లో కురవొచ్చు" అని ఆయన తెలిపారు. "ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడితే వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడతాయి. ఈసారి భారత్‌లో ఆ తరహా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు కనిపించడం లేదు" అని మృత్యుంజయ్ మోహాపాత్ర చెప్పారు. ఇప్పటికే దేశంలోని చాలా ఉత్తరాది రాష్ట్రాల్లో వడగాలులు దడ పుట్టిస్తున్నాయి. వాటి వల్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నెల నుంచి జూన్ వరకు వడగాలుల తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని ఐఎండీ నిపుణులు అంటున్నారు. దీనివల్ల ప్రభావిత ప్రాంతాల్లోని విద్యుత్ గ్రిడ్‌ల పనితీరుకు ఆటంకం కలగొచ్చు. నీటి కొరత సమస్య ఏర్పడొచ్చు. భారత వ్యవసాయ రంగానికి వర్షపాతమే ప్రధాన ఆధారం. నేటికీ భారత్‌లోని దాదాపు 42.3 శాతం మంది జనాభాకు ప్రధాన జీవనాధారం వ్యవసాయ రంగమే. మనదేశ స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో 18.2 శాతం వాటా వ్యవసాయ రంగం నుంచే సమకూరుతోంది. దేశంలోని పంట సాగు భూముల్లో దాదాపు 52 శాతం వర్షాధార ప్రాంతాల్లోనే ఉన్నాయి. వర్షాలు కురిస్తే రిజర్వాయర్లు నిండుతాయి. వాటి నుంచే ప్రజలకు తాగునీటిని సప్లై చేయడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు జలాలను పంపిణీ చేస్తారు. అందుకే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుంది అనేది రైతన్నలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద శుభవార్త. ఆందోళనకర అంశం ఏమిటంటే, మన దేశంలో ఏటా వర్షాకాలం(నాలుగు నెలల కాలం)లో వర్షాలు కురిసే రోజులు క్రమంగా తగ్గుతున్నాయి.

# ప్రపంచానికి అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత!

## - రైల్వేలో అధికారికంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 15,ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత అని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా,అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు పేర్కొన్నారు. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఆడంబరంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న పరిస్థితుల్లో ఆనాడు అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్,ప్రభుతులు ఎదుర్కొన్న కష్టాల ఫలితమే నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సమావేశంలో రైల్వే అధికారులు హెచ్ఎల్ఎన్ ప్రసాద్,మధుసూదనరావు,జి వాలి, యల్లయ్య,శ్రావణ్ కుమార్,మణికంత, అభిరామ్,సుదర్శన్‌రెడ్డి,మంగాచార్యులు,యం విజయకుమార్,ఎస్‌సి,ఎస్‌టి అసోసియేషన్ డివిజనల్ కార్యదర్శి మురళీకృష్ణ,కార్మిక సంఘాల నాయకులు ప్రభాకర్,యస్ విజయకుమార్,మల్లికార్జున,వెటరన్ నాయకులు జి రాముడు,రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,అధికారులు పాల్గొన్నారు.



# అసత్య ప్రచారంతో అశాంతిని రెచ్చగొట్టాలని చూస్తున్నారు: మంత్రి అనిత

## అరాచశక్తులను నిర్ధాక్షిణ్యంగా అణచివేస్తాం

## రెల్లి కులస్తులకు ఒక శాతం రిజర్వేషన్

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి: సమాన, స్వేచ్ఛ వాక్కులు, అవకాశాలను కల్పించమే ప్రభుత్వం లక్ష్యమనిరెల్లి కులస్థులకు కూడా 1శాతం** రిజర్వేషన్ కల్పించామని ఏపీ అంతరంగిక(హోం) మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.రాష్ట్రంలో అసత్య ప్రచారంతో అశాంతిని రెచ్చగొట్టాలని కొన్ని అరాచకశక్తులు ప్రయత్నిస్తున్నామన్నారు.అటువంటి శక్తులను నిర్ధాక్షిణ్యంగా అణచివేస్తామన్నారు.మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అన్ని ఉపకులాలకు సమాన అవకాశాలు కల్పించడంపై దృష్టిఎట్టామన్నారు.తేదీ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర జల వనరులు,సాంఘిక సంక్షేమం,హోం,పర్యాటక శాఖల మంత్రులు డా.నిమ్మల రామానాయుడు,డా.డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత,కందుల దుర్గేశ్ లు మీడియాకు వివరించారు సమాజంలో వివిధ ఉప కులాల మధ్య ఏకీకృత మరియు సమానమైన పురోగతి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల మధ్య ఉపవర్గీకరణను అమలు చేయటానికి సాంఘిక సంక్షేమ శాఖ చేసిన ముసాయిదా ఆర్డినెన్స్ ప్రతిపాదనకు రాష్ట్ర మండలి ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించింది. సమాజంలో అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాల ఏకీకృత మరియు సమాన ప్రగతిని నిర్ధారించడమే ఈఆర్డినెన్స్ ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 59 షెడ్యూల్డ్ కులాలను జనాభా,వెనుకబాటుతనం మరియు సామాజిక సమైక్యతల ఆధారంగా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది. ఈ మూడు కేటగిరీలకు రిజర్వేషన్ల శాతం క్రింది విధంగా నిర్ణయించబడింది: గ్రూప్। (12 కులాలు) 1శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు.తిరుపతి అనేది పవిత్ర స్థలం..సున్నితమైన అంశంతిరుమల తిరుపతి దేవస్థానంగా గతంలో ఛైర్మన్ గా చేసి రాజకీయాలు చేస్తుండడం దుర్మార్గం అన్నారు.మత ఘర్షణలు, శాంతిభద్రతలను దెబ్బతీయాలనేదే విపక్షాల కుట్ర అన్నారు.టీటీడీపై బురదజల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని యత్నించారుగతంలో పింక్ డైమండ్‌పైనా ఇలాగే దుష్ప్రచారం చేశారు పాస్టర్ ప్రవీణ్ మృతిపైనా తప్పుడు ప్రచారం చేశారురాష్ట్రంలో మతకలహాలు సృష్టించాలని వైసీపీ ప్రయత్నిస్తోందిశాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు కుయుక్తులు పన్నుతున్నారుసిట్ విచారణ పూర్తి చేస్తాం.. బాధ్యులపై చర్యలు తప్పవుఆర్కియాలజీ డిపార్ట్మెంట్ లేదన్నా పింక్ డైమండ్‌పై విషప్రచారం టీటీడీ, గోశాలపై ఈవో శ్యామలారావు నిజాలు వెల్లడించారుఅనంతపురం హెలికాప్టర్ ఘటనపైనా అలాగే అబద్ధాలు చెప్పారు, అసత్య కథనాలు రాశారు1100 మందితో జగన్ మోహన్ రెడ్డికి భద్రత కల్పించామని చెబితే మోహరింపు అని ఒక పత్రిక రాసిందిప్రవీణ్ పగడాల

ఘటనను కూడా మత ఘర్షణలకోసం శతవిధాల ప్రయత్నించారునిజాలు చెప్పడం, వాస్తవాలను వెల్లడించడానికే ప్రభుత్వం చాలా బ్యాలెన్స్‌గా వ్యవహరించింది నరసన్నపేటలోని టెంపుల్ దగ్గర జీసస్ వాక్యాలు రాయించారు..చర్చి దగ్గర జై శ్రీరామ్ అని రాయించారుజగన్ లాంటి ఒక క్రిమినల్ రాజకీయాల్లో ఉంటే ఎలా ఉంటుందనడానికి జరుగుతున్న పరిణామాలే నిదర్శనంజగన్ గ్యాంగ్ అరాచకాలను ఎదుర్కొని నిజాలు ప్రజల ముందుంచేందుకు అప్రమత్తంగా ఉన్నాం.

# విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

### - ఘనంగా జేఆర్‌సి-లైఫ్ స్కిల్స్ విద్యాసంస్థల విద్యార్థుల అభినందనోత్సవం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు చదువులతోపాటు సగటు పౌరులుగా సామాజిక-రాజకీయ పరిణామాలను అవగాహన చేసుకుని రాష్ట్ర-దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జెఆర్‌సి విద్యార్థుల అభినందనోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఏ రాజగోపాల్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో పలు గ్రూపుల్లో ప్రతిభ ప్రదర్శిస్తూ విద్యార్థులు రాష్ట్ర, పట్టణస్థాయిల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు, వారి తలిదండ్రుల అభినందిస్తూ సత్కరించారు. జెఆర్‌సి పూర్వ విద్యార్థి టి శ్రీధృతి స్పెయిన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎక్స్‌పోలో ద్వితీయ బహుమతి సాధించి 5 వేల యూరోల క్యాష్ ప్రైజ్ గెలుచుకున్న సందర్భాన్ని అభినందిస్తూ సభలో ధృతిని ఘనంగా సన్మానించారు. అలాగే మరొక పూర్వ విద్యార్థిని కె నాగిని సిఎంఏ పరీక్షల్లో ఆల్ ఇండియా 12వ ర్యాంక్, సిఏ ఇంటర్‌లో ఆల్ ఇండియా 45వ ర్యాంక్ సాధించటాన్ని ప్రశంసిస్తూ సత్కరించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట ఖ్యాతిని విద్యార్థులు ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, జెఆర్‌సి విద్యాసంస్థల ఛైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి-కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, జెఆర్‌సి ప్రిన్సిపాల్ జూటూరి అబ్బులు, వైస్‌ప్రిన్సిపాల్ కెవిన్ రమేష్, లైఫ్‌స్కిల్స్ ఒకేషనల్ కాలేజీప్రిన్సిపాల్ టివి రాజు, అమ్మాణి కళాశాల ప్రిన్సిపాల్ డి సుధీర్‌కుమార్, కమిటి సభ్యులు అప్పన ఉదయభాస్కర్ అధ్యాపకులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని లైఫ్‌స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్ర-జిల్లా-నియోజకవర్గ స్థాయిల్లో ఆల్‌టైమ్ రికార్డులతో నూతన శకాన్ని ఆవిష్కరిస్తుండటం అభినందనీయమని జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్



లైఫ్ స్కిల్స్ ర్యాంకర్లను అభినందిస్తూ జ్ఞాపికలు బహూకరిస్తున్న ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, జెఆర్‌సి విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు.

ప్రశంశించారు. ఈసందర్భంగా మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ సంప్రదాయక కోర్సుల కంటే వృత్తి విద్యా కోర్సుల ద్వారా సత్వర ఉద్యోగ, ఉపాధులు పొందవచ్చునన్నారు. ఎవరైతే ఎక్కువ ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందుతారో వారు వృత్తి విద్యా ఉన్నత శిఖరాలను అధిగమిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు ప్రకటించిన ఒకేషనల్ సీనియర్, జూనియర్ ఇంటర్ ఫలితాల్లో లైఫ్‌స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల మరోకసారి తమ రికార్డులను తామే అధిగమిస్తూ రాష్ట్రస్థాయిలో సెకండ్, జిల్లాస్థాయిలో ఫస్ట్, నియోజకవర్గస్థాయిలో ఆల్‌టైమ్ ఫస్ట్ రికార్డులు సొంతం చేసుకోవటం సామాన్యమైన ప్రతిభ కాదని హర్షం వ్యక్తంచేశారు. రికార్డులు సృష్టించిన పి రాణి, పి సుస్మిత, కె శైలజ, యు క్రాంతితేజ, జూనియర్ ఇంటర్ ఒకేషనల్ ఫలితాల్లో ఇ చైతన్య, డి త్రివేణి, యు ఉమామహేశ్వరికి, ఎల్ భువనేశ్వరీలను వారి తలిదండ్రులను, ప్రిన్సిపాల్ తంగెళ్ళ వెంకటేశ్వరరాజులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు ఆర్ నరసింహారావు, కొత్తమాసు మల్లిఖార్జునరావు, జల్లా తిరుపతిరావు, పెనుగొండ వెంకటరాజీవ్, వంగరి వెంకటలక్ష్మి ¤నారాయణ, పెనుగొండ సతీష్, జూటూరి అబ్బులు, కెవి రమేష్ అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి,అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి -మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. వెనుకబడిన తరగతుల అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమనిఇ , గతంలో ఎన్నడూ లేనంతగా బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎన్నికల్లో బీసీలకిచ్చిన ప్రతి హామీని నెరవేరేస్తున్నామని, ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బీసీ కులాలకు చెందిన వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల మేలుకు సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బీసీ కులాల అభ్యున్నతికి నిధులు కేటాయిస్తూ వస్తున్నారన్నారు. 202425 బడ్జెట్లో ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు రూ.39,007 కోట్లు, 202526 బడ్జెట్ లో బీసీలకు రూ.48 వేల కోట్లు కేటాయించారన్నారు. ఒకవైపు సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే మరోవైపు అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపట్టారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయా కార్పొరేషన్ల ఛైర్మన్లకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత మీదేనంటే మంత్రి సవిత స్పష్టంచేశారు.. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు.

# పెళ్లయిన రెండు నెలలకు పుట్టింటికి వచ్చి మృతదేహామైన యువతి

### - పరువు హత్యకు పాల్పడ్డారని భర్తతరపు బంధువులు ఆరోపణ

**చిత్తూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ప్రేమించి పెళ్లి చేసుకోవడమే ఆ యువతికి శాపంగా మారింది. ఇంట్లో పెళ్లి కుదిర్చిన అబ్బాయిని కాదని ఇంట్లో నుండి పారిపోయి ప్రేమించిన అబ్బాయిని పెళ్లి చేసుకుని రెండు నెలల అనంతరం పుట్టింటికి వచ్చిన ఆ పెళ్లికుతూరు తిరిగి అత్తారింటికి వెళ్ళకుండా పరలోకంకు వెళ్ళిపోయింది. ఇతర కులానికి చెందిన వాడిని పెళ్లి చేసుకోవడంతో పుట్టింటి వారి వేధింపులు తాళలేక నూతన వధువు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఓ వైపు, పుట్టింటి వారే పరువు హత్య చేశారని పెళ్ళికుమారుడి బంధువులు మరోవైపు ఆరోపణలు చేస్తుండటంతో అసలు ఏం జరిగిందనే విషయాలను పోలీసులు నిర్ధారించాల్సి వుంది. చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ కాలనీలో చోటు చేసుకున్న ఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. బాలాజీకాలనీలో షౌకత్‌ఆలీ, ముంతాజ్‌లు దంపతులు. వీరికి ముగ్గురు కుమార్తెలు. ఇందులో చివరి కుమార్తె యాస్మిన్(26) చిత్తూరు ఎస్వీసెట్ కళాశాలలో ఎంబిఏ పూర్తి చేసుకుని ఉద్యోగ వేటలో ఇంటి వద్దనే వుండేది. ఈ క్రమంలో ఆర్ఎంపి డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న యాస్మిన్ తండ్రి షౌకత్‌ఆలీ చిన్న కుమార్తె యాస్మిన్‌కు పెళ్ళి సంబంధం ఫిక్స్ చేశాడు. చిత్తూరు రామ్‌నగర్‌కాలనీలో ఒక ముస్లీం కుటుంబంతో సంబంధం పెట్టుకోవాలని నిర్ణయించి యాస్మిన్ పెళ్లి ముహుర్తం ఖరారు చేశాడు. యాస్మిన్‌కు ఫిబ్రవరి 9వ తేదీ వైభవంగా పెళ్లి చేయడానికి షౌకత్‌ఆలీ కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో యాస్మిన్ ఆ కుటుంబానికి పెద్ద షాక్ ఇచ్చింది. ఫిబ్రవరి 9వ తేదీ పెళ్లి ముహుర్తం ఖరారు అయితే యాస్మిన్ ఫిబ్రవరి 6వ తేదీ ఇంట్లో నుండి పారిపోయింది. యాస్మిన్ ఎస్వీసెట్ కళాశాలలో ఎంబిఏ చదివే సమయంలో తన సహచర విద్యార్థి పూతలపట్టు మండలం పోటుకనుమ గ్రామంకు చెందిన సాయితేజ్‌ను ప్రేమించింది.

## కుమారుడి వివాహేతర బంధం... దారుణ హత్యకు గురైన తండ్రి

**అచ్చంపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ఇద్దరు మధ్య ఉన్న అక్రమ సంబంధం పట్టపగలే ప్రధాన రహదారిపై ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామానికి చెందిన బోరం వీరయ్య (53) కు ఇద్దరు కుమారులు. వ్యవసాయమే ఆ కుటుంబానికి జీవనాధారం. వీరయ్య రెండో కుమారుడు పరమేష్ అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగుతోంది. వీరయ్య కుమారుడు పరమేష్ గ్రామంలో వివాహేతర బంధం పెటుకున్న మహిళను తీసుకొని ఏపీలోని గుంటూరు జిల్లాలోని ఓ గ్రామంలో ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న మహిళా కుటుంబ సభ్యులు వీరిద్దరిని తీసుకొచ్చి గ్రామంలో పంచాయతీ పెట్టారు. ఒకరి వద్దకు మరొకరు వెళ్ళొద్దని గ్రామస్తుల సమక్షంలో రెండు కుటుంబాల వాళ్ళు ఒప్పందం చేసుకున్నారు. మహిళను భర్త దగ్గరకు పంపించారు. గ్రామానికి చెందిన మహేష్‌గౌడుతో సదరు మహిళలకు చాలా సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. కాగా కొద్ది రోజుల నుంచి సదరు మహిళతో పరమేష్ సన్నిహితంగా ఉంటున్నాడు. వీరిద్దరి మధ్య పరిచయం కాస్త పెరిగి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలోని కొద్ది రోజుల కిందట వీరిద్దరూ గ్రామం నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత వారిద్దరిని గ్రామానికి తీసుకొచ్చారు. ఆ తర్వాత మహిళ బంధువులు పరమేష్‌పై దాడి చేశారు. దీని గురించి అప్పట్లోనే అచ్చంపేట పోలీసులకు ఫిర్యాదు చేశామని పోలీసులు కేసు పెట్టకుండా నిర్లక్ష్యం వహించారని మృతుని బంధువులు ఆరోపించారు. కాగా మంగళవారం మధ్యాహ్నం భూరం వీరయ్య తన పెద్ద కొడుకు వెంకటేష్, మరో యువకుడు కలిసి తమ ద్విచక్ర వాహనంపై అచ్చంపేట నుంచి గ్రామ సమీపంలోని ఇటుకల బట్టి వద్దకు రాగానే వెనకనుంచి కారులో వీరిని అనుసరిస్తూ వస్తున్న మహేష్‌గౌడ్, అతని బావమరిది శివ, మరో శివలు వీరయ్య వస్తున్న బైకును అచ్చంపేట-హైదరాబాద్ ప్రధాన రహదారిపై వెనుక భాగం నుంచి ఢీకొట్టారు.

16-4Pg5exJMWQE.qxd:16-4Pg5exJMWQE.qxd 1/1/02 7:24 AM Page 1



# ఎగుమతులు నిలిపివేసి చైనాషాక్

## ఆందోళనలో అగ్రరాజ్యం



**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అమెరికా-చైనాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతోంది. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యుఎస్ 145 శాతానికి పెంచినట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతటితో ఆగకుండా తమ దేశంలో లభ్యమయ్యే అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యుఎస్‌కు ఎగుమతి చేయడాన్ని ఆపేస్తున్నట్లు బీజింగ్ పేర్కొంది. ఈ ప్రకటనపై అమెరికా స్పందించింది. ఖనిజాల ఎగుమతి విషయంలో చైనా తీసుకున్న నిర్ణయం ఆందోళనకరంగా ఉందని ట్రంప్ ముఖ్య ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన కెవిన్ హాసెట్ పేర్కొన్నారు. టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ఈ ఖనిజాల అవసరం ఎక్కువగా ఉందన్నారు. డ్రాగన్ నిర్ణయంవల్ల పశ్చిమదేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీ కండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని.. వీటిపై డ్రాగన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని తెలిపారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల 100 శాతం మాంద్యం వస్తుందని తామేమీ అనుకోవట్లేదని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90 శాతం చైనా నుంచే వెళుతున్నాయి. తాజాగా బీజింగ్ చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపైనా ఉండనుంది. తొలుత చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను ట్రంప్ 54 శాతం పెంచడంతో కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. మరోసారి అగ్రరాజ్యం సుంకాలను 145 శాతానికి పెంచడంతో అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలు, ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతోపాటు ఎక్స్‌పోర్ట్ లైసెన్సులను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాకీహీడ్ మార్టిన్, టెస్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, ఈ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం అవి సరిపోవు. దీంతో అమెరికా ప్రభుత్వం చైనా చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే సుంకాల విషయంలో చైనాతో పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నట్లు యుఎస్ ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు.



## అజిత్ సినిమా మేకర్స్‌కు ఇళయరాజా నోటీసులు

**చెన్నై, ఏప్రిల్ 15:** కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ లీడ్ రోల్‌లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ ఖగుడ్ బ్యాడ్ అగ్లీ. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ నెల 10న రిలీజైన సినిమా మంచి టాక్ దక్కించుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద డీసెంట్ వసూళ్లు సాధిస్తోంది. ఈ నేపథ్యంలో మేకర్స్‌కు షాక్ తగిలింది. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా మేకర్స్‌కు లీగల్ నోటీసులు పంపారు. గతంలో ఆయన మ్యూజిక్ అందించిన మూడు పాటలను అనుమతి లేకుండా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో వాడుకున్నారని నోటీసుల్లో పేర్కొన్నారు. అందుకుగానూ రూ.5 కోట్ల పరిహారం డిమాండ్ చేశారు. అంతేకాకుండా తక్షణమే సినిమా నుంచి ఆ పాటలను తొలగించి, క్షమాపణ చెప్పాలని కోరారు. అయితే దీనిపై మేకర్స్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కాగా గతేడాది ఓ మలయాళ సినిమాకు కూడా ఇళయరాజా లీగల్ నోటీసులు పంపారు. యుత్‌ఫుల్ హిట్‌గా నిలిచిన మంజుమ్మెల్ బాయ్స్ సినిమాలో వాడిన ఓ పాటకు సంబంధించి హక్కులు తనవేనని ఇళయరాజా క్లెయిమ్ చేసుకున్నారు. ఈమేరకు రూ.2కోట్లు పరిహారం డిమాండ్ చేశారు. అయితే ఈ వ్యవహారంలో మూవీమేకర్స్ రూ.60లక్షలు చెల్లించినట్లు అప్పట్లో ప్రచారం సాగింది. ఇక భారీ అంచనాలతో రిలీజైన ఈ సినిమాకు ఓవర్సీస్ ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ లభిస్తోంది. రీసెంట్‌గా అక్కడ ఈ సినిమా వన్‌మిలియన్ డాలర్ క్లబ్‌లో చేరిపోయింది. ఈవిషయాన్ని తెలుపుతూ మేకర్స్ పోస్ట్‌చేశారు. కాగా, ఈసినిమా వరల్డ్‌వైడ్‌గా ఇప్పటికే రూ.150కోట్లు వసూలుచేసింది. తమిళనాడులోనే రూ.80 కోట్ల కలెక్షన్లు సాధించింది. ఇదే వారంలోనే రూ.200కోట్ల క్లబ్‌లో చేరడం పక్కా అని ట్రేడర్స్ అంచనా వేస్తున్నారు.

# అణ్వాయుధాలు వీడకపోతే సైనిక చర్య

## ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అణుఒప్పందంపై ఇరాన్‌తో అమెరికా ఒకవైపు చర్చలు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్ అణ్వాయుధాలను మర్చిపోవాలని, లేకపోతే ఆ దేశంలోని అణు స్థావరాలపై సైనిక చర్యకు దిగుతామని పేర్కొన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇరాన్ అణ్వాయుధాలను పూర్తిగా మరిచిపోవాలి. లేదంటే ఆ దేశంలోని అణుస్థావరాలపై సైనిక చర్యకు దిగుతా. న్యూక్లియర్ ఒప్పందానికి మేము వారితో చాలా దగ్గరగా ఉన్నాం. అయితే, ఆ దేశం కావాలనే ఈ ఒప్పందంపై తాత్సారం చేస్తోంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరాన్ తమను మోసం చేస్తున్నట్లు కన్పిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇక, న్యూక్లియర్ డీల్‌పై ఇటీవల ఒమన్‌లో తొలి విడత చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన చర్చలు ఈ శనివారం రోమ్‌లో జరగనున్నాయి. ఒమన్‌లో జరిగిన తొలి విడత చర్చలు సజావుగా సాగాయని ఇరాన్‌కు చెందిన మీడియా సంస్థ పేర్కొంది. ఒమన్ విదేశాంగ మంత్రి సమక్షంలో అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీలు పాల్గొన్నారు. సమావేశానంతరం అరాగ్చీ ఇరాన్ ప్రభుత్వ టివితో మాట్లాడుతూ ఈ విషయంపై మరోసారి సమావేశమవుతామన్నారు. ఈ పరోక్ష సమా వేశంలో చర్చలు కొనసాగించాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నాయి. అందులో భాగంగానే ఈ శనివారం మరోసారి సమావేశం కానున్నాయి. కాగా ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు ఇరాన్‌తో సంబంధాలు అంతంత మాత్రం గానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణుఒప్పందం నుంచి అగ్రరాజ్యం వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటి నుంచి ఎన్నో యేళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు. పరోక్ష చర్చలకు ఇరాన్ సైతం అంగీకరించింది. అయితే, అణు ఒప్పం దానికి టెహ్రాన్ అంగీకరించకపోతే మాత్రం తీవ్ర పరిణామాలు తప్పవంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# సూడాన్ దాడుల్లో 300మందికి పైగా పౌరులు మృతి



**ఖర్టూమ్, ఏప్రిల్ 15:** ఆఫ్రికా దేశం సుడాన్ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దాడులతో అతలాకుతలమోతోంది. డార్ఫర్ ప్రాంతంలో రెండు రోజులపాటు జరిగిన దాడుల్లో 300 మందికి పైగా పౌరులు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవతా సంస్థ వెల్లడించింది. గత శుక్ర, శనివారం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు డార్ఫర్ ప్రాంతంలోని జామ్జామ్, అబూషాక్ క్యాంపులపై దాడులకు పాల్పడ్డాయి. ఈ దాడుల్లో 300 మందికి పైగా పౌరులు మరణించినట్లు ఆఫీస్ ఫర్ ది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యుమానిటేరియన్ అఫైర్స్ పేర్కొంది. మృతుల్లో 10 మంది రిలీఫ్ ఇంటర్నేషనల్‌కు చెందిన మానవతా సిబ్బంది కూడా ఉన్నట్లు పేర్కొంది. వాళ్లంతా జామ్జామ్ శిబిరంలోని ఆరోగ్య కేంద్రాల్లో తమ విధుల్లో ఉండగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. మృతుల్లో 23 మంది చిన్నారులు ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ దాడులను యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తీవ్రంగా ఖండించారు. శత్రుత్వాన్ని వెంటనే ముంగించి పౌరులకు, మానవతా సిబ్బందికి రక్షణ కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, జామ్జామ్ క్యాంపుపై ఆర్ఎస్ఎఫ్ దాడులు కారణంగా గత రెండు రోజుల్లో 60 నుంచి 80 వేల కుటుంబాలను నిరాశ్రయులయ్యారని ఐక్యరాజ్యసమితి వలస సంస్థ ప్రకటించింది. ఇక 16 వేల మంది పౌరులు జామ్జామ్ శిబిరాన్ని వీడినట్లు తెలుస్తోంది. సుడాన్ అంతర్యుద్ధం రెండేళ్ల కిందట మొదలైంది. 2023 ఏప్రిల్ 15న సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ ఫత్తా అల్ బుర్హాన్ ఆర్ఎస్ఎఫ్ కమాండర్ మొహమ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణ నెలకొంది. దీంతో ఇరువర్గాల మధ్య దాడులు మొదలయ్యాయి. సుడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ రెండు వర్గాల మధ్య జరిగిన దాడుల్లో 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 29,600 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడులను తీవ్ర స్థాయిలో మానవ హక్కుల ఉల్లంఘనఖ అని ఐక్యరాజ్య సమితి అప్పట్లోనే పేర్కొంది. ఈ ఘర్షణల వల్ల దాదాపు కోటి 30 లక్షల మంది సుడాన్ వదిలి పొరుగు దేశాలకు వలస వెళ్లినట్లు ఐక్యరాజ్య సమితి గణాంకాలు చెబుతున్నాయి.




## అయోధ్య గర్భగుడి శిఖరంపై ఎత్తయిన కలశం

**అయోధ్య, ఏప్రిల్ 15:** అయోధ్య రామాలయంలోని గర్భగుడి ప్రధాన శిఖరంపై 161 అడుగుల ఎత్తైన కలశాన్ని ప్రతిష్ఠించారు. వేద ఆచార్యులు ఈ మహత్తర కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. దీంతో జన్మస్థల సముదాయంలో నిర్మించిన ఆలయాలలో శబ్ద రుషుల ప్రతిష్ఠ కూడా పూర్తైంది. ఆలయ సముదాయంలో నిర్మిస్తున్న పరకోటలోని 6 దేవాలయాల పైభాగంలో కూడా కలశాన్ని మరికొద్ది రోజుల్లో ఏర్పాటు చేయనున్నారు. అందుకోసం ఆలయ నిర్మాణ కార్మికులు రాత్రింబవళ్లు పని చేస్తున్నారు.

**గర్భగుడి శిఖరం పని పూర్తి:** బైశాఖీ పర్వదినం, డాక్టర్ భీమ్ రావ్ అంబేడ్కర్ జయంతి నాటికి శ్రీరాముడి ఆలయ గర్భగుడి శిఖరం పని పూర్తయిందని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తెలిపారు. సోమవారం ఉదయం 9.15 గంటలకు కలశ ప్రతిష్ఠ పూజలతో ప్రారంభింభమైందని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు శిఖరంపై కలశ ప్రతిష్ఠ పూర్తైందని వెల్లడించారు. గర్భగుడి ప్రధాన శిఖరంపై 161 అడుగుల కలశం ఆలయ సముదాయంలోని పరకోట నిర్మిస్తున్న 6 దేవాలయాల పైభాగంలో కూడా కలశాలు ఏర్పాటు చేస్తాం. ఆలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో రామ్ లాల్లా కూర్చుని ఉన్నారు. మొదటి అంతస్తులో రామ్ దర్బార్ ఉంది. 6 ఆలయాలలో దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. అంతేకాకుండా సత్య మందిరాలలో విగ్రహాల ప్రతిష్ఠ పూర్తయింది. మిగిలిన శేషావతార్ ఆలయం ఈ ఏడాది పూర్తవుతుందని చంపత్ రాయ్ తెలిపారు.

**రామాలయానికి బెదిరింపులు:** కాగా, అయోధ్య రామాలయానికి ఆదివారం రాత్రి బెదిరింపు మెయిల్ రావడం వల్ల కలకలం రేగింది. దీంతో అప్రమత్తమైన అధికారులు భద్రతను మరింత పెంచారు. అయితే, దీనిపై ఆలయ అధికారులు, పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధికారిక మెయిల్ ఐడీకి ఆదివారం రాత్రి బెదిరింపు మెయిల్ వచ్చినట్లు స్థానిక మీడియా తెలిపింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. ఇటీవల అయోధ్య రామాల యంలో శ్రీరామనవమి వేడుకలు గ్రాండ్‌గా జరిగాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత వచ్చిన రెండో శ్రీరామ నవమి కావడం వల్ల సంబరాలు అంబరాన్నంటాయి. రామయ్య దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై సూర్యతిలకం చూసి భక్తులు తన్మయత్వం చెందారు.




## పాకిస్థాన్‌పై బలోచ్ తిరుగుబాటుదారుల పంజా

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 15:** భద్రతా బలగాలను తీసుకెళుతున్న వాహనమే లక్ష్యంగా మంగళవారం పాకిస్థాన్‌లో దాడి జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు ముగ్గురు భద్రతాధికారులు మరణించగా మరో 18 మంది గాయపడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో వాయువ్య పాకిస్థాన్‌లో ఇద్దరు పోలియో వర్కర్లను కిడ్నాప్ చేశారు. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని మస్టంగ్ ప్రాంతంలో భద్రతా సిబ్బంది వాహనంపై తొలిసారి దాడి జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి షహిద్ రిండ్ వెల్లడించారు. దీనిలో ది బలోచిస్థాన్ కానిస్టేబుళ్ల బృందం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ బృందం కలాత్ నుంచి తిరిగివస్తుండగా వేర్పాటువాదులు గురిపెట్టినట్లు వెల్లడించారు. ఈ దాడికి ఐఇడిని వాడినట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటివరకు ఏ గ్రూప్ ఈ దాడికి బాధ్యత వహించలేదు. దాడి జరిగిన సమయంలో వాహనంలో 40 మంది పోలీసులు ఉన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని క్వెట్టాకు తరలించగా.. స్వల్పగాయాలతో బయటపడిన వారిని స్థానిక వైద్యశాలలో చేర్చారు. ఈ దాడిని పాక్ అధ్యక్షుడు జర్దారీ, ప్రధాని హెహబాజ్ షరీఫ్ ఖండించారు. ఉగ్రవాదులపై యుద్ధం ఆగదని ఈ సందర్భంగా షరీఫ్ వెల్లడించారు. గత నెలలో బలోచిస్థాన్‌లో భద్రతా దళాలను తరలిస్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలునే వేర్పాటువాదులు హైజాక్ చేశారు. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతం క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా మిలిటెంట్లు దాడికి తెగబడ్డారు. ఈ రైలు మార్గంలో 17 సొరంగాలు ఉండగా.. 8వ సొరంగం వద్ద మిలిటెంట్లు ట్రాక్‌ను పేల్చి జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఆ తర్వాత రైలును చుట్టుముట్టి భారీ స్థాయిలో కాల్పులు జరిపారు. ఈ సందర్భంగా వారు దాదాపు 182 మంది బందీలను పట్టుకోవడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కొన్ని గంటల పాటు పాక్ దళాలు శ్రమించి చివరికి రైలును స్వాధీనం చేసుకొన్నారు. పాకిస్థాన్‌లోని దాదాపు 44 శాతం భూభాగం తన సొంతమైన బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. వీటి ఆదాయం పాక్ ఖజానా నింపుతోంది. కోటిన్నర జనాభా గల ఈ పర్వత రాష్ట్రంలో మాత్రం అత్యధిక పేదరికం ఉంది. ప్రత్యేక దేశంలో ఏర్పడాలని ఇక్కడి ప్రజలు కొన్ని దశాబ్ధాలుగా పోరాడుతున్నారు.

# శిశు అక్రమరవాణా చేస్తే ఆసుపత్రుల లైసెన్స్ రద్దు

## సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** నవజాత శిశువుల అక్రమ రవాణా కేసుల విషయంలో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం కనబరుస్తున్న తీరుపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏ ఆసుపత్రిలో అయినా చిన్నారుల అక్రమ రవాణా జరిగినట్లు తేలితే వెంటనే లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సంబంధిత అధికారులతోపాటు ప్రభుత్వానికి మంగళవారం కఠిన మార్గదర్శకాలు నిర్దేశించింది. ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఓ ఆసుపత్రిలో నవజాత శిశువు అపహరణకు గురయ్యాడు. దీంతో వెంటనే ఆ చిన్నారి తల్లి దండ్రులు పోలీసులను ఆశ్రయించారు. అప్పటికే గుర్తు తెలియని వ్యక్తి ఆ చిన్నారిని విక్రయించాడు. అయితే నిందితుడిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా, అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించిన దంపతులకు నిరాశే మిగిలింది. కేసును పై విచారించిన న్యాయస్థానం నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. దీంతో తమకు న్యాయం జరగలేదని ఆరోపిస్తూ బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఈ కేసును సుప్రీంకోర్టు విచారించింది. చిన్నారుల అక్రమ రవాణా కేసులపై యూపీ ప్రభుత్వ తీరు, నిందితుడికి బెయిల్ మంజూరు చేసిన అలహాబాద్ హైకోర్టుపై సీరియస్ అయింది. అక్రమ రవాణా పెండింగ్ కేసులకు సంబంధించి విచారణ ఎలా కొనసాగుతోందో తెలియజేయాలని దేశవ్యాప్తంగా హైకోర్టులను జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. నిందితుడి బెయిల్ రద్దు చేసింది.

**విచారణ ఆరు నెలల్లోపు పూర్తి కావాలి:** ఇలాంటి కేసులకు సంబంధించిన విచారణను 6 నెలల లోపు పూర్తిచేయాలని, రోజూవారీ విచారణను కూడా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. కుమారుడిని పొందేందుకు ఆశపడిన నిందితుడు, రూ.4 లక్షలకు చిన్నారిని పొందాడని వ్యాఖ్యానించింది. ఒకవేళ నిజంగా బిడ్డ కావాలని అనుకుంటే అక్రమ రవాణా చేసేవారిని సంప్రదించాల్సింది కాదని పేర్కొంది. ఆ చిన్నారిని దొంగతనం చేసి తనకు అందించారనే విషయం నిందితుడికి బాగా తెలుసని చెప్పింది. ఇలాంటివారు సమాజానికి ముప్పు అని వ్యాఖ్యానించింది. నిందితులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని ధర్మాసనం తెలిపింది.

# 14యేళ్లుగా మోడీకోసం పాదరక్షలు వేసుకోని కశ్యప్

## అభిమానికి స్వయంగా బూట్లు ఇచ్చిన ప్రధాని మోడీ



**హర్యానా, ఏప్రిల్ 15:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హరియాణా పర్యటనలో ఆసక్తికర సన్నివేశం జరిగింది. మోదీ ప్రధాని కావాలని, ఆయన్ను కలిసిన తర్వాతే పాదరక్షలు ధరిస్తానంటూ 14ఏళ్ల క్రితం ప్రతిజ్ఞ చేసిన రామ్‌పాల్ కశ్యప్ అనే అభిమానినికలిశారు. దీంతో ఆ అభి మానికి బూట్లు గిఫ్ట్‌గా అందజేసిన ప్రధాని మోదీ వాటిని తొడుక్కొనేందుకూ సాయం చేశారు. యమునానగర్‌లో కైతాల్‌కు చెందిన రామ్‌పాల్ కశ్యప్‌ని కలిశాను. నేను ప్రధానమంత్రి అయిన తర్వాతే పాదరక్షలు ధరిస్తానని అతడు 14 ఏళ్ల క్రితం ప్రతిజ్ఞ చేశారు. ఈరోజు ఆయన వచ్చి నన్ను కలిశారు. ఇలాంటి వ్యక్తుల ఆప్యాయత, ప్రేమను అంగీకరిస్తాను. కానీ, దయచేసి సామాజిక కృషి, దేశ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టండి" అని ప్రధానమంత్రి సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో వీడియోను షేర్ చేసుకున్నారు. 14 ఏళ్లుగా తాను పాదరక్షలు లేకుండానే ఉన్నట్లు కశ్యప్ మోదీకి తెలిపారు. ఆ తర్వాత బూడిద రంగులో ఉన్న స్పోర్ట్స్ షూ ఆయనకు అందజేశారు. భవిష్య త్తులో ఇలా చేయొద్దని కశ్యప్‌కు ప్రధాని సూచించారు.

## మళ్లీ మా నాన్నే బీహార్ ముఖ్యమంత్రి: నిషాంత్‌కుమార్

**పాట్నా, ఏప్రిల్ 15:** ఈ యేడాది చివరలో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున సిఎం అభ్యర్థి ఎవరనే విషయంలో విపక్షాల వాదనలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తనయుడు నిషాంత్‌కుమార్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. ఎన్డీయే తరఫున తన తండ్రే సిఎం అభ్యర్థి అని, నితీష్ నాయకత్వంలోనే ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. పాట్నాలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమిలో నితీష్ కుమార్ నాయకత్వాన్ని కేంద్రమంత్రి అమిత్‌షా, బీహార్ బిజెపి అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి కూడా ధ్రువీకరించారని చెప్పారు. ఎన్నికల తర్వాత నితీష్‌కుమార్‌ను తప్పిస్తారంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై నిషాంత్ స్పందిస్తూ.. 'ఆయన సిఎం ఎందుకు కాకూడదు? అమిత్‌షా చెప్పారు. సామ్రాట్ చెప్పారు. దానిపై ఎలాంటి సందేహం లేదు' అని అన్నారు. నితీష్‌కుమార్ ఆరోగ్యంపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా నిషాంత్ కొట్టివేశారు.

## జెనీవాలో వేలానికి గోల్కొండ నీలివజ్రం



**జెనీవా, ఏప్రిల్ 14:** ఒకనాటి గోల్కొండ రాజ్యంలోని వజ్రాల గనుల్లో దొరికిన అరుదైన 'గోల్కొండనీలి'వజ్రం' వేలానికి రానుంది. ప్రఖ్యాత క్రిస్టీస్ సంస్థ స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో మే 14వ తేదీన ఈ వజ్రాన్ని విక్రయించనుంది. రాచ వారసత్వం, విభిన్నమైన నీలిరంగులో, 23.24 కేరట్ల పరిమాణంతో ఉండటంతో 'గోల్కొండ బ్లూ'కు మంచి ధర పలుకుతుందని క్రిస్టీస్ సంస్థ ప్రతినిధి రాహుల్ కడాకియా తెలిపారు. ప్రస్తుతం ఒక ఉంగరానికి అమర్చి ఉన్న ఈ వజ్రానికి రూ.300 కోట్ల నుంచి రూ.430 కోట్ల వరకు పలుకుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. 'గోల్కొండ బ్లూ' వజ్రం గురించి తెలిసిన చరిత్ర ప్రకారం.. మొదట్లో అది ఇండోర్ రాజు మహారాజా యశ్వంత్‌రావు హోల్కర్2 వద్ద ఉండేది. 1923 సమయంలో చేతికి ధరించే బ్రాస్‌లెట్‌లో ఈ వజ్రాన్ని పొదిగారు. తర్వాత ఇండోర్ పియర్స్‌గా పిలిచే మరో రెండు వజ్రాలతో కలిపి 'గోల్కొండ బ్లూ'ను మహారాణి ధరించే నెక్లస్‌లో అమర్చారు. ఆ కాలంలో ఇండోర్‌కు వచ్చిన ఫ్రెంచ్ చిత్రకారుడు బెర్నార్డ్ బౌటెట్ గీసిన చిత్రంలో మహారాణి ఈ నెక్లెస్‌ను ధరించి ఉండటం గమనార్హం. 1947లో నాటి ప్రఖ్యాత ఆభరణాల వ్యాపారి హ్యారీ విన్‌స్టన్ చేతికి 'గోల్కొండ బ్లూ' వజ్రం చేరింది. తర్వాత బరోడా మహారాజు దాన్నికొనుగోలు చేశారు. కొంతకాలం అనంతరం మళ్లీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి పోయింది. తాజాగా జెనీవాలోని ఫోర్ సీజన్స్ హోటల్‌లో వేలం వేయనున్నారు. సాధారణంగా స్వచ్ఛమైన నీలంరంగులో ఉండే వజ్రాలకు డిమాండ్ ఎక్కువ. ఇంతకు ముందు 14.62 కేరట్ల 'ఓపెన్‌హైమర్ బ్లూ' వజ్రం ఏకంగా రూ.495 కోట్లకు అమ్ముడవడం గమనార్హం.

# వీసాల రద్దుపై కోర్టును ఆశ్రయించిన విదేశీ విద్యార్థులు

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అమెరికా విదేశాంగ శాఖ వీసాలు రద్దు చేయటాన్ని సవాల్ చేస్తూ పలువురు విదేశీ విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేక పోతున్నామని, తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు సహా మేరీల్యాండ్, ఒహియో స్టేట్ వంటి ప్రఖ్యాత ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో విద్య అభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులు కోర్టును ఆశ్రయించిన వారిలో ఉన్నారు. హమాస్‌కు మద్దతుగా జరిగిన క్యాంపస్ ఆందోళనల్లో పాల్గొన్నారంటూ కొందరు విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ సర్కార్ రద్దు చేసింది. అయితే ఆందోళనల్లో పాల్గొనని విద్యార్థుల వీసాలు కూడా రద్దయినట్లు కళాశాలలు పేర్కొంటున్నాయి. కొందరు విద్యార్థులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినందుకు వీసా రద్దు చేసినట్లు చెప్తుండగా, మరికొందరి విషయంలో అధికారులు సరైన కారణాలు చెప్పటం లేదని బాధితులు కోర్టుకు విన్నవించారు. ఇలాంటి కారణాలతో వీసాలు రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి లేదని విద్యార్థులు వాదిస్తున్నారు. క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన విద్యార్థులతోపాటు, అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని కూడా ట్రంప్ సర్కార్ దేశంవిడిచి వెళ్లిపోవాలని హెచ్చరించింది. తరువాత పలు యూనివర్సిటీ విద్యార్థుల వీసాలను కూడా రద్దు చేసింది. చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను, హమాస్ లాంటి ఉగ్రవాద సంస్థలకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. ఇప్పుడు అన్నంత పని చేశారు.

**విద్యార్థి వీసాలు ఎలా పని చేస్తాయి?**
అమెరికాలో విద్య అభ్యసించాలంటే విదేశీ విద్యార్థులు ఎఫ్1 వీసా తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం అమెరికాలోని ఓ విద్యా సంస్థలో ప్రవేశం పొందిన తరువాత, విద్యార్థులు అమెరికా రాయబార కార్యాలయంలో లేదా విదేశాల్లోని కాన్సులేట్‌ల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అక్కడ వారిని ఇంటర్వ్యూ చేసి, అన్ని అర్హతలు ఉంటే ఎఫ్1 వీసాను జారీ చేస్తారు. అయితే ఇలా ఎఫ్1 వీసా పొందాలంటే, విద్యార్థులు తమ చదువుకయ్యే ఆర్థిక వనరులు తమ దగ్గర ఉన్నాయని నిరూపించుకోవాలి. అలాగే వాళ్ల అకడమిక్స్ చాలా బాగుండాలి. ఈ ఎంట్రీ వీసాలను స్టేట్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తూ ఉంటుంది. ఎప్పుడైతే విదేశీ విద్యార్థులు అమెరికాలో అడుగుపెడతారో, అప్పటి నుంచి వారి కార్యకలాపాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్‌సెక్యూరిటీ ఆధ్వర్యంలో పనిచేసే స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ పర్యవేక్షిస్తుంది. అయితే ఇటీవలి కాలంలో, ఈ హోంల్యాండ్ సెక్యూరిటీ తన డేటా బేస్ నుంచి పలువురు విదేశీ విద్యార్థుల చట్టపరమైన నివాస స్థితిని తొలగించింది. దీనితో ఆ విద్యార్థులు అమెరికాలో చదువుకోవడానికి వీలులేకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. అందుకే ఇప్పుడు ఆ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.



## తమిళనాడు స్వయంప్రతిపత్తిపై ప్రత్యేక కమిటీ



**చెన్నై ఏప్రిల్ 15:** గవర్నర్ ఆర్ఎన్ రవితో విభేదాలు కొనసాగుతున్న నేప థ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమిళనాడు స్వయం ప్రతిపత్తి కోసం చర్యలను సిఫార్సు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈమేరకు సీఎం స్టాలిన్ అసెంబ్లీలో ప్రక టన చేశారు. రాష్ట్ర హక్కులను కేంద్రం క్రమంగా లాక్కుంటోందని ఆరోపించారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ రాష్ట్ర స్వయంప్రతిపత్తిని నిర్ధారిస్తుంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాన్ని వివరంగా పరిశీలిస్తుంది. జనవరి 2026లో తన మధ్యంతర నివేదికను సమర్పిస్తుంది. ఈ కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి అశోక్ వర్ధన్ శెట్టి, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఎం. నాగనాథన్ సభ్యులుగా ఉంటారు. సిఫార్సులతో కూడిన తుది నివే దికను ఈ కమిటీ రెండేళ్లలో సమర్పించనున్నట్లు స్టాలిన్ తెలిపారు.

## మహా భూమి ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రణవ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాత వార్త :**
రియల్ ఎస్టేట్ రంగంలో మరో ముందడుగు వేస్తున్న మహా ఎంటర్టైన్మెంట్ వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వీ. ప్రణవ్ గోపాల్ చేతులు మీదుగా ఆయన నివాసంలో మహా భూమి ఉత్సవ్ 2025 పోస్టర్ ను ఆవిష్కరించారు. మహా ఎంటర్టైన్మెంట్ వారి ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖ జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, ఫైనాన్షియల్ క్యాపిటల్ గా పేరు గాంచిన విశాఖ జిల్లాలో భూమి ధర రాబోయే రోజుల్లో మరింత పెరుగుతుందని అన్నారు. జిల్లా వాసులకు తక్కువ ధరకు భూమిని కొనుగోలు చేసే అవకాశం మహా భూమి ఉత్సవ్ 2025 ఈవెంట్ ఆర్గనైజర్స్ కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఆకట్టుకున్న గీతం విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

**విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాత వార్త :**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి గత ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులకు నూతనంగా ప్రారంభించిన "టెక్నాలజి ఎక్స్‌ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ (టెప్)" కోర్సులో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమలోని వినూత్న ఆలోచనలను ఆకర్షణీయమైన ఉత్పత్తుల రూపంలోకి మార్చి మంగళవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అబ్బురపరిచింది. విద్యార్థులు అధునాతన ఉపకరణాలతో పాటు 3డి ప్రింటింగ్, డ్రిల్లింగ్, కటింగ్, గ్రైండింగ్ పద్ధతులు ఉపయోగించి ఇనుము, ప్లాస్టిక్‌లు మరియు చెక్కతో సాంకేతిక ఉత్పత్తులను రూపొందించి యువ ఆలోచనలను చాటిచెప్పారు. గీతం ఇంజనీరింగ్ విద్యార్థులు దాదాపు 160 మంది బృందాలుగా ఏర్పడి దాదాపు 50 కి పైగా సాంకేతిక ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. అగ్ని ప్రమాదాలలో రక్షించే రోబోట్, అందులకు మార్గం చూపించే పరికరాలు, దివ్యాంగులకు ఉపకరించే అధునాతన వీల్‌చైర్, ఆకర్శణీయ వ్యవసాయ ఉపకరణాలు, పనిముట్లు, తీర ప్రాంతాల పరిశుభ్రతకు ఉపయోగించే యంత్రాలు, వరదముప్పును గుర్తించే వంతెనలు పరికరాలు, స్మార్ట్ పార్కింగ్, సౌర యంత్రాలను శుభ్రపరిచే సామగ్రి, చేతి సంజ్ఞనల ఆధారంగా పనిచేసే రోబోట్‌లు, వైద్య రంగంలో ఉపయోగపడే రోబో చేతి నమోనా, నదులలో వ్యర్థాలను శుభ్రపరిచే యంత్రాలను ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు తమ కోర్సులో అభ్యసించిన అంశాల ఆధారంగా సెన్సార్‌లు, మోటార్‌లు, మైక్రో కంట్రోలర్‌లను తప్పనిసరిగా ఉపయోగిస్తూ అవసరమైన చోట 3డి ప్రింటింగ్ ద్వారా తమ సాంకేతిక నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. అత్యుత్తమ నమూనాలను ఎంపిక చేసి నగదు బహుమతి మరియు సర్టిఫికేట్‌లు అందజేశారు. గీతం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా ఈ వైజ్ఞానక ప్రదర్శనకు హాజరై విద్యార్థులను అభినందించారు. గీతం ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, గీతం మెకానికల్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి, నగరంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### వైకుంఠ గిరి ధర్మకర్త సముద్రారెడ్డికి డాక్టరేట్

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాత వార్త : వైకుంఠగిరి ధర్మకర్త కర్రి సముద్రారెడ్డికి కేం బ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసారు. ప్రతి సంవత్సరం భారతదేశంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచి విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు ఇచ్చే గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ఆధ్యాత్మిక రంగంలో కాశీపట్నంలో వైకుంటగిరి అనంత వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించిన కర్రీ సముద్రా రెడ్డికి మంగళవారం ఢిల్లీ సూరజ్ కుండ్ లో ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గాన హై కమిషనర్ లూయిస్ ఓబంగ్ మరియు పాలస్తీనా ఎంబసీ కౌన్సిలర్ బాసమ్ హెల్లిస్ మరియు బాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ మాట్లాడుతూ ఇలాంటి విశిష్ట అవార్డులు ఇవ్వడం భవిష్యత్తు తరాలకి మరింత స్ఫూర్తినిస్తుందని ఆయా రంగాలలో ఈ దేశానికి సేవలందించడం హర్షణీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తోడ్పడాలని విద్య వైజ్ఞానిక పారిశ్రామిక రంగాలలో యువతని అభివృద్ధి చేసేందుకు వీరందరూ తోడ్పడాలని అన్నారు. ముఖ్యంగా సుమారు నాలుగువేల అడుగుల ఎత్తున కొండపైన వైకుంటగిరి లాంటి పెద్ద క్షేత్రాన్ని నిర్మించడం, ఈ దేశంలో ఎన్నో ఆధ్యాత్మిక సంస్థలకి ఒక దారి చూపడం అవుతుందని వక్తలు కొనియాడారు. అంతేకాకుండా చాలా క్లిష్టమైన అరణ్య ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కూడా లేని ప్రాంతాలలో సుమారు 18 కిలోమీటర్లు ఘాట్రోడ్డు నిర్మాణం చేపట్టడం చాలా సాహసోపేతమైన పని అని, ఇంత మంచి ప్రజా ప్రయోజన కార్యక్రమం చేసినటువంటి కర్రి సముద్రారెడ్డి కి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందించడం ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఇచ్చిన పురస్కారంగా భావించాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉండే గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ యు.ఎన్. మాలిక్ తో పాటు కొంతమంది ఐఏఎస్ లు, పలు యూనివర్సిటీకి సంబంధించిన సీఈవోలు, వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మే 8న విశాఖలో
# తలసేమియా రన్

(7వ పేజీ నుంచి తరువాయి)

ఆర్.కె.బీచ్‌లో రన్ జరుగుతుంది. ఎన్టీఆర్ ట్రస్టీ ముఖ్యమంత్రి సతీమణి, నారా భువనేశ్వరి స్వయంగా ఈ ఈవెంట్ లో పాల్గొంటుండడం విశేషం. అన్ని వయసుల వారికి ఈవెంట్ లో అవకాశం తెరిచి ఉంటుంది. పాల్గొనేవారు వారి ఫిట్‌నెస్ స్థాయిల ఆధారంగా 10%ఖ, 5ఖ% లేదా 3%ఖ% రన్ కేటగిరీల కోసం పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఈ సంవత్సరం తలసేమియా ఈవెంట్ ప్రపంచ సందేశాన్ని స్వీకరించింది. "సంఘాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం." కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కలిసి అవగాహన కల్పించడం, రోగులకు మద్దతు ఇవ్వడం మరియు స్వచ్ఛంద రక్తదానాలను ప్రోత్సహించడం ద్వారా నిజమైన ప్రభావాన్ని సృష్టించాలన్నదే లక్ష్యం. రిజిస్ట్రేషన్‌లు ఇప్పుడు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ తలసేమియారన్ డాట్ కామ్ లో చేసుకోవచ్చు. లేదా నగరం అంతటా అధికారిక పోస్టర్‌లు మరియు ప్రమోషన్‌లలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోగికి, ప్రతి కుటుంబానికి మరియు ఆరోగ్యకరమైన రేపటి కోసం మనం ఏకం చేద్దాం... పరిగెడదాం... మార్పు తెద్దాం. లక్ష్యం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అధికారులు చెబుతున్నారు. ఇతర వివరాలకు 91-9652974235/9100433499 నెంబర్ల కు సంప్రదించాలని కోరారు.

## చందనోత్సవానికి
## పటిష్టమైన ఏర్పాట్లు

(7వ పేజీ నుంచి తరువాయి)

జిల్లా కలెక్టర్ సంప్రదించి, దర్శన సమయాన్ని సూచిస్తూ కార్య నిర్వహణ అధికారి టిక్కెట్లను జారీ చేయాలని తెలిపారు. నకిలీ టికెట్లు నివారించడానికి బార్కోడ్/హెరీలోగ్రామ్తో మొత్తం 3 గంటల వ్యవధికి మించకుండా రెండు స్లాట్లను మాత్రమే కేటాయించాలన్నారు. పీఠాధిపతులు, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు ఆయా క్యాడర్లు చెందిన వీఐపీలు మాత్రమే గర్భాలయంలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారని, ఆరుగురు కుటుంబ సభ్యులు మించకూడదని తెలిపారు. అటువంటి ప్రోటోకాల్ వీఐపీ దర్శనాలను ఉదయం ఆరు గంటలకు ముందు, సాయంత్రం 6:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల మధ్య అనుమతించాలని పేర్కొన్నారు. అటువంటి ప్రోటోకాల్ వీఐపీల జాబితాను జిల్లా కలెక్టర్ సంప్రదించిన తర్వాత కార్య నిర్వహణ అధికారి ఖరారు చేస్తారని తెలిపారు. అంతరాలయంకు దారితీసే భోగమండపంలోని గేట్లు మిగిలిన సమయంలో లాక్ చేస్తారని, దేవాలయ అవసరాల కోసం తప్ప వాటిని తెరవకూడదని పేర్కొన్నారు. ఆలయంలోకి ఎటువంటి అడ్డంకులు లేకుండా సౌకర్యవంతమైన ప్రవేశం ఉండేలా దేవస్థానం ఈవో చూసుకోవాలని, ఆలయ ఆచారం, పురాతన సంప్రదాయం ప్రకారం సకాలంలో 'తొలి పూజ' నిర్వహించాలన్నారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన మంత్రి, ప్రముఖులను ఆలయంలోకి సజావుగా ప్రవేశం ఉండేలా చూసుకోవాలని, స్వామివారికి పట్టువస్త్రాలను సకాలంలో సమర్పించాలన్నారు. పట్టువస్త్రాలను సమర్పించే ఖచ్చితమైన సమయాన్ని కార్యనిర్వాహక అధికారి ముందుగానే నిర్ధారించుకోవాలి, ఆ షెడ్యూల్ ప్రకారం పూర్తయ్యేలా చూసుకోవాలని తెలిపారు. స్లాట్ల ప్రకారం దర్శనాలను అనుమతించాలని సింహాచలం ఈవో, ఛైర్మన్, ప్రధాన ఉత్సవ అధికారికి, విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ కి, రాజమహేంద్రవరంలోని ఎండోమెంట్స్ విభాగం ప్రాంతీయ జాయింట్ కమిషనర్, విశాఖపట్నం ఎండోమెంట్స్ విభాగం డిప్యూటీ కమిషనరు తెలియజేశారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు

(7వ పేజీ నుంచి తరువాయి)

అమ్మవారి చిత్ర పటాన్ని ,ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ అమ్మవారి దయతో ఎటువంటి విపత్తులు, చెడు సంఘటనలు జరగకుండా ,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పట్ల స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణ బాబు కి ఆలయ ఈవో మరియు సిబ్బందిని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# విమానాల పునరుద్ధరణ,
## మౌలిక సదుపాయాలు కల్పించండి

(7వ పేజీ నుంచి తరువాయి)

మొదలైన వాటికి ఆకాసా ఎయిర్ నుండి అనేక విమాన కనెక్షన్లను కోల్పోయామన్నారు. సముద్ర ఆహారాన్ని రవాణా చేసే ప్రత్యేక కార్గో విమానం కూడా ఇందులో ఉందని, మలేషియా, కొలంబో మరియు దుబాయ్‌లకు అంతర్జాతీయ కనెక్షన్ల విమానాలను కూడా ఉపసంహరించుకున్నారని తెలిపారు. భువనేశ్వర్, కోల్‌కతా, కోయంబత్తూర్ మరియు ఇతర నగరాలకు ప్రత్యక్ష విమానాలు అవసరం మరియు విశాఖపట్నం నుండి విజయవాడకు నడిచే విమానాలకు అనుకూలమైన సమయం నిర్ణయించబడిందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని పైడిభీమవరం మరియు అనకాపల్లి జిల్లాలోని పరవాడ ఫార్మా సిటీలో ఉన్న ఔషధ మరియు ఇతర పరిశ్రమలకు ఇది చాలా అవసరం కాబట్టి ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక కార్గో విమానాలను నడపాలని కోరారు. ఏపీ విమానాశ్రయాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు అధిక విలువ కలిగిన పాడైపోయే ఉద్యానవన ఉత్పత్తులతో సహ ఎయిర్ కార్గో కోసం వేర్ హౌసింగ్ పై దృష్టి సారించాలని అన్నారు. ఎయిర్ కార్గో పరిశ్రమకు పెద్ద ప్రోత్సాహాన్ని ఇచ్చే చర్యలో, ప్రభుత్వం... 2025 కేంద్ర బడ్జెట్‌లో ఎయిర్ కార్గోను నిర్వహించడానికి మౌలిక సదుపాయాలు మరియు వేర్ హౌసింగ్ సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదించిందని అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి మాట్లాడుతూ, "మా ప్రభుత్వం మౌలిక సదుపాయాల అప్‌గ్రేడ్‌ను సులభతరం చేస్తుంది మరియు అధిక విలువ కలిగిన పాడైపోయే ఉద్యానవన ఉత్పత్తులను కలిగి ఉన్న ఎయిర్ కార్గోకు వసతి కల్పిస్తుందని చెప్పారని తెలిపారు. గత నెల 6 న ఆర్థిక మంత్రితో జరిగిన బడ్జెట్ తర్వాత సంభాషణ సందర్భంగా, పాడైపోయే ఫార్మా మరియు సముద్ర ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడానికి ఏపీటీఏ ఏపీలోని అన్ని విమానాశ్రయాలలో మల్టీ టెంప్ ఎయిర్ కార్గో సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని వ్యక్తం చేసిందని, తగిన చర్యను ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ అవసరాల వివరాలను తనకు తెలియజేయమని కోరుతూ మంత్రి స్పందించారని తెలిపారు. అందువల్ల, విజయవాడ, రాజమండ్రి మరియు తిరుపతి విమానాశ్రయాలకు మౌలిక సదుపాయాల అప్‌గ్రేడ్ మరియు అధిక విలువ కలిగిన పాడైపోయే ఉద్యానవన ఉత్పత్తులను కలిగి ఉన్న ఎయిర్ కార్గో కోసం గిడ్డంగులను సులభతరం చేయడానికి డీపీఆర్ (రాబోయే దశాబ్దాలలో ఆంధ్రప్రదేశ్ సంభావ్య వృద్ధిని దృష్టిలో ఉంచుకుని) పంపమని అభ్యర్థించబడిందని అన్నారు. అలాగే విశాఖ, విజయవాడ, రాజమండ్రి మరియు తిరుపతి విమానాశ్రయాలలో ప్రయాణీకుల కోసం ఉడాన్ యాత్రి కేఫ్‌ను ప్రారంభించడాన్ని పరిగణించాలని కోరారు. ఇది బడ్జెట్ స్పృహ ఉన్న ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి రూపొందించబడిందని, ఇది చెన్నై విమానాశ్రయానికి అనుగుణంగా కేవలం రూ.20/- నుండి ప్రారంభమయ్యే సరసమైన మరియు రుచికరమైన భోజన ఎంపికలను అందిస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో బహుళ-ఉష్ణోగ్రత ఎయిర్ కార్గో సౌకర్యాలతో కూడిన ఒక్క విమానాశ్రయం కూడా లేదని, దీని ఫలితంగా పాడైపోయే ఉద్యానవన ఉత్పత్తులు, ఫార్మా ఉత్పత్తిదారులు, సముద్ర ఆహారం మరియు వస్త్రాలు ఎగుమతులను ప్రోత్సహించడానికి అటువంటి వస్తువులను రోడ్డు ద్వారా ఆంధ్రప్రదేశ్ వెలుపల ఉన్న ఇతర విమానాశ్రయాలకు రవాణా చేస్తున్నారని అన్నారు. ఉడాన్ పథకంలో భాగంగా, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ మరియు తిరుపతి విమానాశ్రయాలను కార్గో హబ్‌లతో (బెంగళూరు, ముంబై, ఢిల్లీ) మరియు అంతర్జాతీయ కనెక్టివిటీతో (దుబాయ్, సింగపూర్, ఆమ్‌స్టర్‌డామ్ & లండన్ మొదలైనవి) అనుసంధానించే ఉడాన్ కార్గో విమానాలను నడపడాన్ని పరిగణించమని కోరారు. టైర్ 2 నగరాల నుండి ఈ ఉడాన్ కార్గోను మెట్రో కార్గో విమానాశ్రయాల (ఢిల్లీ, ముంబై, చెన్నై మరియు బెంగళూరు) నుండి 5% సర్‌ఛార్జ్ విధించడం ద్వారా మరియు సబ్సిడీ టైర్ 2 గమ్యస్థానాలకు ఉపయోగించడం ద్వారా క్రాస్ సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. అలాగే విమానాలకు %వీ=ఉ% మరియు సిమ్యులేటర్ పైలట్ మరియు సిబ్బంది శిక్షణ మౌలిక సదుపాయాలను బోధించడానికి ఏవియేషన్ విశ్వవిద్యాలయం భోగాపురం సమీపంలో పనిచేయడం ప్రారంభించడాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. స్థిరమైన ఏవియేషన్ ఇంధనం (ఎస్.ఏ.ఎఫ్.) అనేది విమానాలకు శక్తినిచ్చే జీవ ఇంధనం, ఇది సాంప్రదాయ జెట్ ఇంధనానికి పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాన్ని అందిస్తుందని, వ్యవసాయ వ్యర్థాలు మరియు పునర్వినియోగించబడిన కార్బన్ వనరులు వంటి స్థిరమైన ఫీడ్‌స్టాక్‌ల నుండి ఎస్.ఏ.ఎఫ్ ఉత్పత్తి చేయబడుతుందని అన్నారు. ఫలితంగా సాంప్రదాయ జెట్ ఇంధనంతో పోలిస్తే కార్బన్ ఉద్గారాలలో గణనీయమైన తగ్గుదల ఉంటుంది. ఇది "డ్రాప్-ఇన్" ఇంధనం, అంటే దీనిని ఇప్పటికే ఉన్న జెట్ ఇంధనంతో కలపవచ్చు మరియు మార్పులు లేకుండా ప్రస్తుత విమానాలు మరియు మౌలిక సదుపాయాలలో ఉపయోగించవచ్చని అన్నారు.

భోగాపురం విమానాశ్రయం కార్యకలాపాలలోకి రాకపోకలు సజావుగా సాగేలా విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళంలోని కోస్టల్ కారిడార్ రోడ్డు, 12 ఫ్లైఓవర్లు మరియు మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తయ్యేలా చూడాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ నుండి మరియు ఉత్తర తీరప్రాంత ఆంధ్ర ప్రాంతం నుండి పౌర విమానయాన మంత్రిని కలిగి ఉండటం మాకు గర్వకారణమని, గౌరవ మంత్రి ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చినందున మరియు రాష్ట్ర అవసరాలను అర్థం చేసుకున్నందున ఈ అభ్యర్థనలను పరిశీలిస్తారని ఆశిస్తున్నామన్నారు.

## ఆంధ్రా టూ ఆంధ్రా.. వయా తెలంగాణ

(7వ పేజీ నుంచి తరువాయి)

మధ్యాహ్నం ఒంటిగంట అయింది. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తో పాటు ఈరోజు ముఖ్యమంత్రి ని కలవాల్సిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా ఈ విధంగానే విజయవాడ చేరుకున్నారు. విశాఖ, విజయవాడ మధ్య ఉదయం వేళలో నడిచే రెండు విమానాలు రద్దు చేయడం వల్ల ఈ దుస్థితి నెలకొంది. పైగా మంగళవారం కావడంతో వందే భారత్ ట్రైన్ కూడా లేకపోవడంతో విమాన ప్రయాణీకుల కష్టాలు రెట్టింపు అయ్యాయి.

## ఆలోచింపజేసిన
# 27వ మైలురాయి నాటిక

(7వ పేజీ నుంచి తరువాయి)

వలస రాజ్ (కోస్టల్ కార్పొరేషన్), కళాభారతి అధ్యక్షులు మంతెన సత్యనారాయణ రాజు, కార్యదర్శి శ్రీరామదాసు డాక్టర్ రాంబాబు,, కోశాధికారి పైడా కృష్ణ ప్రసాద్ జ్యోతి ప్రకాశం చేసి శుభారంభం చేశారు. మొదటి నాటిక : నిజం గెలుస్తుందని నిజమే కానీ గెలిచేదంతా నిజం కాదు. న్యాయవాదులు న్యాయం కోసం అన్న సంగతి మరిచిపోయి చాలా కాలమైంది. ఇప్పుడున్న వారిలో చాలామంది క్లైంట్ వాదులే. పేరుకు మాత్రమే న్యాయవాదులు. వాస్తవంగా న్యాయవాదులు తమ దగ్గరకు వచ్చే అడ్డమైన కేసు వాదించకూడదు. కానీ అలా జరగడం లేదు . లాయరు రంగనాధాన్ని ఎవరో కత్తితో గాయపరిచారు. ఎవరు గాయపరిచారో ఎందుకు గాయపరిచారో తెలియదు. పోలీస్ స్టేషన్లో కేసు రిజిస్టర్ చేసి దర్యాప్ చేస్తూ ఉంటారు. ఇలోగా ఇంట్లో లాయర్ రంగనాథం కూతురు ధరణికి చెయ్యని నేరంపై ఒక మర్డర్ కేసులో పోలీసులు అరెస్టు చేస్తారు. దాంతో లాయర్ రంగనాధానికి మతిపోతుంది. నానాఆవస్తలు పడుతూ ఉంటాడు. ఒకరోజు రంగనాథం ఆఫీసుకి ఇద్దరు వ్యక్తులు వస్తారు అప్పుడు తెలుస్తుంది తాను గతంలో చేపట్టిన ఒక దుర్మార్గ కేసువల్ల ఆ కుటుంబానికి ఎంత నష్టం జరిగిందో. అది తెలుసుకొని దానివల్ల నష్టపోయిన వాళ్ళు కక్షతో ఇదంతా చేస్తున్నారని తెలుసుకుంటాడు. లాయర్ అనేవాడు తన దగ్గరకు వచ్చే అడ్డమైన కేసులు చేయకూడదని నిర్ణయించుకుంటాడు. సమాజానికి కీడు కలిగించే కేసులు ఇకపై చేయనని ప్రమాణం చేస్తాడు. ఇది లాయర్ లందరికీ కూడా కనువిప్పు కరలిగేటట్టుగా మంచి సందేశాత్మకమైనటువంటి నాటిక "27వ మైలు రాయి". మొదటి నాటిక 27వ మైలురాయికి రచయితకు, దర్శకకు 16 వేల రూపాయలు ప్రదర్శన పారితోషకం, సర్టిఫికెట్లు ముఖ్య అతిథులు ఇచ్చారు. కాగా రెండవ నాటిక "చిగురు మేఘం". అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారు. మెడిసిన్ చదువు పూర్తి అయిన తర్వాత విద్యార్థి చేత ప్రతిజ్ఞ చేయిస్తారు నేనీ వృత్తిని మనస్సు తో మానవత్వతతో సామాన్య రోగుల పట్ల వారి హక్కుల పట్ల గౌరవంతో వ్యవహరిస్తానని. ఈ నేపథ్యంలో నడుస్తుండగా కదా ఒక సామాన్య రైతు పొలం అమ్మి కొడుకుని డాక్టర్ చదివిస్తాడు. ఆ కొడుకు తన సహచరి అయిన డాక్టర్నీ పెళ్లి చేసుకుని తనుచెప్పినదే వేదంగా అందరిని మర్చిపోయి హాస్పటల్ ఎదుగుదలకు కృషి చేస్తాడు. 10 సంవత్సరాల తర్వాత డాక్టర్ కొడుకును చూడటానికి వచ్చిన పల్లెటూరు తల్లిదండ్రులు కొడుకు కోసం చేయించిన బంగారు గొలుసు అతని వడలు వేసి ఆనందపడతారు. అప్పుడు కొడుక్కి కోడలికి జరిగిన సంఘర్షణలో రోగగ్రస్తురాలు పల్లెటూరి తల్లి కొడుకు చేతిలో మరణిస్తుంది . సరైన వైద్యం లేక తన తల్లి మరణించింది తెలుసుకొని డాక్టరు పరివర్తన చెంది గ్రామాల్లో వైద్యులు లేక ఎందరు మరణిస్తున్నారో అని కార్పొరేట్ హాస్పిటల్ ని భార్యని సంపదను వదిలేసి గ్రామీణ బీద ప్రజలకు వైద్యం చేయటానికి తన ఊరు వెళ్ళటానికి సిద్ధపడతాడు. వైద్యులు గ్రామంలో వైద్యం చేయాలన్న ప్రభుత్వ మరియు ప్రజల ఆశలను చిగురింపజేసేయండి. ఈ చిగురు మేఘం డాక్టర్ చదివి ప్రమాణ స్వీకారం చేసినట్టుగా ప్రజలకు సేవ చేయాల్సిన వైద్యం నిర్మలమైన ఉన్నతమైన వైద్య వృత్తిని పక్కదారి పడుతూ ఆదాయం కోసమే చేస్తున్న వైద్యులందరికీ ఒక కనువిప్పుగా ఈ చక్కటి చిగురు మేఘం కార్యక్రమం నాటకం అందరూ జీవించి నటించి హాలు నిండుగా ఉన్న జనాలతో హర్షద్వారాల అందుకొని చాలా మంచి సందేశం ఇచ్చారని మెప్పులు పొందారు. అధ్యక్షలు మాట్లాడుతూ ప్రేక్షకుల కోసం చేస్తున్న ఈ కార్యక్రమాలు ప్రేక్షక మహాశయులకు ఆదరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈరోజు కూడా ఆఖర్ని తీసిన లాటరీలో ఒకటి,రెండు,మూడు బహుమతులు గెలుచుకున్న శ్రోతలకి అభినందనలు తెలియజేస్తూ ఈ విరాళం ఇచ్చిన సీఎంఆర్ అధినేత మా ఊరి వెంకటరమణ కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యదర్శి 'శ్రీరామ దాసు, డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ రేపు అనగా బుధవారం ఆఖరి రోజు ఒక నాటికే ఉంటుందని అది 6:15 నిమిషాలకే ప్రారంభం అవుతుందని, బహుమతులు 8 గంటలకే ఇవ్వడం కోసం ఒకే నాటిక ఏర్పాటు చేయడం జరిగిందని ప్రేక్షకులు గమనించి త్వరగా రావాలని కోరారు. ప్రైజెస్ డిస్ట్రిబ్యూషన్ అయిపోయిన తర్వాత వచ్చిన ప్రేక్షకులందరికీ శ్రీ శరణ్య వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రసాదాలు భోజన రూపంగా అందజేస్తారని తెలియజేశారు. డా .కేజీ వేణు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు . కమిటీ సభ్యులందరూ ఏంతో నిబద్ధతతో పాల్గొని సహకరించినందుకు అధ్యక్ష కార్యదర్శులు ,కోశాధికారి అభినందించారు.

## పోలమాంబ అమ్మవారి భక్తులకు
# ఉచిత ప్రసాదం పంపిణీ



(7వ పేజీ నుంచి తరువాయి)

ఎం వి ప్రణవ్ గోపాల్, టీడీపీ యువ నాయకుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర తదితరులు ప్రారంభించారు. పెద్ద ఎత్తున అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులకు చక్రపొంగలి, పులిహోర వంటివి అందించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 8 వేల మందికి పైగా భక్తులకు ఈ ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు. భక్తులకు పోలమాంబ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఇరువురు ఆకాంక్షించారు. ఎం వి ప్రణవ్ గోపాల్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు వినయ్, రతన్ కాంత్, విజయ్ కుమార్, హరీష్ కుమార్, అభి, ప్రదీప్, సంతోష్, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 51వ వార్డులో జోనల్ కమీషనర్ పర్యటన

### వార్డులో సమస్యలు పరిష్కారించాలని జోనల్ కమీషనర్ ను కోరిన కూటమి నేతలు

మాధవధార :ఏప్రిల్ 15 ప్రభాతవార్త



జీవీఎంసీ 51వ వార్డులో జోన్ -5 జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము మంగళవారం అధికారులతో కలిసి పర్యటించారు.ఆయనకు 51వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల కీర్తి,బీజేపీ అధ్యక్షులు లోహిత్ రావు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వార్డులో గల గాంధీనగర్, మహత్ కాలనీ,భీమనగర్ లలో పర్యటన చేశారు.పై ప్రాంతాలు చాలా వరకు కొండవాలు ప్రాంతం కూడుకొని ఉందని,ఆ ప్రాంతాలలో నెలకొన్న డ్రైనేజ్ సమస్య,మెట్లు సమస్య,మంచినీటి సమస్య,వీధిలైట్ల సమస్యలను జోనల్ కమీషనర్ దృష్టికి కీర్తి తీసుకెళ్లారు.డ్రైనేజ్ వ్యవస్థ సరి చేయాలనీ,నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని,కొండ ప్రాంతంలో కొన్ని చోట్ల నూతన మెట్లు నిర్మాణం చెప్పట్టాలని,మరి కొన్ని చోట్ల మరమ్మతులు చేయాలనీ కోరారు.ఇంటింటికి వస్తున్న మంచి నీరు వేసవి దృశ్యా సరిపోవడంలేదని,మంచి నీరు ఇచ్చే సమయం పెంచాలని కోరారు.కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగక ఇబ్బందులు ఎదుర్కుంటున్నట్లు ఆయనకు వివరించారు.పై సమస్యలపై ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమీషనర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు మూల అప్పారావు,షణ్ముఖ రావు,వార్డు జనసేన అధ్యక్షులు గుడివాడ అప్పారావు,బీజేపీ యువ మోర్చా నాయకులు సంపతి రావు దిలీప్ రాజు,టీడీపీ మహిళా నాయకురాలు బొడ్డేపల్లి లలిత,రాజు,సాగర్,కూటమి నేతలు పాల్గొన్నారు.


## తల్లులకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరం



**ఆనందపురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**
పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లులకు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం అని భీమిలి ఐసిడిఎస్ పీవో ఎం.శ్రీదేవి చెప్పారు. మండలంలోని బొడ్డపాలెం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషకాహార పక్షోత్సవం కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో శ్రీదేవి మాట్లాడుతూ గర్భస్థ శిశువు నుంచి రెండేళ్ల వరకు పిల్లల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఊబకాయం తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకునేటట్టు పిల్లలకు తర్ఫీదు ఇవ్వాలన్నారు. కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం అమలు చేయడం ద్వారా ఇవి సాధ్యమవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా తల్లులకు వ్యక్తిగత శుభ్రత, చేతులు శుభ్రత పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పీవీ రత్నం, కార్యకర్త రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం.
## -జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి.

**విశాఖపట్నం, ఏప్రిల్ 15 : ప్రభాతవార్త**
విశాఖ జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 16 బుధవారం ఉదయం 10.30 గంటలకు జెడ్పీ చైర్ పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగనున్నదని జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి తెలిపారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, విశాఖపట్నం సమావేశ మందిరం నందు నిర్వహించు జెడ్పీ సర్వసభ్య సమావేశానికి సభ్యులు, అహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సి.ఈ.ఓ. కోరారు.



## మహా భూమి ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రణవ్

తరువాయి 6లో..

## మే 8న విశాఖలో తలసేమియా రన్

### పాల్గొననున్న ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి



విశాఖపట్నం, ఏప్రిల్ 15, (ప్రభాత వార్త : ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా రన్ 2025-ఎ మూవ్‌మెంట్ ఫర్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ కోసం వైజాగ్ సిద్ధమౌతోంది. 2025-జెనెటిక్ బ్లడ్ డిజార్డర్ అయిన తలసేమియా గురించి అవగాహన పెంచడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ "తలసేమియా రన్-వైజాగ్"-ఒక శక్తివంతమైన కమ్యూనిటీ ఈవెంట్‌ను గర్వంగా ప్రకటిస్తుండగా, డెస్టినీ నగరం లక్ష్యంతో నడిచే రన్నర్ల సముద్రాన్ని చూసేందుకు సిద్ధంగా ఉంది. మే 8న సాయంత్రం 6:00 గంటలకు శక్తివంతమైన

తరువాయి 6లో..



సింహాచలం, ఏప్రిల్ 15, (ప్రభాత వార్త : దేశంలోనే ప్రాముఖ్యతమైన ఆలయాల్లో ఒకటైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి చందనోత్సవం ఈ నెల 30న తేదీన జరుగనున్న నేపథ్యంలో దేవాలయ శాఖ పగడ్బందీ ఏర్పాట్లు చేస్తుంది. సంబంధిత ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని వివిధ విభాగాల అధికారులకు దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఈసారి కొన్ని మార్గదర్శకాలు.. రూపొందించి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉండాలని దేవాదాయ శాఖ కసరత్తు చేస్తోంది. సింహాచలం చందనోత్సవానికి ప్రోటోకాల్ వీఐపీ టిక్కెట్ల సంఖ్య 2500కి మాత్రమే పరిమితం చేయడం విశేషం. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్, ఐపీఎస్, జ్యుడీషియల్ అధికారులు, ఇతర సీనియర్ అధికారులు, వారి కుటుంబ సభ్యులకు (6 మంది కుటుంబ సభ్యులకు మించకుండా) సూచించిన సమయ స్లాట్లతో ఇవ్వాలని తెలిపారు.

తరువాయి 6లో..

## చందనోత్సవానికి పటిష్టమైన ఏర్పాట్లు

- 2500 ప్రోటోకాల్ వీఐపీ టిక్కెట్లు
- ఆరుగురికి మించని వీఐపీలు, వారి కుటుంబ సభ్యులు
- సూచించిన సమయాల్లో స్లాట్ ప్రకారం దర్శనాలు
- దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్



## పోలమాంబ అమ్మవారి భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ



విశాఖపట్నం, ఏప్రిల్ 15, (ప్రభాత వార్త : శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం లో భాగంగా ఎం వి ప్రణవ్ గోపాల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదం భారీ ఎత్తున పంపిణీ చేశారు. ఆలయం సమీపంలో మంగళవారం ఉదయం ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వి ఎం ఆర్ డి ఎ చైర్మన్

తరువాయి 6లో..

## విమానాల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలు కల్పించండి

### కేంద్ర పౌర విమానయాన మంత్రి కి లేఖ

విశాఖపట్నం, ఏప్రిల్ 15, (ప్రభాత వార్త : విమానాల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలు కల్పన అప్‌గ్రేడ్ మరియు ఎయిర్ కార్గో కోసం గిడ్డంగులను ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాలలో అధిక విలువ కలిగిన పాడైపోయే ఉద్యానవన ఉత్పత్తులతో సహా, ఉడాన్ యాత్రి కేఫ్ %ఽ% ఉడాన్ కార్గో విమానయానాన్ని ప్రవేశపెట్టడం వంటి వాటిపై జోక్యం చేసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ కె. కుమారరాజా, ఓ. నరేష్, డీ.ఎస్. వర్మ ఈ మేరకు కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ కు లేఖ పంపినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైనమిక్ నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వృద్ధి ప్రణాళికలు , భారీ పెట్టుబడులపై మేము ప్రేరణ పొందామని, ఆశావాదంతో ఉన్నామన్నారు. విశాఖపట్నం 43.5 బిలియన్ల జీడీపీతో భారతదేశంలో 10వ ధనిక నగరంగా ఉందన్నారు. ఈ కారణంగా విమానాల పునరుద్ధరణకు జోక్యం చేసుకోవాలని కోరారు. 2025 ఏప్రిల్ నెలలో, విశాఖపట్నం నుండి విజయవాడకు రెండు విమానాలు మరియు బ్యాంకాక్ మరియు కౌలాలంపూర్‌లకు అంతర్జాతీయ విమానాలు ఉపసంహరించబడ్డాయని, గత కొన్ని సంవత్సరాలుగా, విశాఖపట్నం నుండి గోవా, పూణే, కోయంబత్తూర్, ముంబై, భువనేశ్వర్

తరువాయి 6లో..



## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు



విశాఖపట్నం, ఏప్రిల్ 15, (ప్రభాత వార్త : శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారిని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ,పద్మజ దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారి గర్భాలయంలో ఆలయ అర్చకులు పసుపు, కుంకుమతో ఎమ్మెల్యే దంపతులతో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో గాయత్రి

తరువాయి 6లో..



## ఆకట్టుకున్న గీతం విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

6 లో

## వైకుంఠ గిరి ధర్మకర్త సముద్రారెడ్డికి డాక్టరేట్

6 లో



## ఆంధ్రా టూ ఆంధ్రా.. వయా తెలంగాణ

- ఇదీ విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి
- ఎమ్మెల్యే గంటా ఆవేదన



విశాఖపట్నం, ఏప్రిల్ 15, (ప్రభాత వార్త : మన రాష్ట్ర రాజధాని అమరావతి వెళ్లాలంటే ముందుగా తెలంగాణ రాజధాని హైదరాబాద్ వెళ్లి అక్కడి నుంచి వెనక్కి వస్తేనే తప్ప అమరావతి చేరుకోవడం సాధ్యం కాదు. కేంద్ర విమానయాన మంత్రి మనవాడే. కానీ విమాన కష్టాలు మాత్రం మనల్ని వెంటాడుతూనే ఉన్నాయి. విమాన ప్రయాణీకులే కాదు తెలుగు దేశం పార్టీ ప్రజాప్రతినిధులు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలవడానికి ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. అక్కడ నుంచి హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరి అక్కడ నుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం చేరేసరికి

తరువాయి 6లో..

## ఆలోచింపజేసిన 27వ మైలురాయి నాటిక

### నాల్గవ రోజుకు చేరిన పైడా కౌశిక్ నాటకోత్సవాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 15, (ప్రభాత వార్త : అశేష జనాదరణతో హర్షధ్వానాలతో హాలు నిండిన ప్రేక్షకులతో కళాభారతి కీ. శే. పైడా కౌశిక్ నాటకోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇవాళ నాలుగో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం రెండు నాటికలు ప్రదర్శిత మయ్యాయి. మొదటిది యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ ,విజయవాడ వారి "27వ మైలురాయి". స్వానిక రైటర్ పిటి మాధవ్ రచించగా, దర్శకత్వంలో ను, రెండోనాటిక అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి "చిగురు మేఘం" కాపూరి సత్యనారాయణ రచన, దర్శకత్వం





హరిబాబు. రెండు నాటికలు ప్రారంభానికి ముందు ముఖ్యఅతిథులు కె వీరభద్రరావు (సంధ్య ఆక్వా ).

తరువాయి 6లో..

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో
# అంబేద్కర్ జయంతి



**విశాఖపట్నం, ఏప్రిల్ 15 : ప్రభాతవార్త**

రాజ్యాంగ రచయిత, సామాజిక న్యాయ మేధావి, భారత సమానత్వ యోధుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని ఆమ్ ఆద్మీ పార్టీ గౌరవంగా, ఆశయభరితంగా విశాఖపట్నంలో జరుపుకుంది. ఈ సందర్భంగా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు శీర రమేష్ కుమార్ మాట్లాడుతూ: "ఈరోజు మన దేశంలో రాజ్యాంగ విలువలు తీవ్రంగా దిగజారుతున్నాయి. స్వార్థ రాజకీయ పార్టీలు విలువలను పక్కన పెట్టి, సమాజాన్ని కులాలుగా, మతాలుగా వర్గాలుగా చీల్చేస్తునాయి అన్నారు. ఈ తరుణంలో, అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగమే సామాజిక సమగ్రతలను కాపాడుతుందన్నారు. సమానత్వం, న్యాయం, మత స్వేచ్ఛ, హక్కుల పరిరక్షణ చేయగలుగుతుంది." అన్నారు. "బాబాసాహెబ్ ఆశయాలను చిత్తశుద్ధితో ఆచరించే పార్టీ అయిన ఆమ్ ఆద్మీ పార్టీ, రాజ్యాంగబద్ధత, సమానత్వం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుంది. సమాజంలోని ప్రతి వర్గానికీ సమానత్వం ఇచ్చే రోజే అంబేద్కర్ ఆశయాల నిజమైన సాధన జరిగిన రోజు అవుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి బీవీకే పవన్ కుమార్, జిల్లా కార్యదర్శి రామసంతోశ్, విద్యార్థి విభాగ నాయకులూ రవితేజ , రాజు, ఇతర నాయకులు జె. ఉమామహేశ్వర రావు, రెడ్డి సన్యాసి నాయుడు, అన్ను శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలల పురస్కారాలకు
# దరఖాస్తులు ఆహ్వానం

### -దరఖాస్తులకు చివరి తేదీ జులై 31

**జగదాంబ ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు విశాఖపట్నం జిల్లాలో ప్రతిభ కనబర్చిన 5 నుంచి 18 ఏళ్ళ వయస్సు గల బాలల నుండి కేంద్ర ప్రభుత్వ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,జాతీయ ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ్ బాల్ పురస్కారాలను ప్రదానం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు తదితర వాటిలో రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత సంతతికి చెందిన ఆసక్తిగల గల బాలలు ఈ ఏడాది జులై 31 తేదీ లోపుగా ఈ వెబ్సైట్.%ష్ట్రజూ:/ఖుఖుతీఎం.స్త్రశీజ.అఅ% ద్వారా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా పంపించాలని కోరారు ,ఎంపిక కాబడ్డ బాలలకు న్యూ ఢిల్లీలో 2026,జనవరిలో రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతితో పాటు,ప్రశంసా పత్రాన్ని,జ్ఞాపికను అందజేయనున్నారని చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర బాలల ప్రతిభా,పాటవాలు దేశ వ్యాప్తంగా ఇనుమడింపజేసేలా చర్యలు చేపట్టాలని తమ కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్టు సీతారాం తెలిపారు.

## పద్మజకు వంశీ జాతీయ
# ఉగాది పురస్కారం



**విశాఖపట్నం, ఏప్రిల్ 15 : ప్రభాతవార్త**

విశాఖ నగరానికి చెందిన అన్నమయ్య గాయని పద్మజను వంశీ జాతీయ ఉగాది జీవన సాఫల్య పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు హైదరాబాద్లో గల చిక్కడపల్లి శ్రీ త్యాగ రాయ గాన సభలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, శ్రీ సాంస్కృతిక కళా సారధి (సింగపూర్), వంశీ ఇంటర్ నేషనల్ సంస్థల ఆధ్వర్యంలో వంశీ అంతర్జాతీయ ఉగాది సాహిత్య సమ్మేళనం, జీవన సాఫల్య పురస్కారాల ప్రదాన సభ అంగ రంగ వైభవంగా జరిగింది. మొత్తం 80 మంది కవులతో అంతర్జాతీయ కవి సమ్మేళనం జరిగింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు ఈ పురస్కారాలు అందజేశారు. పలువురు ప్రముఖులు అతిథులుగా విచ్చేసి ఈ పురస్కారాలు అందజేశారు. కాగా, విశాఖలోని ఎంవిపీ కాలనీలో గల దయా ఆస్పత్రి ఫౌండర్ అయిన పద్మజ పలు రంగాల్లో అందించిన సేవలకుగాను రాయప్రోలు వంశీ జాతీయ సాహితీ జీవన సాఫల్య ఉగాది పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె అందించిన సేవలను నిర్వాహకులు వివరించారు. కాగా, అతిధులు చేతుల మీదుగా ఆమెకు ఈ పురస్కారం అందజేశారు. ఆమె అందించిన సేవలను పలువురు ప్రముఖులు కొనియాడారు. ఆమెను అభినందించిన వారిలో పలువురు ప్రముఖులు వుండడం విశేషం.

## ధర్మరాజ చంద్రికకు
# ఆత్మీయ అభినందనలు



**గాజువాక,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:**

గాజువాక కణితి రోడ్ లో నివసిస్తున్న డొంకాడ ఎన్విఎస్ఆర్ ప్రసాదరావు వందన దంపతుల కుమార్తె ధర్మరాజ చంద్రిక ఇటీవల విడుదల అయిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయి శిష్ట కరణ కుటుంబ సభ్యుల్లో గల విద్యార్థి, విద్యార్థుల్లో అత్యధికముగా 1000 కి గాను 988 మార్కులు సాధించిన సందర్భంగా మంగళవారం ఆమెను శిష్టకరణ రాష్ట్రఅధ్యక్షులు అక్కుమహంతి రాజా, మానాపురం గౌరిశంకర్ అభినందనలు తెలియజేసారు. వారి ఇంటివద్ద వారి తల్లిదండ్రుల సమక్షంలో చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిష్టకరణ రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు బలివాడ సత్యారావు, టీడీపీ శిష్టకరణ రాష్ట్ర సాధికార సమితి స్టేట్ మెంబర్ బాసంగి తిరుపతి రావు, టీడీపీ శిష్టకరణ సాధికారసమితి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ ప్రతాపరావు శ్రీనివాసరావు, శేఖరమంత్రి హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లా మెట్ట ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ కళా దినోత్సవం వేడుకలు





**భీమునిపట్నం ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

భీమనిపట్నం మండలం ఒకటవ వార్డు బంగ్లామెట్ట లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ కళా దినోత్సవం వేడుకలు జరిగాయి . ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రెడ్డిపల్లి.అప్పలరాజు మాట్లాడుతూ ప్రపంచ కళా దినోత్సవం ప్రతి ఏట ఏప్రిల్ 15న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని, సృజనాత్మకతపై ప్రపంచంవ్యాప్తంగా అవగాహన కలిపించడంకోసం ప్రపంచ కళల అసోసియేషన్ ఈ దినోత్సవాన్ని నిర్ణయించిందని, ఇటలీకు చెందిన చిత్రకారుడు లియొనార్డో డావిన్సి గౌరవార్థం ఆయన పుట్టినరోజైన ఏప్రిల్ 15న ఈ దినోత్సవంగా నిర్ణయించబడిందని, కళా, ప్రపంచ శాంతి, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, సహనం, సోదర, బహుళ సాంస్కృతికత, ఇతర రంగాలకు డావిన్సి ప్రతీకగా నిలిచారని ఆయన అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, ఈగల సంజీవిలు మాట్లాడుతూ నిద్రపోతూ కనేది కల, నిద్రపోతున్న సమాజాన్ని మేల్కొల్పేది కళ, ఆలోచనలకు రూపం ఇచ్చి అద్భుతాలు సృష్టించేదే కళ అని తెలిపారు. అనంతరం విద్యార్థులచే వివిధ రకాల కళలకు సంబంధించిన ఆకృతులు తయారు చేయించి ప్రదర్శింపచేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు నరహరిశెట్టి.రమేష్, తరళ్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పోరేషన్ రుణాలు సైట్ ఆన్ లైన్ ప్రారంభం...

**భీమునిపట్నం ఏప్రిల్ 15 ప్రభాత వార్త :**

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక రుణాలు సైట్ ఆన్ లైన్ ప్రారంభమైనది. ఈనెల ఏప్రిల్ 15 నుండి మే నెల 10వ తేది వరకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవచ్చు. ఈ ఎస్సీ కార్పొరేషన్ కు కావలసిన అర్హతలు లబ్ధిదారుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి. కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి, లబ్ధిదారుడు ఆంధ్రప్రదేశ్ కు చెంది ఉండాలి, లబ్ధిదారుల వయోపరిమితి 21 నుంచి 50 ఏళ్లుఉండాలి. లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్) కేటగిరీ కింద ఉండాలి, స్వయం ఉపాధి పథకాల రవాణా రంగానికి లబ్ధిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి, లబ్ధిదారునికి జనరిక్ ఫార్మసీ పథకాలకు డి.ఫార్మసీ/ బి.ఫార్మసీ/ ఎం.ఫార్మసీ మొదలగు అర్హతలు ఉండాలి. వాటితో పాటు సంబంధిత పత్రాలు ఆధార్ కార్డు ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్, రేషన్ కార్డు కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం, రవాణాకు సంబంధించి అయితే డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలతో అర్హులు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పొందవచ్చునని ఈ వెబ్సైట్లో పొందుపరచబడింది.

## బైక్ కొనివ్వలేదని యువకుడి ఆత్మహత్య

**గాజువాక,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:**

తల్లిదండ్రులు బైక్ కొనివ్వలేదని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మల్కాపురం స్టేషన్ పరిధిలో మంగళవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. మల్కాపురం సీఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. వానపల్లి సాయి గణేశ్ (23) మల్కాపురం హరిజన వీధిలో ఉంటున్నాడు. తనకు బైక్ కొనివ్వాలని వారం రోజులుగా తల్లిదండ్రులతో గొడవపడేవాడు. దింతో బైక్ కొని ఇవ్వలేదని ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉరేసుకున్నాడు. తండ్రి అప్పలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## క్రికెట్ క్రీడాకారుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న విశాఖ జిల్లా క్రికెట్ అసోసియేషన్



**విశాఖపట్నం, ఏప్రిల్ 15 : ప్రభాతవార్త**

క్రికెట్ క్రీడాకారుల పట్ల విశాఖ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కక్షపూరిత విధానాలను అవలంభిస్తోందని మాజీ క్రికెటర్, న్యాయవాది ఎస్.కె.హుస్సేన్ ఆరోపించారు. వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో విశాఖ జిల్లా క్రికెట్ అసోసియేషన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈనెల13న వి.డి.సి.ఎ నిర్వహించిన అండర్ 23 సెలెక్షన్స్ చెల్లవన్నారు. ఎలాంటి పత్రికా నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎంపికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. పదవీకాలం ముగిసిన కమిటీ, సెలెక్షన్స్ ఎలా నిర్వహిస్తుందని నిలదీశారు. కేవలం వారికి అనుకూలంగా ఉన్న క్రీడాకారులను ఎంపిక చేసి ప్రతిభ ఉన్న క్రీడాకారులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఓపెన్ సెలెక్షన్స్ నిర్వహించి ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయ పోరాటం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకువెళతామని హెచ్చరించారు. సమావేశంలో క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాలికతో అసభ్య ప్రవర్తన

### నిందుతుదిపై కేసు నమోదు చేసిన మల్కాపురం పోలీసులు



**గాజువాక,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:**

బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి పై మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసారు. మల్కాపురం సీఐ విద్యాసాగర్ తెలిపిన వివరాలు... జీవీఎంసీ 60వ వార్డులో నివాసం ఉంటున్న అంగ కృష్ణ సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉంటున్న 11 ఏళ్ల బాలికతో అసభ్య కరంగా ప్రవరించాడు. దింతో బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు మంగళవారం నిందుతుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని మల్కాపురం సి ఐ విద్యాసాగర్ తెలిపారు.

## స్టీల్ ప్లాంట్ పోలీస్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీశంఖబ్రత బాగ్చి



**గాజువాక,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:**

స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషను మంగళవారం విశాఖ నగర సీపీ శంఖబ్రత బాగ్చి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, హాజరు, రికార్డులను పూర్తిగా పరిశీలించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటాలని ఆదేశించారు. స్టీల్ ప్లాంట్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలనీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్స్ కదలికపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని,బాధితులకు న్యాయం జరిగే లాగ పోలీసింగ్ చేయాలని,విధులలో అప్రమత్తంగా ఉండాలని, పనితీరులో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## నేడు సమ్మెలో పాల్గొననున్న స్టీల్ ప్లాంట్ కార్మికులకు పోలీసులు సూచనలు

**గాజువాక,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:**

విశాఖ ఉక్కు కార్మికులు బుధవారం తలపెట్టిన నిరవధిక సమ్మె లో భాగస్వాములు కాగోరిన వారు స్వచ్ఛందంగా విధులకు రాకుండా నిరసన చేసుకోవచ్చునని,అలా కాకుండా, స్వచ్ఛందంగా విధులకు హాజరయ్యే కార్మికులకు ఏచోటనైనా అడ్డగించిన, బెదిరించిన, ఏదో విధంగా అటువంటి వ్యక్తులకు తమ విధులకు హాజరు కాకుండా చేసిన ఎడల సదరు వ్యక్తులపై చట్టపరంగా తక్షణమే పోలీస్ చర్య తీసుకోబడుతుందని స్టీల్ ప్లాంట్ పోలీసులు తెలిపారు. సమ్మెలో పాల్గొనదలచిన వారు ప్లాంట్ లోపలికి వెళ్లి వివిధ సెక్షన్లలో పని చేస్తున్న కార్మికులకు అడ్డగించిన ప్లాంట్ లోపల ధర్నా మరియు ర్యాలీలు చేసిన ఎడల వారిపై పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయబడతాయి. సమ్మెలో పాల్గొనాలనుకునేవారు ప్లాంట్ లోపలికి రాకుండా నిరసన తెలియజేసుకోవచ్చును. స్టీల్ ప్లాంట్ చుట్టుప్రక్కల ప్రదేశాలనందు సెక్షన్ 163 భారతీయ నాగరిక్ సురక్ష సంహిత -2023 ఆదేశాలు అమల్లో ఉన్నవి. నలుగురు అంతకుమించి వ్యక్తులు గుమిగూడి ఉండకూడదు. కాబట్టి సమ్మె చేసే వ్యక్తులు ప్లాంటుకు దూరంగా ఉండే మీ నిరసన తెలియజేసుకోవచ్చును. స్టీల్ ప్లాంట్ కార్మికుల సమ్మెలో భాగంగా కార్మికులతో కలిసిపోయి వారిని ప్రేరేపించే అసాంఘిక శక్తులు, రాజకీయ వ్యక్తుల పట్ల ప్రత్యేక నిఘా ఉంచడం జరిగింది అటువంటి వ్యక్తులు స్టీల్ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో కనిపించిన ఎడల వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోబడునని ఒక ప్రకటన ద్వారా స్టీల్ ప్లాంట్ సి ఐ తెలిపారు.

## హనుమాన్ శోభాయాత్ర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న హిందూ సంస్థలు



అనకాపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు సుంకర మెట్టు సత్యనారాయణ స్వామి దేవాల యం జంక్షన్ నుండి కొత్తూరు జంక్షన్ వద్ద హనుమాన్ దేవాల యం వరకు వేల సంఖ్యలో హిందువులు జైశ్రీరామ్ అనే నామస్మరణతో వేల సంఖ్యలో భక్తులు అనకాపల్లి జిల్లా నలుమూలల నుంచి ఈ యాత్రలో పాల్గొని ఆరు గంటలకి శారదా నది వద్ద గల వినాయక ఘాట్ వద్ద నుంచి హనుమాన్ హారతితో ఈ కార్యక్రమం ముగుస్తుందని హిందూ సంస్థల ప్రతినిధులు తెలిపారు. శారదా నది వద్ద వినాయక ఘాట్ ప్రాంతాలను శు భ్రం చేసి హనుమాన్ హారతికి వేల సంఖ్యలో భక్తులు వచ్చి పాల్గొనే విధంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్రీయ స్వయంసేవక్, వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ, బజరంగ్ దళ్ హిందూ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించిరి. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ ద్వారప్ రెడ్డి పరమేశ్వరరావు, వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి, నడిపూరి అనిల్ కుమార్, బజరంగ్ దళ్, ఏ సి హెచ్ బాబు మావూరి. జెపి కొండలరావు, కొణతాల అప్పలరాజు, ఆడారి రాజు కొణతాల హరినాథ్ బాబు డివి రాజేష్ ఆళ్ల గౌతమ్ మహదేవ్ కత్తిరి రమణ గేదెల స్వరూప్ వడగూరి.హరి, పూజ్యము నాగబాబు, పి సోమశేఖర్ కర్రి భరత్ తదితర హిందూ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మందుగుండు సామాగ్రి తయారీపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : తహశీల్దార్



మాకవరపాలెం ఏప్రిల్ 15. ప్రభాతవార్త

మందు గుండు తయారీ కేంద్రంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ లోకారపు రామారావు హెచ్చరిం చారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని భీమబోయిన పాలెం గ్రామ సమీపంలో మందు గుండు తయారు కేంద్రాన్ని తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మందుగుండు సామాగ్రీ కేంద్ర నిర్వాహకులు మాణిబాబు పరికరాలు తయారీలో తీసుకుంటున్న జాగ్రత్తలు గూర్చి తహసీల్దార్‌కి వివరించారు. తయారీ కేంద్రాన్ని చుట్టురా పరిశీలించిన ఆయన మరిన్ని తీసుకోవలసిన జాగర్తలు వివరించారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మందుగుండు సామాగ్రి తయారీలో చుట్టురా ఎటువంటి ఎండిన వస్తువులు లేకుండా చూడాలన్నారు.ప్రమాదం సాత్తు అగ్ని ప్రమాదం సంభవిస్తే తక్షణ చర్యలు తీసుకునేలా అందుబాటులో అవసరమైన పరికరాలు సిద్ధంగా ఉంచాలని తహసీల్దార్ రామారావు తెలిపారు.

## వైద్య సేవలు అందించడంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



మాకవరపాలెం ఏప్రిల్ 15 ప్రభాతవార్త

పీహెచ్సీ పరిధిలో ఆసుపత్రికి వచ్చే రోగులకు సిబ్బంది అప్రమత్తంగా ఉండి సేవలు అందించాలని ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు(సర్వం) అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీపీ సర్వం మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులకు పట్ల వైద్య సిబ్బంది, సానుకూల దృక్పథంతో సేవలు అందించాలని సూచించారు. మరిముఖ్యంగా సిబ్బంది సమయపాలన పాటిస్తూ పూర్తిస్థాయి సేవలు అందిం చాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన పూర్తిస్థాయి సహకారం మండల పరిషత్ నుంచి ఉంటుందని ఎంపీపీ తెలియజేశారు. ఆసుపత్రిలో మందులు పూర్తిస్థాయిలో ఉండేలా ఉన్నతాధికారులతో చర్చించి, రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత వైద్యాధికారిపై ఉన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రత గా ఉంచుతూ రోగుల ఆరోగ్యాన్ని కాపాడాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఆసుపత్రి వైద్యాధికారి సీతారామలక్ష్మి, యుడిసి చినబాబు, హెచ్ వి ఫ్లోరెన్స్ హెల్త్ సూపర్వైజర్ ప్రభాకర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

నక్కపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండలంలోని గునుపూడి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సంద ర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ మణిరత్నం లాంటివారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేసినప్పుడు ఈ దేశ ముందుకు నడుస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అయినంపూడి సురేష్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన జై భీమ్ సభ్యులు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## మన మిత్ర - ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్

### కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మన మిత్ర- ప్రజల చేతిలో ప్రభుత్వం" (వాట్సాప్ గవర్నెన్స్ ) కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మంగళవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ పౌర సేవలను సులభతరంగా ప్రజలకు అందించడమే వాట్సాప్ గవర్నెన్స్ లక్ష్యమని తెలియజేస్తూ వాట్సాప్ నందు 9552300009 నెంబర్ ను మనమిత్ర పేరుతో నమోదు చేసుకుని హాయ్ అనే సందేశం పంపడం ద్వారా వివిధ రకాల ప్రభుత్వ సేవలను పొందవచ్చని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని డిజిటల్ అరెస్టులు పట్ల అప్రమత్తంగా ఉండాలని.సైబర్ మోసాలకు సంబంధించి ఎటువంటి అనుమానం వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 నకు కాల్ చేయవలసిందిగా తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ను స్మార్ట్ఫోన్లోని ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని మొబైల్ నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఆపద సమయంలో పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలు పొందగలమని. శక్తి యాప్ ఆపదవేల మీ ఆత్మీయ నేస్తంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. పై కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవోలకు మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయల అధికారి ఎస్.మంజులవాణి, నర్సీపట్నం డివిజనల్ అభివృద్ధి అధికారి ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాలు సేకరించి భూ సార పరీక్షలు చేయించాలి

### వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్

నక్కపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండ పురం ఆర్ఎస్‌కెలో సిబ్బందికి వివిధ గ్రామంలో మట్టి నమూనాలు తీసే విధానం వాటి ఆవశ్యకతపై పలు విషయాలను తెలియజేశారు. మండలంలో 2025కు గాను గ్రామానికి 55 నమూనాల చొప్పున 950 నమూనాలు లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు సంబంధించి వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ పూర్తిస్థాయిలో వివరాలను తెలియజేశారు. అందులో భాగంగా రైతులు భూసార పరీక్ష అనుగుణంగా ఎరువులు యాజమాన్యం చేపట్టాలి అని తెలిపారు. అందుకు సంబంధించిన భూసార పరీక్షలో వివిధ దశలు, మట్టి నమూనాల సేకరణ ప్రయోగశాలలో పరీక్షలు ఫలితాల ఆధారంగా ఎరువుల సిఫార్సు మట్టి నమూనాల సేకరణకు పొలంలో పంటలేని సమయం చూసుకోవాలి అన్నారు. ముఖ్యముగా వేసవికాలం అనువైనది అన్నారు. పొలమంతా ఒకేరకంగా ఉన్నప్పుడు 5-6 ఎకరాల విస్తీర్ణమునకు ఒక నమూన తీస్తే సరిపోతుందని సూచించారు. ఈ నమూన సేకరించుటకుగాను పొలంలో సుమారు 10 నుండి 12 చోట్ల" వి "ఆకారంలో గుంతపెట్టి (గుంతలోతు వేసిన పంటను బట్టి మారుతుందని



వివరించారు. వరి పంటకు 15 సెం.మీ. లోతు నమూనా తీసుకోవాలని అన్నారు. పండ్లతోటలలో 1మీ. లోతు గల గుంతను త్రవ్వి ప్రతి అడుగుకు నమూనాలను వేర్వేరుగా తీసుకోవాలి) పై నుండి గుంత పొడవునా మట్టి తీసుకుని శుభ్రమైన బకెట్‌లో తీసుకోవాలని చెప్పారు. ఈ విధంగా తీసుకున్న మట్టిని శుభ్రమైన గోనె పట్టా గాని, పాలిథిన్ షీట్ మీద కాని పరచుకొని, మట్టిగడ్డలు చిదిమి నాలుగు సమభాగాలుగా విభజించుకుని, ఎదురెదురుగా ఉన్న భాగాలుగా తీసి వేయియాలని సూచించారు. ఈ విధంగా క్వార్టరింగ్(చాతుర్విభజన) పద్ధతి ద్వారా 1/2 కిలో మట్టి మిగిలే వరకు చేయాలన్నారు. ఈ మట్టిని నీడలో ఆరబెట్టి శుభ్రమైన సంచిలోకి తీసుకొని, వివరాల పట్టిక రైతు పేరు చిరునామా, సర్వే నెంబర్ పంట



వివరాలు, సమస్యలు జతపరిచి పరిక్షకేంద్రానికి పంపాలని తెలిపారు. పరీక్ష కేంద్రం నుండి వచ్చిన ఫలితాలనాధారంగా యాజమాన్య పద్ధతులు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ కె సిబ్బంది, ఏ పి సి ఎన్ ఎఫ్ సిబ్బంది ,రైతులు పాల్గొనే ఈ కార్యక్రమంలో రైతులకు రాయితీపై వ్యవసాయ స్ప్రయర్స్ 50% రాయితీ పై వేసవి దుక్కులు లలో వేసుకోవడానికి అపరాలు ఇవ్వడం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు కొరకు స్థలం కేటాయించాల్సిందిగా కమిషనర్‌కు వినతిపత్రం...



ఎలమంచిలి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటుకు పివి కాంప్లెక్స్ తూర్పు దిశగా ఉన్న ఖాళీ స్థలం కేటాయిం చవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ప్రసాదు రాజును మంగళవారం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహం ఎలమంచిలి నియోజవర్గం కేంద్రమైన పట్టణంలో ఏర్పాటుకు పెద్దలు నిర్ణయించారని దీనికి అనుగుణంగా స్థలం కొరకు మున్సిపల్ కమిషనర్లు పోరాడమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్టారు సాంబ, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, బొద్దపు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ పందూరి శ్రీను, ఎల్లపు గోపి, టౌన్ సెక్రటరీ ఆడారి రమణబాబు, యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, ఎల్లపు శ్రీను, గుర్రాల రాము, గొర్లెబాబురావు, దాట్ల వెంకటస్వామి, దాడి చంద్రశేఖర్, కిలాడి అప్పలరాజు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నక్కపల్లి పంచాయితీ గ్రామసభ.!

నక్కపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త




నక్కపల్లి మేజర్ పంచాయతీ గ్రామసభ సర్పంచ్ నేతల జయ రత్నకుమారి అధ్యక్షతన ఆదివారం ప్రశాంతంగా నిర్వ హించారు. ముందుగా పంచా యతీ కార్యాలయంలో ఉన్న గాంధీ విగ్రహానికి రాష్ట్ర వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ, సర్పంచ్ నేతల జయ రత్న కుమారి ,జడ్పిటిసి గోశల కాసులమ్మ, కార్యదర్శి మూర్తి, ఉపసర్పంచ్ వీసం రాజులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామానికి సంబం ధించిన పలు అభివృద్ధి కార్యక్ర మాల పైన చర్చించారు. ముం దుగా చేపట్టిన కార్యక్రమాలపై కార్యదర్శి మూర్తి గ్రామసభలో వివరించారు.మాజీ సర్పంచ్ మీసాల బాబులు, పలువురు గ్రామానికి సంబంధించిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవారికి పక్కా గృహం చంద్రబాబు లక్ష్యం

### జూన్లో చంద్రన్న గృహప్రవేశాలు -మే నెలాఖరుకు మూడు లక్షల గృహాలు పూర్తి -రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు

చోడవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రతి పేదవాడికి పక్క గృహం ఉండాలని ముఖ్యమంత్రి వచ్చే ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఇల్లు లేదని ఎవరు అనుకోకుండా ఉండాలని సీఎం ఆశయ మని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు చెప్పారు. మంగళవారం బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో ఏర్పాటుచేసిన చోడవరం నియోజకవర్గ పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది మూడు లక్షల గృహాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో మే నెలాఖరు నాటికి 3 లక్షల గృహాలు పూర్తి చేసేందుకు కావలసిన చర్యలు చేపట్టమన్నారు. పూర్తయిన గృహాలన్నీ జూన్ నెలలో సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి నాయకులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అయితే గతంలో ఇచ్చిన నగదు సరిపోకపోవడంతో బీసీ, ఎస్సీలకు 50 వేలు చొప్పున ఎస్టీలకు 75000 పిజిడిసిలకు లక్ష రూపాయలు చొప్పున అదనంగా అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ విధంగా రాష్ట్రంలో ఐదు లక్షల 98,700 గృహాలకు 3219 కోట్లు అదనంగా మంజూరు చేయడం జరిగిందని తాతయ్య బాబు తెలిపారు. ఈ విధంగా చోడవరం నియోజవర్గంలో 1887 ఇండ్లకు ఎనిమిది కోట్ల 20 లక్షల రూపాయలు అదనంగా చెల్లించమని తెలిపారు. అదే అనకాపల్లి జిల్లాలో 13 708 మంది లబ్ధిదారు లకు 70 కోట్ల ఐదు లక్షల రూపాయలు అదనంగా చెల్లించమన్నారు. మే 15 నాటికి పార్టీపరమైన సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలని జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఈ కమిటీల్లో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తున్నట్టు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని హోదాలో తాతయ్య బాబు తెలిపారు. ఇందుకు సంబంధించి ఈ నెల 14 నుంచి కమిటీల నియామక కార్యక్రమం ప్రారంభ మైందని చెప్పారు. కాగా తెలుగుదేశం పార్టీ నిబద్ధతగల పార్టీ అని, వాటిని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని క్రమశిక్షణ గల నాయకత్వం పార్టీలో ఉందని చెప్పారు. తాను వార్డు మెంబర్ నుంచి సర్పంచ్ గా ఎంపిపి గా నియోజకవర్గ పార్టీ ఇన్చార్జిగా పార్టీ కోసం నిరంతరం పనిచేశానని దీంతో ముఖ్యమంత్రి తన కృషిని గుర్తించి హౌసింగ్ బోర్డు చైర్మన్ గా నియమించారని చెప్పారు. ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతను విస్మరించకుండా ముఖ్యమంత్రి మరింత పేరును ఇచ్చే విధంగా నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తాతయ్య బాబు చెప్పారు. నా రాజకీయ ఎదుగుదలకు పాత్రికేయుల సహకారం ఎంతో ఉందని వారి సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.



## అంగరంగ వైభవంగా బొర్రా మాంబ అమ్మవారి అనుపు మహోత్సవం

అగనంపూడి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

అగనంపూడి ప్రజల ఆరాధ్య దేవత శ్రీ శ్రీ శ్రీబొర్రా మాంబ అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారికి పసుపు కుంకాలు అంద జేశారు. సాయంత్రం పలు గ్రామాల్లో సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు, అమ్మవారిని దర్శించుకున్న పలు రాజకీయ నాయకులు, 85వ వార్డు కార్పొరేటర్ వరలక్ష్మి ప్రసాదు, 85 వార్డు జనసేన అధ్యక్షుడు గవర సోమశేఖర్ టిడిపి వార్డు అధ్యక్షుడు కర్రీ దశాంధ్ర, గల్లా బ్రదర్స్ ఆధ్వర్యంలో అమ్మవారి ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు, అగనంపూడి పాతూరు దగ్గర కూడా పలువురు అమ్మవారు ప్రసాదాలు ఏర్పాటు చేశారు గ్రామ పెద్దలు, యువకులు, అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పని చేద్దాం

### వైకాపా రాష్ట్ర నేత వీసం



నక్కపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నడిచినప్పుడు సమాజంలో ఆశించిన ప్రతిఫలాలను చూడగలుగుతామని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ పిలుపునిచ్చారు. నక్కపల్లి జాతీయ రహదారిని అనుకుని ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం మధ్యాహ్నం అక్కడ జై భీమ్ యూత్ తో పాటు సంఘ పెద్దలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మనదేశంలో పుట్టడం అందరి అదృష్టమని అన్నారు. ప్రపంచంలోని మహనీయులు జాబితాలో అగ్ర గన్యుడిగా అంబేద్కర్ ఉన్నారన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా సమ సమాజ స్థాపనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, చందనాడ సర్పంచ్ తల్లా భార్గవ్, యూత్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో మంగళసూత్రానికి రక్షణ కరువు..

### పట్టణంలోని తులసీ నగర్లోని రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలోంచి మూడు తులాల మంగళ సూత్రాలు అపహరణ...

ఎలమంచిలి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

పట్టణంలోని తులసి నగర్‌లోని నివాసముం టున్న పొలమరిశెట్టి అరుణ మంగళవారం ఉదయం 11 గంటల సమీపంలో బజారులో పని చూసుకుని ఇంటికి వెళుతున్న సమయంలో స్కూటీ మీద ఇద్దరు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి మెడలోని ఉన్న మంగళ సూత్రాన్ని అపరాయించి స్కూటీపై ఇద్దరూ కలిసి వెళ్లిపోయారంటూ అరుణ గగ్గోలు పెట్టడంతో చుట్టుపక్కల వారు వచ్చేలోపే ఆ వ్యక్తులు జారుకున్నారు. వెంటనే స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వగాపట్టణ ఎస్సై సావిత్రి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అరుణ వద్దనుండి పూర్తి సమాచారాన్ని తీసుకున్నారు. అరుణ తనకు జరిగిన సంఘటన పట్టణ ఎస్సైకి వివరించింది, ఒక వ్యక్తి గళ్ళ షర్టు ధరించా దని, స్కూటీ నడుపుతున్న వ్యక్తి వైట్ షర్ట్ ధరించాడని తెలిపారు.పట్టణ ఎస్సై సావిత్రి చుట్టుప్రక్కల సీసీ కెమె రాలు కోసం వెతకడం ప్రారంభించారు తులసి నగర్ సమీపంలోని భూలోకమాంబ గుడి వద్ద సీసీ కెమె రాలు ఉన్న అవి పని చేయకపోవడంతో అందరూ విశ్వమయానికి గురయ్యారు. ఇంత పెద్ద జంక్షన్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడమేటు అంటూ చర్చించు కున్నారు. వెంటనే అక్కడ నుండి అదే రోడ్డు మీదుగా మెయిన్ రోడ్డు వద్దకు చేరుకోగానే అక్కడ బజాజ్ షోరూం వద్దగల సీసీ కెమెరాలను పరిశీలించగా స్కూటీపై ఇద్దరు వ్యక్తులు వెళ్లడానికి గమనించారు దీనిని బాధితురాలకు పరిశీలించుగా వీరే అంటూ గుర్తించారు. దీంతో ఎలమంచిలి పట్టణం సీసీ కెమెరాలను పరిశీలించడం పోలీసులు ప్రారంభించారు. బజాజ్ షోరూం లోని సీసీ కెమెరాలను పరిశీలించిన పట్టణ ఎస్సై సావిత్రి రూరల్ ఎస్సై ఉపేంద్ర బాధితురాలు వద్దనుండి పూర్తి సమా చారం తీసుకుని విచారణను ప్రారంభించారు. మంగళ సూత్రాన్ని అపహరించిన వ్యక్తుల తాలూకా సిసి టీవీ ఫుటేజీ ద్వారా ఫోటోను పట్టణ పోలీసులు విడుదల చేశారు. ఏది ఏమైనప్పటికీ పట్టణం లోని పట్టపగలు మహిళ మెడలోంచి బంగారాన్ని చోరీ చేయడంపై పలువురు భయభ్రాంతులకు గురయ్యారు. పట్ట పగలు చోరీలు జరగడంతో బయటకు రావాలంటే భయపడే రోజులు వచ్చాయంటూ ఆ ప్రాంత మహిళలు వాపోయారు.



## పౌష్టికారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి



డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

మండలంలోని సోవ్వా పంచాయతీ మాలి వలస అంగన్వాడీ కేంద్రంలో సోవ్వా సెక్టర్ లో సూపర్ వైజర్ వెంకటలక్ష్మి ఆదివారంలో మంగళవారం పోసన్ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సొయిత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేస్తున్న పోషక విలువలతో కూడిన పౌష్టికారాన్ని గర్భిణీలు, బాలింతలు, సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం గర్భిణీస్త్రీకి సీమంతలు నిర్వహించి పౌష్టికారాన్ని అందజేశారు. అంగన్వాడి కార్యకర్తలు ఈశ్వరి, నీలమ్మ, పి.రాధమ్మ, జి.రాధమ్మ, పాల్గొన్నారు.

## ఉచిత డిఎస్సీ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం : డిబిడబ్ల్యు నరసింహులు

పాడేరు,ఏప్రిల్15,ప్రభాతవార్త:

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖఆదేశముల మేరకు అర్హతగల బీసీ, ఎస్సి, ఎస్టీ, విద్యార్థులకు మెగా డిఎస్సీ పరీక్ష కోసం ఉచిత ఆన్లైన్ కోచింగ్ ను అందించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి ఎం.నరసింహులు తెలిపారు. రాబోయే మెగా డీఎస్సీపరీక్ష కోసం ఉచిత ఆన్ లైన్ కోచింగ్ తీసుకోవడానికి ఆసక్తిగల, అర్హత గల బీసీ, ఎస్సి, ఎస్టీ, ఈబిసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఐతే టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు మాత్రమే వారివారి స్వంత జిల్లాలలోనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా కుల ధృవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేట్, ఆదాయ ధృవీకరణ పత్రం, మరియు టేట్ పరీక్షలో అర్హత సాధించిన రుజువు పత్రం లాంటి అవసరమైన ధ్రువపత్రాలు జతపరచాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తును సంబంధిత వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి కార్యాలయము, అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు)కి సమర్పించాలన్నారు. అర్హత ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు. ఇతర వివరములకు 8106999039, 9441293675 నందు సంప్రదించాలని కోరారు.

## మలేరియా, డెంగ్యూ నివారణకు చర్యలు

### దోమల మందు పిచికారి మొదటి విడత కార్యక్రమాన్ని ప్రారంభించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అరకురూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



అరకు వ్యాలీ మండలం,మాడగడ పిహెచ్సి పరిధిలో గల రవ్వలగూడ గ్రామంలో మలేరియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగాదోమల మందు పిచికారి మొదటి విడత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూఏజెన్సీ ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తుండడంతో నీటి నిల్వ ఎక్కువ ఉండటం వల్లన దోమల తాకిడిఎక్కువవుతుందని, దాని దృష్ట్యా గిరిజన ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు బారిన పడుతున్నారని, వాటి నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పిహెచ్సి సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలకు డెంగ్యూ, మలేరియా విష జ్వరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి,తగు జాగ్రత్తలు సూచించి పరిసరాలు,వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఉమ్మడి విశాఖపట్నం ఎస్టి సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు కమిడి అశోక్,మడగడ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కమల, వైసిపి డుంబ్రిగూడ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పరశురామ్, పెదలబుడు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పట్టాసి విజయ్కుమార్, డి.ఎమ్.ఓ తులసి రాజ్, ఏ.ఎమ్.ఓ సత్యం, కన్సల్టెంట్ శ్రీను,హెచ్.ఈ.ఎం.భద్రం, ఎస్.యు.ఓ కుమారి, పిహెచ్సి హెచ్.వి ముత్యాలమ్మ, ఎం.టి.ఎస్ సుజాత, ఏ.ఎన్.ఎం తుల,హెల్త్ అసిస్టెంట్ చిన్న, బూర్జ కామేష్ ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 17న రంపచోడవరంలో కుస్తీ పోటీలు

### జిల్లా ప్రాధికారిక అధికారి జగన్మోహన్ రావు

పాడేరు,ఏప్రిల్15,ప్రభాతవార్త

స్పోర్ట్స్అథారిటీఆఫ్ఇండియా, రాష్ట్రక్రీడాప్రాధికారసంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 17న రంపచోడవరం ఇర్రపల్లి గిరిజినన సంక్షేమ బాలికల ఉన్నత పాటశాలలో అండర్ 14, అండర్ 17 వయసుగల బాలికలకు కుస్తీపోటీలు నిర్వహించను న్నట్లు జిల్లా ప్రాధికారిక అధికారి ఎ.జగన్మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోఆసక్తి కలిగిన కుస్తీ క్రీడాకారిణిలు తమ పుట్టినతేదీ ధ్రువీకరణ పత్రంతో ఆ రోజు ఉదయం 7:30 నిమిసములకు కుస్తీ పోటీలు నిర్వహించనున్న ప్రదేశంలో హాజరుకావలని ఆయన కోరారు. జిల్లాలోఉన్నకుస్తీ క్రీడాకారిణిలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడ అభివృద్ధి అధికారి తెలిపారు. ఇతర వివరములకు ఎం.రత్నరాజు, రెజ్లింగ్ కోచ్ను 9000904610, 9000274225 నంబర్లలో సంప్రదించవచ్చున్నారు.

## 18 ఏళ్ళ లోపు బాలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### బాల్య వివాహాలు నియంత్రించాలి -కేటగిరీల వారిగా డాటా బేస్ తయారుచెయ్యాలి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,ఏప్రిల్15, ప్రభాతవార్త

పదవ తరగతి తరువాత ఇంటికి వెళ్ళిపోయే 18 ఏళ్ళ లోపు బాలికలపై ప్రత్యేక దృష్టి సారించి బాల్య వివాహాలు జరగకుండా నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బాల్య వివాహ నియంత్రణ కమిటీ సమావేశం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలను గ్రామ స్థాయిలోనే గుర్తించాలని, పరిస్కరించలేని సమస్యలను కలెక్టర్ ధృష్టికి తీసుకు రావాలని ఆదేశించారు. గ్రామ, మండల, డివిజనల్ స్థాయి చైల్డ్ మేరేజ్ ప్రొబేషన్ ఆఫీసర్స్ సమర్దవంతంగా పని చేయాలన్నారు. కిశోరి వికాసంలో సఖి గ్రూప్స్ సమర్ధవంతంగా పనిచేస్తే, బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సి తగ్గుతుందన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్ అయిన పిల్లలను ఈ విద్యా సంవత్సరంలో రెగ్యులర్ స్కూల్ లో అడ్మిట్ చేయాలని, 18 సంవత్సరాలు నిండిన పిల్లలకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇప్పించాలని సూచిం చారు. గిరిజన సంక్షేమ డిడి, డిఇఓ, సి. డి. పి. ఓ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి పరస్పర సమన్వయంతో శిక్షణలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటి వరకు నియంత్రించబడిన 48 బాల్య వివాహాల పిల్లలను గుర్తించి వారికి ఇష్టమైన రంగాలలో ప్రవేశం కల్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఐదేళ్ళు దాటిన పిల్లలను ఒకటవ తరగతిలో జాయిన్ చేయాలని, ఈ నెల 21,22,23 తేదీలలో అంగన్వాడీ టీచర్లు, మహిళా పోలీసు, సి.డి.పి.ఓలు గ్రామస్తుల సహకారంతో పండగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ, పాలిచ్చే తల్లులు, కిశోర బాలికలు, రక్త హీనత కలిగిన పిల్లలు, అనాధలు, పాక్షిక అనాధలు, విభిన్న ప్రతిభావంతులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తదితర కేటగిరీలలో పూర్తి డేటాను సేకరించి మండల స్థాయిలో విద్యాశాఖాధికారులకు అందజేయాలన్నారు. అదేవిధంగా పదవ తరగతి నుండి ఇంటర్మీడియట్కు వెళ్ళే వారిని ఆయా పాతశాలలకు దగ్గరగా ఉన్న కలాశాలలతో టై అప్ చేయాలన్నారు. వారికి ఈ మూడు రోజుల పాటు పై తరగతిలో ఉన్నామనే విధంగా అవగాహన కల్పించి ప్రాధమిక, ఉన్నత పాటశాల, కళాశాల అనే భయాన్ని పోగొట్టాలని సూచించారు. మిషన్ వాత్సల్య స్పానసర్షిప్ అప్లికేషన్స్ అన్నిటిని ఐ.సి.డి.ఎస్, ప్రాజెక్టు ఆఫీస్ కు పంపించాలన్నారు. కిశోరి వికాసం బాలికలకు ఉన్న స్కీముల గురించి వారికి వివరించాలన్నారు. కిశోరి బాలికలకు సమ్మర్ క్యాంప్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లల వివరాలు విద్యా శాఖ నుండి తీసుకొని అంగన్వాడీ టీచర్, మహిళా పోలీస్ల ద్వారా చదువు గురించి అవగాహన కల్పించి తిరిగి స్కూల్ లలో చేర్పించాలని ఆదేశించారు. జిల్లా బాలల రక్షణ అధికారి (డిసిపిఓ) టి.సద్దు నివేదికలను విద్యా శాఖకు పంపకపోవడంపై ఆగ్రహారం వ్యక్త పరచిన కలెక్టర్ ఆయనకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలన్ నుండి, బాల కార్మిక వ్యవస్థ నుండి రక్షించబడిన పిల్లలు సమస్యలు ఎదుర్కొంటే డిసిపిఓ దే భాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేసారు. అదేవిధంగా ఈ సమావేశానికి గిరు హాజరైన ఇద్దరు ప్రొబ్షనరి అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. వెంటనే వారి సంచాల కులకు ఫోన్ చేసి పాడేరు 11 మండలాలకు అనకాపల్లి ప్రొబేషన్ అధికారిని, రంపచోడవరం 11 మండ లాలకు రాజమండ్రి ప్రొబేషన్ అధికారిని ఇన్చార్జ్గా నియమించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ఇన్ చార్జ్ పిడి ఎస్తేర్ రాణి, డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, ఎస్ఎస్ఎ ఎపిసి స్వామి నాయుడు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి డా.పి.రోహిణి, కార్మిక శాఖ ఏసి టి. సుజాత, ఎస్ డి సి ఎం.వి ఎస్ లోకేశ్వర రావు, జిసిడిఓ సూర్యకుమారి, జిల్లా బాలల రక్షణ అధికారి టి. సద్దు, ఐసిడిఎస్ సిడిపిఓలు, వర్చువల్ విధానంలో ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు, ఎంఇఓ లు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటినీ పిచికారి చేయాలి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,ఏప్రిల్15, ప్రభాతవార్త

ఎంపిక చేసిన గ్రామాలలో మలేరియా నివారణ మందును పిచికారి చేయాలని, ప్రతి ఇంటి బయటే కాకుండా ఇంటి లోపల కూడా పిచికారి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మలేరియా విభాగం అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ దగ్గర గల కుమ్మరిపుట్టులో మలేరియా నివారణకు దోమల మందు పిచికారి కార్యక్రమాన్ని లాంచనగా ప్రారంభించారు. కలెక్టర్ ఒక ఇంటిలోకి ప్రవేశించి ఆ ఇంట్లో నిత్యావసరాలు, వంట పాత్రలపై దగ్గరుండి పరదాలు కప్పించి ఇంటిలో దోమల మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల 311 సచివాలయాల ప్రాంతాలలోని 2,086 ఎంపిక చేసిన గ్రామాలలో 5.16 లక్షల జనాభా లక్ష్యంగా పిచికారి కార్యక్రమం మొదటి దశను రెండు నెలలలో పూర్తి చేయాలని ఆదేశించారు. తదుపరి రెండవ దశ కార్యక్రమాన్ని జూలై ఒకటవ తేదీ నుండి చేపట్టాలన్నారు. మొదటిరోజైన మంగళవారం 33 గ్రామాలలో పిచికారి లక్ష్యం కాగా ఇప్పటి వరకు 21 గ్రామాలలో పూర్తి చేయడం జరిగిందని డి.ఎం.ఓ తులసి కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంఓ తులసి, డిఎంహెచ్ఓ డా.జమాల్ బాష, మలేరియా విభాగం సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకు ఒకే మత్స్యశాఖ అభివృద్ధి అధికారి... సిబ్బంది కొరత

### నియోజకవర్గంలో ఒక్క అధికారి కూడా లేరు....



రాజవొమ్మంగి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

చేపలు పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి వలన ఖాళీ సమయాల్లో వచ్చే ఆదాయంపై కనీసం సలహాలు చెప్పడానికి రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాలకు ఒక్క మత్స్య శాఖ అభివృద్ధి అధికారి కూడా లేరు. జిల్లాలో గల 22 మండలాలకు ఒక ఏ.డి, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి మాత్రమే జిల్లా కేంద్రంలో ఉన్నారు. 22 మండలాల్లో 12 మంది సచివాలయ మత్స్య శాఖ సహాయకులు ఉన్నారని మత్స్య శాఖ అభివృద్ధి అధికారి సీతారామరాజు అన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో రాజవొమ్మంగి మండలంలో ఇద్దరు, గంగవరం ఒక్కరు, రంపచోడవరం ఇద్దరు, చింతూరు ఒకరు మాత్రమే సచివాలయ మత్స్యశాఖ సహాయకులు పని చేస్తున్నారు. రాజవొమ్మంగి మండలానికి ఒక మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఉండటం, ఆయన ప్రమోషన్ పై వెళ్లిపోవడంతో వేరొకరు రాలేదు. జిల్లాలో 18 మత్స్య సహాకార సంఘాలు ఉండగా, రంపచోడవరం నియోజకవర్గంలో 12 ఉన్నాయి. 18 సంఘాలకు 638 మంది సభ్యులు ఉన్నారు. రాజవొమ్మంగి మండల కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న మత్స్య శాఖ భవనం పడిపోయే స్థాయికి చేరింది. చేపపిల్లలు పెంపకం కోసం ఉన్న తోట్టెలు ఉపయోగిస్తున్నా, ఇంకా 11 ఎకరాలు విస్తీర్ణంలో ఉన్న కచ్చా చెరువులు నిరుపయోగంగా ఉన్నాయి. రంపోడవరం పందిరిమామిడి సెంటర్ వద్ద గల చేప పిల్లల పెంపక కేంద్రం కూడా సచివాలయ సహాయకులతో కొనసాగుతుంది. ఇప్పుడు ఉపాధిహామీ పథకంలో పొలాల్లో త్రవ్వుతున్న పారం ఫండ్స్లో పొలాలకు నీటి నిల్వలుతో బాటు వాటిలో చేపపిల్లలు పెంచడం వలన అదనపు ఆదాయంతో బాటు పోషక విలువల గల చేపలను ఆహారంగా తీసుకొనే అవకాశం ఉంటుంది. 11 మండలాలు నుండి 25 పారం ఫండ్స్ లో చేప పిల్లలు పెంచుకొనే అవకాశం ఉన్నట్లు ఉపాధి హామీ అధికారులు ద్వారా సమాచారంను తీసుకొన్నట్లు సీతారామరాజు అన్నారు. గ్రామాల్లో చేపలు పెంపకం వలన వచ్చే అదనపు ఆదాయంపై కనీసం నియోజక వర్గం స్థాయిలో ఒక్క అధికారి కూడా లేరు. సహజ వనరులు, నీటిని ఉపయోగించుకొంటూ అదనపు అదాయాన్ని పొందే చేపలు పెంపకంపై నియోజకవర్గంలో అధికారులను భర్తీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గంజాయి సమాచారం ఉంటే తెలుపండి: ఎస్.ఐ చిన్నబాబు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

గంజాయి జోలికి వెళ్ళవద్దని, సమాచారాన్ని చెప్పే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు సూచించారు. మంగళ వారం జడ్డంగి పంచాయితీ చిన్నయ్యపాలెం గ్రామంలో ప్రజలు మేలు కొరకు పోలీస్ అనే కార్యక్రమంలో భాగంగా ఎస్. ఐ చిన్నబాబు మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, ప్రోత్సాహించడం నేరమని చట్ట పరిధిలో నేరానికి విధించే శిక్షను అవగాహన కల్పించారు. సారా, బెల్ట్ షాపులు సమాచారం ఉంటే నేరుగా ఫోన్ చేసి తెలుపవచ్చునని అన్నారు. ఆధార్, ఫోన్ నెంబర్ వివరాలను అత్యవసర మయితేనే ఇవ్వాలన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్ళారాదన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ.చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హెూంగార్డు సింహాచలం, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## మే నెలాఖరుకు గృహాలు పూర్తి చేసుకొని లబ్ధిని పొందండి : ఏ.ఇ వెంకటరాజు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

గిరిజనులు సొంటింటి కల సాకారం అయ్యేందుకు ప్రభుత్వం అధనంగా అందిస్తున్న పొందాలని, మే నెలాఖరుకు గృహాలను పూర్తి చేయాలని చిన్నయ్యపాలెం గ్రామంలో లబ్ధిదారుల కు ఏ.ఇ వెంకటరాజు సూచిస్తున్నారు. మండ లంలో 2021- 22సం.లో పి.యం. గ్రామీణ్ పథకంలో 272 గృహాలు మంజూరు అయ్యాయని అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 1. 80 లక్షలతో బాటు అధనంగా రూ.75 వేలను ప్రభుత్వం ఇస్తున్నదని అన్నారు. పి.యం. జన్ మన్ పథకంలో 2023- 24 సం., 2024-25 సం.లో భాగంగా 945 గృహాలు మంజూరయ్యాయని అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణా నికి రూ. 2.39 లక్షలతో బాటు మరో రూ. లక్ష అధనంగా ప్రభుత్వం ప్రోత్సహాన్ని ఇస్తున్నదని వివరించారు. ఈకార్యక్రమంలో వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ ఆయన వెంట ఉన్నారు.



## పార్టీలో కష్టపడ్డ వారికే ప్రాధాన్యం



అరకు రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

అరకులోయ మండలం తెలుగుదేశం పార్టీ నిర్మాణంలో కష్టపడ్డ వారికే భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని. తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, సియ్యారి దొన్నుదొర అన్నారు. అరకువేలిలోని టిటిడి కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటుపై సియ్యారి దొన్నుదొర, అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. అనంతరం అరకు నియోజకవర్గ పరిధిలోని అనంతగిరి, అరకు, డుంబ్రిగూడ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య నాయకులంతా హాజరైన ఈ సమావేశంలో సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించకుండా పదవులను ఆశించొద్దని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమో వర్గాలుగా ఏర్పరచుకోవడం కోసమో పార్టీని ఉపయోగించుకోవద్దని సూచించారు. పార్టీ నిర్మాణం కోసం ఏ కార్యకర్త పని చేస్తున్నారో ఎవరు పని చెయ్యటం లేదో అధిష్టానానికి కచ్చితంగా తెలుస్తుందన్నారు. అన్న ఎన్టీ రామారావు ఆశయాలు సాధన దిశగా తెలుగుదేశం పార్టీ నిర్మాణం జరగాలని పిలుపునిచ్చారు. విజన్ ఉన్న ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు, అని యువతను ప్రోత్సహిస్తున్న నారా లోకేష్, ఆలోచనకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ కష్టపడి ముందుకు నడవాల్సి ఉందని సూచించారు. గ్రూపులు కట్టొద్దని, వర్గాలను ప్రోత్సహించొద్దని అధిష్టానం ఆదేశాల అనుగుణంగానే పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేనైనా, మీరైనా పార్టీ నిబంధనలకు అనుగుణంగా పనిచేసినప్పుడే పార్టీలో భవిష్యత్తు ఉంటుందన్నారు. పార్టీ కోసం పని చేయాలి తప్ప వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అరకువాలీ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడుం సుబ్బారావు, ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు కిల్లో బలరాం, మాజీ ఎంపీపీ కొండయ్య, ముంచంగిపుట్టు టీడీపీ నాయకులు సన్యాసమ్మ, అరకువాలీ మండల నాయకులు బోరి బోరి లక్ష్మి, గంగ, మాజీ సర్పంచ్ సుబ్బారావు, సీత రామ్, పాడి బాలన్న, వనభంగి సర్పంచ్ లక్ష్మణ్, చిన్ని, పాడి చందు, ఓంభి, మాజీ సర్పంచ్ ఆనంద్, గుంట సీమ మాజీ సర్పంచ్ తడబరికి గెన్ను, మాదల సర్పంచ్ శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ మహదేవ్,మాజీ సర్పంచ్ సుబ్బారావు అనంతగిరి బీమ్ పోలు సర్పంచ్ జన్ని భీమలమ్మా,మాజీ సర్పంచ్ ఈశ్వరావు, హుకుంపేట మాజీ సర్పంచ్ బొంజుబాబు, సొమెలి లక్ష్మయ్య, ముంచంగిపుట్టు కోచో కామరాజ,టీడీపీ నాయకులు గోన్నో, మాణిక్యం, ఆరు మండలాలు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాట్స్ యాప్ గవర్నెన్స్ (మన మిత్ర)పై అవగాహన కల్పించండి

### ఇ.వేస్టేజ్పై దృష్టి సారించండి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్




పాడేరు,ఏప్రిల్15, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన వాట్స్ యాప్ గవర్నెన్స్ (మన మిత్ర)పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని వివిధ శాఖల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, వాట్స్ యాప్ (మన మిత్ర) నంబర్ 9552300009 ద్వారా చాటింగ్ చేయవచ్చని, ఆ నంబర్ మొబైల్ లో సేవ్ చేసుకుని హాయ్ అని పెట్టడం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న 161 సేవలను ఇంట్లోనుండే పొందవచ్చన్నారు. రెవిన్యూ, మునిసిపల్, ఆర్టి ఎ, ఆర్టిసి, దేవాలయాల దర్శనం, రూమ్ బుకింగ్ తదితర సేవలను పొందవచ్చన్నారు. ఈ యాప్ పై సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మూడవ శనివారం జరుగుచున్న స్వర్ణాంధ్ర స్వచ్చంధ్ర లో భాగంగా ఈ మూడవ శనివారం ప్రభుత్వ సూచనల మేరకు ఇ. వేస్టేజ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇ వేస్టేజ్ చెక్ చేసి వాటిని సరైన విధానంలో డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. ఇ వేస్టేజ్ వలన కలిగే ఆరోగ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని వాటి డిస్పోజల్ పై చైతన్యం కలిగించాలని కలెక్టర్ ఆదేశించారు. సంతలలో ముఖ్య కూడళ్ళలో ఇ వేస్టేజ్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా కార్యాలయాలలో కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కేనర్లు ఇతర ఎలెక్ట్రానిక్ పరికరాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 7661 మంది విభిన్న ప్రతిభావంతులు సదరం శిభిరాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరి డాటా సేకరించి వారికి ప్రభుత్వ పరంగా లబ్ది చేకూర్చడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన శిక్షణలు అందజేసి ఉపాధి కల్పించడమో లేదా వారు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనే విధంగా ప్రోత్సహించాలని, వారు నిస్సహాయులు అనే తత్వం నుండి బయట పడి ఏమైనా సాధించగలమనే నమ్మకాన్ని వారిలో ప్రోది చేయాలని సూచించారు. పిఎం సూర్యఘర్ పై విస్తృత ప్రచారం చేయాలని, తద్వారా విధ్యుత్ చార్జీలు ఆదా చేసుకోవచ్చని సూచించారు. ప్రతి మండలంలో 20 ఎకరాల నిరుపయోగ భూమిని గుర్తించి 11 కెవి విధ్యుత్ సామర్ధ్యం గల సోలార్ పేనల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్ రెండు రోజుల్లో స్థలం గుర్తింపు చేయాలన్నారు. పిఎం జన్ మన్ కింద మంజూరైన గృహాలకు విధ్యుత్ కనెక్షన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖలు 15 శాతం గ్రోత్ రేట్ సాధించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ ఎస్ఎస్ఆర్కే పట్నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ జవహర్ కుమార్, జి డబ్ల్యు ఎస్ నోడల్ అధికారి పిఎస్ కుమార్, వర్చువల్ విధానంలో మూడు ఐటిడిఎల పిఒ లు, సబ్ కలెక్టర్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా అస్తమయం...!

### కూనవరం గ్రామపంచాయతీ తొలి సర్పంచ్గా పనిచేసిన వైనం - కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర, పార్టీ సిద్ధాంతాలతో నిరాడంబరమైన జీవనం



కూనవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ ముస్తఫా (95) అస్తమయం చెందారు. కూనవరం గ్రామపంచాయతీ తొలి సర్పంచ్గా మహ్మద్ ముస్తఫా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అల్లూరి జిల్లా కూనవరం గ్రామపంచాయతీ తొలి సర్పంచ్ మహ్మద్ ముస్తఫా (95) మంగళవారం రోజున విశాఖపట్నంలో కన్నుమూశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి వెంగళరావు సహచర్యంతో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో నిరాడంబరమైన జీవనాన్ని గడిపారు. ఆనాటి అన్ని రాజకీయ పార్టీల నాయకులు తోనూ స్వాతంత్ర సమరయోధుడు కీర్తిశేషుడు దీకొండ కృష్ణయ్య తోనూ మంచి పరిచయాలు ఉన్నాయి. ఆయన మృతి పట్ల అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయనకు 5గురు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నారు. గత కొంతకాలంగా కుమారుడు వద్ద, పెద్ద కుమార్తె ఇంటి వద్ద ఉంటూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

## మొక్కలు మనిషికి జీవాధారం

### ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు

అరకులోయ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో మంగళవారం 100 రోజులలో మొక్కలు నాటే కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు నేతృత్వంలో, ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ మొక్కలు మనిషికి జీవధారమన్నారు. పచ్చదనం వలన మనసు ప్రశాంతంగా ఉంటుందని, కాబట్టి ప్రతి ఒక్క అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినిలు వారి వారి తల్లి పేరున ఒక మొక్కను నాటి కళాశాలను ఉద్యానవనంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కే బాలరాజు, వృక్షశాస్త్ర అధ్యాపకులు సీ.హెచ్.మురళీకృష్ణ పాల్గొని విద్యార్థినిలతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమం లో ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో మరో ఇద్దరి ముద్దాయిల అరెస్టు : డీఎస్పీ శ్రీనివాసరావు



ఎస్.రాయవరం (నక్కపల్లి), ఏప్రిల్ 15, ప్రభాతవార్త

గంజాయి కేసులో మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు నర్సీపట్నం డి.ఎస్.పి. పి.శ్రీనివాసరావు తెలిపారు. అడ్డు రోడ్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 2న కారులో దొరికిన 110 కేజీల గంజాయి కేసులో మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. మరో ఇద్దరి ముద్దాయి ల గురించి అన్వేషణ జరుగుతోందని అన్నారు. ముద్దా యిలు ఇక్కడి నుండి రాజస్థాన్‌కు గంజాయి రవాణా చేస్తూ వ్యాపారం చేస్తున్నారని, రవాణాకు అనుకూలంగా ఉంటుందని అడ్డురోడ్డులో ఇల్లు అద్దెకు తీసుకునేం దుకు వచ్చి పట్టుబడ్డారని తెలిపారు. యలమంచిలి మండలం, పులపర్తిలో ఎలక్ట్రికల్ షాపు నడుపుతూ గంజాయి వ్యాపారం చేస్తున్నారని, స్మగ్లరు అందరూ రాజస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించామన్నారు. ఆంధ్రలో ఎలక్ట్రికల్ హార్డ్ వేర్ షాపుల వ్యాపారం చేస్తూ లోపల గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు డి.ఎస్.పి. వెల్లడించారు. ఈ కేసులో మొత్తం 2 కార్లు, సెల్ ఫోన్లు నలుగురు స్మగ్లర్లు అరెస్టు చేసామని, మరో ఇద్దరి గురించి గాలింపు జరుపుతున్నట్లు డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

## తహశీల్దార్‌పై దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు

గొలుగొండ ఏప్రిల్ 15 ప్రభాతవార్త

గొలుగొండ తహశీల్దార్ శ్రీనివాసరావుపై ఒక వ్యక్తి దుర్భాషలాడినట్లు తహశీల్దార్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ పి.రామా రావు తెలిపారు. పాకలపాడు గ్రామానికి చెందిన అల్లు వెంకటరమణ మంగళవారం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి తహ శీల్దార్‌తో గొడవకు దిగి నానా మాటలు అన్నట్లు ఫిర్యాదుల పేర్కొన్నారని ఎస్ఐ అన్నారు. విధి నిర్వహణలో ఉండగా కార్యాలయంలో తాహశీల్దార్ ఉన్న రూంలో అనుమతి ప్రవేశించి తిట్టడం జరిగిందన్నారు.

## రాజుపేటలో ఉపాధి పనులు అడ్డుకున్న కన్నూరు సత్యనారాయణ



గొలుగొండ,ఏప్రిల్ 15, ప్రభాతవార్త

కొత్త యల్లవరం పంచాయతీ రాజుపేట చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీలపై మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కన్నూరు సత్యనారాయణ విరుచుకు పడ్డారు. గ్రామానికి ఆనుకొని ఉన్న ప్రకృతి చెరువులో ఈ ఏడాది నూతన నూతనంగా పనులు ప్రారంభించారు. ఈ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ కొల్లు రాంబాబు అధికారికంగా ప్రారంభించారు. ఉపాధి కూలీలంతా పనులకు హాజరవుతున్నారు. మంగళవారం రాజపేట గ్రామానికి చెందిన సత్యనారాయణ ఈ పనులను అడ్డుకోవడమే కాకుండా సర్పంచును తిడుతూ కూలీలపై విరుచుకుపడ్డారు. పనులు చేయవద్దని కూలీలను అడ్డుకున్నాడని సర్పంచ్ తెలిపారు. ఇటీవలే ఆ క్రమంలో ఉన్న చెరువును గ్రామసభలో ఫిర్యాదు మేరకు సర్వే నిర్వహించి పంచాయతీకి అప్పగించడం జరిగిందని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న 20 బాటిళ్లు మద్యం పట్టివేత

కసింకోట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

మండలంలోని లాలం కొత్తూరు గ్రామానికి చెందిన కొండ్రపు సత్యనారాయణ తెల్లని గోనెసంచితో తిరుగుతుండగా, కసింకోట ఎస్సై పి.మనోజ్ కుమార్ గోనెసంచను పరిశీలించగా అందులో 20 మద్యం బాటిళ్లు ఉన్నట్టు గుర్తించి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ మనోజ్ కుమార్ తెలిపారు.

## రేబాక వెళ్లాం..సమ్మర్లో సేద తీరుదాం

### ప్రకృతి వనాల మధ్య అమ్మవారి క్షేత్రం -రోజు రోజుకూ పెరుగుతున్న భక్తుల తాకిడి



నక్కపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

పచ్చగా వుండే పల్లెల్లోని పంట పొలాల్లో లే అవుట్లు, అపార్ట్మెంట్లు కనబడుతు న్నాయి. చాలా చోట్ల తోటలను కూడా నరికి లే అవుట్లు వేసేస్తున్నారు. ఒక ఎప్పుడు వేసవి వచ్చిందంటే మాకేం పర్వాలేదు..మా తోటల కింద, చెట్ల కింద సేద తీరవచ్చు అనుకునే వారు. కానీ ఆ పరిస్థితి ఎక్కడా కన్పించలేదు. కానీ నక్కపల్లి మండలం రేబాక గ్రామం మాత్రం వేసవిలో స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర వాతావరణంతో పర్యాటకులు, భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. అందుకే వేసవి ఆరంభంలోనే రేబాక గ్రామంలోని గూడుపమ్మ ఆలయానికి భక్తులు కుటుంబాలతో వచ్చి, పచ్చని వనాల మధ్య సేద తీరుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకూ సందడి చేస్తున్నారు. 300 ఏళ్ల చరిత్ర వున్న గూడుపమ్మతల్లి ఆలయాన్ని ఇటీవల శక్తి కేంద్రంగా మార్పు చేశారు. అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులతో పాటు, అనేక దేవతామూర్తులను, 101 గ్రామదేవతలతో అద్భుత మైన ఆలయాన్ని నిర్మించారు. అయితే ప్రధాన ఆలయం కట్టినప్పుడు గాని, ఉపాలయాలు నిర్మించినప్పుడు గానీ చెట్లను, వాటి కొమ్మలను కూడా తొలగించకపోవడం గొప్ప విషయం.అందుకే రేబాకలోని గూడుపమ్మ ఆలయం పచ్చని వనాల మధ్య అలరారుతోంది. విశాలమైన ఆలయ ప్రాంగణంలో దేవతామూర్తుల విగ్రహాల తో పాటు, అనేక కట్టడాలు, ఉపాలయాలు పిల్లల నుంచి పె ద్దల వరకూ అందరినీ కట్టిపడేస్తున్నాయి. ఎండ తీవ్రత లేకుండా ఈ క్షేత్రం వద్ద రోజూ అనేకమంది సేద తీరుతున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారు అమ్మవారిని దర్శించుకున్న తరువాత ఇక్కడే వంటలు చేసుకుని కుటుంబంతో కలిసి భోజనం చేసి, ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడుపుతున్నారు.ఆది వారం, మంగళవారం, శుక్రవారం రోజుల్లో ఎక్కువ మంది ఇతర మండలాలకు చెందిన వారు ఇక్కడ కు వస్తున్నారు.

**"ప్రకృతి ఆరాధనే పరమాత్ముని ఆరాధన : శ్రీ హరిరాజు, ఆలయ ధర్మకర్త**

ప్రకృతి ప్రసాదించిన వృక్ష సంపదను తొలగించి ఆలయం నిర్మించడం కరెక్ట్ కాదనిపించింది. అందుకే ఒక్క చెట్టు కూడా తొలగించకుండా అమ్మవారి ఆశీస్సులతో చక్కని ఆలయం రూపుదిద్దుకుంది. ప్రకృతి ఆరాధన అంటే పరమాత్ముని ఆరాధనే. సృష్టికి మూలమైన ఆదిపరాశక్తి సన్నిధిలో ఒక పూట గడపడం కూడా ఆ తల్లి వరమేనని చెప్పాలి.

**ఇలాంటి ఆలయం ఎక్కడా లేదు- వియ్యపు విజయ్, ఎలమంచిలి**

రేబాకలో వున్న గూడుపమ్మతల్లి ఆలయాన్ని కొత్తగా నిర్మించారంటే చూడ్డానికి కుటుంబంతో వచ్చాం. కానీ ఈ క్షేత్రాన్ని చూశాక తెలిసింది. ఎన్నో ప్రత్యేకతలతో వున్న ఇటువంటి ఆలయం ఎక్కడా లేదని పించింది. పూర్తిగా శక్తి రూపాల క్షేత్రంగా తీర్చిదిద్దారు. ఈ ఆలయాన్ని దర్శించుకోవడం నిజంగా చా లా సంతోషంగా వుంది. ఎంత సేపు చూసినా తనివి తీరడం లేదు.

## చోడమాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

ఎలమంచిలి,ఏప్రిల్ 15, ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలంలోని చౌడపల్లి గ్రామంలో గ్రామ దేవత అయిన చోడమాంబిక అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పూజ అనంతరం సుందరపు విజయ్ కుమార్ కి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మండలంలోని చీమలపల్లి, తంతటి గ్రామాల్లో పారేపల్లి తల్లి, పైడితల్లి అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా అమ్మవార్లు దర్శించుకుని అనంతరం పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూటమీ నాయకులు కార్యకర్తలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ పరదేశమాంబ, శ్రీ ఎల్లమ్మ అమ్మవారిలను దర్శించుకున్న ఎమ్మెల్యే సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు

సబ్బవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



సబ్బవరం మండలంలోని ఆదిరెడ్డిపాలెంలో గ్రామ దేవత శ్రీ పరదేశిమాంబ అమ్మవారి, ఎల్లుప్పి గ్రామ దేవత శ్రీ ఎల్లప్ప అమ్మవారిలకి పండగ అణుపు మహోత్సవం సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పలు అమ్మవారలని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి బైలిపూడి దేముడు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పంచకర్ల వెంకటేశ్వరరావును దుశ్శాలవాతో ఘనంగా సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం నాలుగు గంటల నుండి అమ్మవారి ఘటాలతో, బల్ల వేశాలతో, పలు సంస్కృత కార్యక్రమాలతో పురవీధుల్లో ఊరేగించి అణుపు మహె రీత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొటాన రాము, ఆదిరెడ్డి రమణ, బయలుపూడి సత్యం, కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, సాలాపు వెంకటేశ్వరరావు, కర్రీ కనకరాజు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, కిల్లి వెంకట సత్యనారాయణ, దొడ్డి ప్రకాష్, మామిడి శంకర్రావు బంతికోళ్ల పద్మ, టి.శేఖర్,జెట్టి ప్రసాద్, కోటాన దేముడుబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. బోదువలసలో బీర్ అంబేద్కర్ సంఘం కమిటీ అమ్మవారు ఆలయ కమిటీ పట్నాల ఈశ్వరరావు, ఎల్లపు అప్పారావు, ఎల్లపు ఎల్లాజీరావు ,ఎల్లపు అర్జున్ రావు,సర్పంచ్ నేభర్తి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ఐదుగురు వ్యక్తులపై న్యూసెన్స్ కేసు నమోదు

గొలుగొండ ఏప్రిల్ 15, ప్రభాతవార్త

బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతూ న్యూసెన్స్ చేస్తున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కృష్ణాదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. గ్రామ శివారులో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడమే కాకుండా అల్లర్లు చేస్తూ కేకలు వేస్తున్న వీరిపై కేసు నమోదు చేశామని అన్నారు. వీరిని నర్సీపట్నం ఏజే ఎఫ్ సీఎం కోర్టులో హాజరుపరచగా ఒక్కొక్కరికి మెజిస్ట్రేట్ వెయ్యి రూపాయలు ఫైన్ గా విధించారని మొత్తం 5000 ఫైన్ గా నమోదు చేశారన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధమని మద్యం ప్రియులు గమనించాలని ఎస్ ఐ సూచనగా తెలిపారు.

## గర్భిణీలు బలమైన ఆహారం తీసుకోవాలి

అనకాపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



స్థానిక గుండాల జంక్షన్ వద్ద గల జీవీఎంసీ బిల్డింగ్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ్ కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వన్ స్టాప్ సెంటర్ ఎస్.ఐ. పి. రాములమ్మ హాజరై గర్భిణీలు తీసుకోవల సినటువంటి పోషక ఆహారం గురించి, వారు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే ఫోక్సోచట్టముల గురించి, శక్తి యాప్ వినియోగం వల్ల కలిగే లాభం గురించి గురించి కూడా వివరించడం జరిగింది.పిడి, సిడిపివోలు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావును కలిసిన మత్స్యకారు నాయకులు



నక్కపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావును మండలంలోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విశాఖ లోని ఆంధ్ర మత్స్యకార జేఏసీ నక్కపల్లి మండల అధ్యక్షులు పిక్కి. నూకనాథం, జేఏసీ నక్కపల్లి మండల కార్యదర్శి కోడ కృష్ణలు మర్యాదపూర్వకంగా కలసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వారితోపాటు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, మత్స్యకార నాయకులు అప్పల రాజులు ఉన్నారు.

## బంగారు భవిష్యత్ కోసం- మారకద్రవ్యాలకు దూరం

### అవంతిలో అవగాహన సదస్సు

మాకవరపాలెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త




విద్యార్థి దశ నుండే చట్టాలను గౌరవించి, మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నర్సీపట్నం సి ఐ రేవతమ్మ పిలుపు నిచ్చారు. ఈ మేరకు మంగళ వారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళా శాలలో ప్రిన్సిపాల్ సి.మోహన రావు అధ్యక్షతన విద్యా ర్థులకు 'సంకల్పం' అవగాహన కార్య క్రమం నిరవ్వహించారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సిఐ రేవతమ్మ మాట్లా డుతూ 'పోకసో' చట్టంపై ప్రతీ విద్యార్థి అవగాహన పెంచు కోవాల న్నారు. ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు పాటించాలన్నారు. 'శక్తి'యాప్ డోన్లోడ్ చేసుకొని, దాని ప్రాముఖ్యతను తెలుసు కోవాలన్నారు. మహిళలపై నేరాలు-భద్రతా చర్యలుపై వివరిస్తూ కళాశాలలో ర్యాగింగ్ వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రిన్సిపాల్ మోహనరావు మాట్లాడుతూ అవంతి విద్యార్థులు క్రమశిక్షణ వలన ఇంతవరకు ర్యాగింగ్ లేని కళాశాలగా మంచిపేరు ఉందన్నారు. దీన్ని కాపాడవలసిన భాద్యత ప్రతీ విద్యార్థిపై ఉంద న్నారు. కార్యక్రమంలో మాకవరపాలెం ఎస్సై పి. దామోదర్ నాయుడు మాట్లాడుతూ ర్యాగింగ్ వంటి చట్ట వ్యతిరేక కారక్రమాలు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మరి ముఖ్యంగా కళాశాల విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలన్నారు. మాకవరపాలెం పోలీసులు వ్యాను పెట్రోలింగ్ తిరుగు తుందన్నారు. ఎటువంటి అవసరం ఉన్నా వెంటనే పోలీస్‌కి సమాచారం ఇవాలన్నారు.విద్యార్థులు తమ విలాసాల కోసం తప్పు తోవలో గంజాయి వంటి మారకద్రవ్యాల రవాణాకు అలవాటు పతున్నారన్నారు. దీనివలన కఠిన చట్టాలు ఉన్నాయని, విద్యార్థులు తమ జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో అవంతి కళాశాల పరిపాలన్నాధికారి దేనియేలురాజు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొలుగొండలో గ్రామసభ

గొలుగొండ ఏప్రిల్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రం గొలుగొండలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ కసిపల్లి అప్పారావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి టీవీ రమణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలపై చర్చిస్తూ ప్రధానంగా తాగునీటి సమస్య పై మాట్లాడారు. గ్రామంలో ప్రజలకు తగినంత తాగునీరు అందడం లేదని వేసవి కాలం కావడంతో మళ్ళీ ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అలాగే గ్రామానికి స్మశాన వాటిక నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కుల్లేటికుర్తి రమేష్ తెలిపారు. మరికొన్ని ప్రధాన సమస్యలపై చర్చించి అందుకు తగిన తీర్మానాలను కూడా ఆమోదించారు. ఈ ఏడాది జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నూతన పనులు ప్రారంభమయ్యాయని గ్రామసభల్లో చర్చించి ఆమోదించిన పనులు క్రమబద్ధంలో నిర్వహిస్తామని సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గాదె శ్రీనివాసరావు, బీసీ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండేపల్లి రాము మాజీ ఎంపీపీ కొంచెం లక్ష్మీ నారాయణ, జనసేన పార్టీ మండల ఎస్ఎస్సి అధ్యక్షులు బోయిన చిరంజీవి, రెవిన్యూ సిబ్బంది, అంగన్వాడి, ఏఎన్ఎం, ఉపాధి పథకం వీఆర్పీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన నర్సీపట్నం సిడిపిఓ

నర్సీపట్నం,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:



నర్సీపట్నం సీడీపీవో మేరీ సువార్త క్రిస్టియన్ సంగీత పోటీల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు. డిసెంబర్ 1న నిర్వహించిన ఆన్లైన్ సంగీత పోటీల్లో మేరీ సువార్త పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి లో జరిగిన మ్యూజిక్ ప్రదర్శనలో ఆమె గిన్నిస్ వరల్డ్ రికార్డ స్థానం సంపాదించు కున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఈ నెల 14న జరిగిన బహుమతుల ప్రధానో త్సవంలో పాల్గొని సర్టిఫికెట్, గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భం గా సిడిపిఒను పలువురు అభినందించారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



నర్సీపట్నం,ఏప్రిల్ 15,ప్రభాతవార్త

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో అగ్నిమాపక అధికారి అప్పలస్వామి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఫైర్ ఆఫీసర్ తెలిపారు. అనంతరం ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

కసింకోట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

కశింకోట మండలంలోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి నరసింగపల్లి సబ్ స్టేషన్ 11 కె.వి తాళ్లపాలెం ఫీడర్ ఆర్‌డిఎస్ఎస్ పనులు కారణంగా 16న బుధవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె.తుని, ఎన్‌జి పాలెం, త్రిపురువాని పాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడ పాలెం, జమ్మదలపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని,జి. భీమవరం, సింగవరం, అచ్చెర్ల,కోత అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందనీ ఏపీ ఈపీడీసీఎల్ ఈఈఎస్ రామకృష్ణ తెలిపారు. అలాగే తాళ్లపాలెం ఫీడర్ పరిధిలోని వ్యవసాయ వినియోగ దారులకు సమయాలు ఉదయం 4 గంటల నుండి 9 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మార్చబడ్డాయినీ చెప్పారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీ పట్టివేత



కసింకోట, ఏప్రిల్ 15, ప్రభాతవార్తబీ

మండలంలోని ఏఎస్ పేట గ్రామంలో అక్రమం గా గ్రామంలో తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు కసింకోట సిఐ అల్లు స్వామి తెలిపారు. రాత్రి సమయంలో అక్రమంగా గ్రామంలో లారీలతో తరలిస్తున్నట్టు గుర్తించి లారీని అదుపులో తీసు కున్నట్టు స్వామినాయుడు తెలిపారు. గ్రావెల్ లారీని కసింకోట తహశీల్దార్ వారికి అప్పగించినట్లు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**స్వాధీనత ప్రకటన**

(రూల్-8(1) ప్రకారం) (చర/స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - I, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ భూపతిరాజు శ్రీనివాసరాజు,** తండ్రి : లేటు తిరుపతి రాజు, ఫ్లాట్ నెం.203, బ్లాక్-ఎ, కెఎస్ఆర్ కాంప్లెక్స్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **వేరొక చిరునామా: శ్రీ భూపతిరాజు శ్రీనివాసరాజు,** తండ్రి : లేటు తిరుపతి రాజు, ఫ్లాట్ నెం.టిఎఫ్-1, సాయి రత్న ఎన్‌క్లేవ్, డి.నెం.1-46/14, పి.ఎమ్.పాలెం, విశాఖపట్నం - 530041. **శ్రీమతి భూపతిరాజు సుధారాణి,** భర్త : భూపతిరాజు శ్రీనివాసరాజు, ఫ్లాట్ నెం.203, బ్లాక్-ఎ, కెఎస్ఆర్ కాంప్లెక్స్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **వేరొక చిరునామా: శ్రీమతి భూపతిరాజు సుధారాణి,** భర్త : భూపతిరాజు శ్రీనివాసరాజు, ఫ్లాట్ నెం.టిఎఫ్-1, సాయి రత్న ఎన్‌క్లేవ్, డి.నెం.1-46/14, పి.ఎమ్.పాలెం, విశాఖపట్నం - 530041. **(Home Loan A/c No - 62114195159)** వారు **తేది. 03-02-2025** నాటికి **రూ.21,60,032/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.04-02-2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.03-02-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.10-04-2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.03-02-2025** నాటికి **రూ.21,60,032/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.04-02-2025** నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - I, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**షెడ్యూలు-ఎ :** విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మధురవాడ గ్రామం, ఎస్.నెం.360లోని సెంట్రల్ ఎక్సైజ్ & ఇతర సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ పేరున ఆమోదించబడిన లే అవుట్ వుడా ఎల్.పి.నెం.15/89 మరియు తేది. 28-12-89, వుడా ఆర్.సి.నెం.4397/86 హెచ్3 యొక్క ప్లాట్ నెం.13 & 14 లోని 533.33 చ॥గ॥లు లేదా 444.441 చ॥మీ॥లు (266.66 + 266.66 చ॥గ॥లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **మొత్తం స్థలమునకు హద్దులు: తూర్పు :** జయరామన్ వీధి, **పడమర :** ప్లాట్ నెం.6 &7, **ఉత్తరం :** ప్లాట్ నెం.12, **దక్షిణం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు.

**షెడ్యూలు-బి :** విస్తీర్ణం 533.33 చ॥గ॥ల మొత్తంలో 266.66 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా మొత్తంలో 66 చ॥గ॥లు లేదా 54.999 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో నిర్మించిన సాయిరత్న ఎన్‌క్లేవ్ అను పేరు గల భవనం మూడవ అంతస్తు నందు 1600 చ॥అ॥లు ప్లింత్ ఏరియా (కామన్ ఓపెన్ ఏరియాలు మరియు బాల్కనీలు మొ॥ వాటితో సహా), సెల్లార్ ఫ్లోర్ నందు ఎక్స్‌క్లూజివ్ కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.1 యావత్తు ఆస్తి. **ఫ్లాట్‌నకు హద్దులు: తూర్పు:** ఓపెన్ స్పేస్, **పడమర :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఓపెన్ స్పేస్.

తేది :10-04-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి : సిడిపిఓ ప్రసన్న



నెల్లిమర్ల,ఏప్రిల్ 15 ప్రభాతవార్త

పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ సిబ్బంది విజయవంతం చేయాలని ఐసిడి ఎస్ విజయనగరం సిడిపిఓ జి.ప్రసన్న అన్నారు. మండలంలో సారిపల్లి సెక్టార్ పరిధిలోని కొత్తపేట అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సిడిపిఓ ప్రసన్న ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే గర్భిణీల వివరాల నమోదుచేసే విధానం గురించి స్పష్టం చేశారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే బంగారు బిడ్డలకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. గర్భిణీలు అంగన్‌వాడీ కార్యకర్తల, వైద్య సిబ్బంది, ఎఎన్ఎం, ఆశ వర్కర్ల సలహాలు పాటించాలని అన్నారు. పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా 8వ రోజు గర్భిణీల గృహ సందర్శన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బి.శారద, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

## అనాధ చిన్నారులకు కర్బూజా పండ్ల పంపిణీ



నెల్లిమర్ల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండలం లోని తంగుడుబిల్లి, ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యా యుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శివుకు బంగారయ్య,విఆర్ఓ చింతల రామలక్ష్మి దంపతులు సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. రైన్‌బో అనాధాశ్రమంలోని సుమారు 75 మంది చిన్నారులకు కర్బూజా పండ్లను వితరణగా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా బంగారయ్యమాస్టారు, రామలక్ష్మి దంపతులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో సామాజిక న్యాయాన్ని, దేశ సమగ్రతను చాటిచెప్పిన భరతజాతి ముద్దుబిడ్డ డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు.

## జయ ధ్వని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

బొబ్బిలి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

జయ ధ్వని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరమ్మ కాలనీలో ఉచిత మెడికల్ క్యాంపు ట్రస్ట్ చైర్మన్ కోట సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ క్యాంప్‌లో పేదలకు ఉచితంగా మందులు అందజేశారు. పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు అనంతరం. వారికి కావలసిన భోజన సౌకర్యాలు కల్పించామని ఆయన తెలియజేశారు.

## వేసవి అపరాల సాగుతో పంట మార్పిడి ప్రయోజనాలు



పాచిపెంట, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

మండలంలో రబి సీజన్లో మొక్కజొన్న వేసిన తర్వాత మరల ఖరీఫ్ సీజన్ మొక్కజొన్న వెయ్యటానికి 70 నుండి 80 రోజుల వ్యవధి ఉంటుందని ఈ సమయంలో పెసర లేదా మినుము వేసుకుంటే పంట మార్పిడి ప్రయోజనాలను కొంతవరకు సాధించవచ్చు నని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. మండలంలో మంగళవారం పాంచాలి గ్రామంలో రైతులు పాంచాలి ఈశ్వరరావు కలువలపల్లి సోంబాబు క్షేత్రాలలో వేసవి పెసర, మినుము విత్తనాలను చెల్లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి అపరాల సాగుతో అదనపు ఆదాయం వస్తుందని ఈ ఆదాయంతో వచ్చే ఖరీఫ్ సీజన్‌కు పెట్టుబడి కలిసి వస్తుందని వేసవి అపరాలు సాగు ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీను దినేష్ బాలకృష్ణ గణేష్ అనిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థకు ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం



కురుపాం, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

ఓటును ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ విప్పు కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. మంగళవారం కురుపాం మండలం, పెదగొత్తిలి పంచాయితీలో కోలిసగూడ, ఆరికకొరిడి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన స్కూలు కాంపౌండ్ వాల్స్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అనంతరం పెదగొత్తిలి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ తాడంగి లోకనాథం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అంతకుముందు పెదగొత్తిలి గ్రామంలో ఎమ్మెల్యేకి మహిళలు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. సమావేశం అనంతరం ప్రజలనుండి వినతులను స్వీకరించారు . మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, స్థానిక సర్పంచ్ తాడంగి లోకనాథం, మాజీ ఎంపీపీ రమణమూర్తి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు రంజిత్ కుమార్ నాయక్, మాజీ సర్పంచ్ బి అనసూయ, మాజీ ఎంపీటీసీ ఎన్ పద్మావతి, కూటమి నాయకులు సింహాచలం విష్ణు కుమార్ చందన రామ కృష్ణ, శంకర్, రామకృష్ణ, ఎంపీడీఓ ఉమామహేశ్వరి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిండ బదిలీ అనేది ఒక నూతన ప్రక్రియ

### రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్య నిర్వహణ అధికారి డా.ఎం.శ్రీనివాస్‌రావు



రామభద్రపురం, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

రామభద్రపురం మండలం పరిధిలో గల గ్రామం జన్నివలసపురం రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా.ఎం.శ్రీనివాసరావు పిండ బదిలీ పద్ధతి ద్వారా ఉత్తరాంధ్రలో మొదటి గిరి జాతి ఆవు దూడను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. జిల్లా సంయుక్త సంచాలకులు డా.వైవి రమణ కార్య నిర్వహణ శాఖ అధికారి డివిఎల్‌డిపి డా.జి.రాధాకృష్ణ ఉప సంచాలకులు డా.దామోదర్‌రావు సహాయ సంచా లకులు దక్షుల్ల విష్ణు పరిశీలించారు. డా.ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గల పశు వైద్యులకు ఇప్పటివరకు 350 పశు వులకు పిండ బదిలీ ప్రక్రియ 45 మందికి శిక్షణ ఇప్పించడం జరిగింది. ఈ శిక్షణ ద్వారా 15 నుంచి 20% ఫలితాలు పొందారు మేలు జాతి దూడను ప్రత్యేకించి ఆడ దూడలను ఈ పద్ధతి ద్వారా పొందడం జరుగుతుంది. అరికతోట గ్రామంలో పిండ బదిలీ పద్ధతి ద్వారా చూలు కట్టిన పశువులకు డా.ఎం.శ్రీనివాస్ జిల్లా అధికారులు ద్వారా డా.సురేష్, జగదీష్ పశువుల దాణా సరఫరా చేశారు.

## కోళ్ల కుటుంబం అందరికీ మేలు చేస్తుంది : ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

ఎన్నికల్లో అయినా స్వచ్ఛందంగా అయినా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కోళ్ల కుటుంబం అందరికీ మేలు చేస్తుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మరోసారి స్పష్టం చేశారు. మంగళవారం ఎస్.కోటలోని పెద వీధిలో సింహాద్రి అప్పన్న ఆలయం ముందు షెడ్ నిర్మాణానికి సంబంధించి రూ.40,000 వేలను కోళ్ల విరాళాన్ని అందజేశారు.అదేవిధంగా గొల్లవీధిలో కృష్ణుని ఆలయం నిర్మాణానికి ఆమె రూ.10వేల విరాళాన్ని అందజేశారు. ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ నియో జకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కూటమి ప్రభుత్వం లోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఆమె తెలిపారు. ఎస్.కోటలో భీశెట్టి చారిటబుల్ ట్రస్ట్ పేట టీడీపీ సీనియర్ నాయకులు జిల్లేటి అప్పారావు బీశెట్టి అరుణ ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని ఎమ్మెల్యే కోళ్ల సందర్శించారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే కోళ్ల ఆమెను ప్రశంసించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, బిటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ కిరణ్, బిటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎ.చెల్లయ్య టీడీపీ నాయకులు కాపుగంటి వాసు, వాకాడ బాలు, పి.రాజు, బి.జ్యోతి పాల్గొన్నారు.

## పోషన్ పక్వడాలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన



లక్కవరపుకోట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

పోషన్ పక్వడా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎనిమి దవరోజు రంగరాయపురం గ్రామంలోని అంగన్వాడీ ఒకటి కేంద్రం పరిధిలో గల పిల్లల గృహసందర్శన చేసి పౌష్టి కాహారంపై ఆయా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువల గల ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలి ఆహారాన్ని పిల్లలకు ఎలా అందించాలనేది వివరించారు సూపర్ వైజర్ తల్లులకు వివరించారు. పౌష్టికాహారం లోపం వలనే పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారని చిన్నప్పటి నుంచి మంచి ఆహారాన్ని అందిస్తే వారిలో శారీరక మానసిక ఎదుగుదల బాగుంటుంది అని భాగ్య లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త గేదెల శేషకుమారి పాల్గొన్నారు.

## ఆదాయం ఫుల్ - సౌకర్యాలు నిల్.. ఇదీ సబ్ రిజిస్టర్ కార్యాలయం తీరు



శృంగవరపుకోట, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్ర బిందువైన ఎస్.కోటలో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కనీస వసతులు సౌకర్యాలు లేకపోవడంతో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. ప్రతీ ఏటా రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి సుమారు కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ ఇక్కడ తగిన వసతులు గానీ సౌకర్యాలు లేవు. ఎప్పుడో నిర్మించిన చిన్న భవనంలోనే సబ్ రిజిస్టర్ కార్యాలయం నడుస్తోంది.సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ల కోసం రోజూ ఎస్.కోట మండలంతో పాటు జామి,వేపాడ, లకవరపుకోట మండలాలు నుంచి వందలాది మంది వస్తుంటారు. రిజిస్టర్ కార్యాలయం ముందు చిన్న షెడ్ వేసి సరిపెట్టేశారు.చెట్లు నీడనే ప్రజలు విశ్రాంతి తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.ఇక కార్యాలయం వద్ద ఉన్న ఒకే ఒక్క మరుగుదొడ్డికి ఎప్పుడూ తాళం వేసే ఉంటుంది.మరి రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వారిలో ముఖ్యంగా మహిళలు వృద్ధులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు నానా అవస్థలు పడుతున్నట్లు తెలుస్తుంది.ఇప్పటికైనా రిజిస్ట్రేషన్ శాఖ స్పందించి రిజిస్ట్రేషన్ల కోసం వస్తున్న ప్రజలకు తగిన వసతులు సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## పండగ వాతావరణంలా పోషన్ పక్వాడా కార్యక్రమం

### వెయ్యి రోజుల సంరక్షణతో మాత్రమే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వగలమని ఐసిడిఎస్ సూపర్వైజర్ జె. లక్ష్మి వెల్లడి

మెరకముడిదాం, ఏప్రిల్15, ప్రభాతవార్త



మండలంలో ఉత్తరావిల్లి అంగన్వాడి నాలుగు సెంటర్లలో, బుధ రాయవలస మూడు సెంటర్లలో ఈనెల 8 నుండి నిర్వహిస్తున్న పోషన్ పక్వాడ పక్షోత్స వాలు కార్యక్రమంలో భాగంగా సంయుక్త పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ జె. లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఓ పండగ వాతావరణంలా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ వెయ్యి రోజుల తల్లి బిడ్డల సంరక్షణ కోసం గర్భిణీ బాలింతలకు ఓటిఆర్ ద్వారా నమోదు చేయడం, బిడ్డకు వ్యాధినిరోధక శక్తి కోసం ఐరన్,కాల్షియం మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. ఇంటిదగ్గర సమతుల్య ఆహారం తీసుకోవడమే కాకుండా, అంగన్వాడీ కేంద్రాల్లో ఇస్తున్న పౌష్టికాహారాన్ని కూడా తీసుకోవాలని తెలిపారు. ఉత్తరావల్లి అంగన్వాడి కార్యకర్తలు టి. మాలతి, జె. జ్యోతి, టి లత, ఐ లోకేశ్వరి, బుధ రాయవలస అంగన్వాడి కార్యకర్తలు ఎ.పార్వతి, డి.మల్లీశ్వరి, ఎం గౌరమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## విద్యుత్ సర్క్యూట్‌తో క్వారీ లారీ దగ్ధం

### చాకచక్యంగా ప్రమాదం నుంచి తప్పుకున్న డ్రైవర్ క్లీనర్



పాచిపెంట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ఏజెన్సీ ముఖద్వారమైన పూడి నుండి కే రంగి వరకు బీటీ రోడ్డు నిర్మాణం కొరకు వెట్ మిక్స్ లారీతో తీసుకు వెళ్తుండగా పనుకువలస జంక్షన్ వద్ద విద్యుత్తు వైర్లు లారీకి తాకడంతో విద్యుత్ సర్క్యూటై లారీ పూర్తిగా మంటలు రావడంతో డ్రైవరు క్లీనర్ అప్రమత్తమై లారీ నిలిపివేసి రోడ్డు మీదకు దూకు వేయడంతో వారి ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషయం సాలూరు ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేసి ఫైర్ ఇంజన్ రావడంతో మంటలను అదుపు చేశారు. లారీ పూర్తిగా టైర్లు ఇంజన్ పూర్తిగా కాళీ బూడిద అయిందని పరిసరాలు ప్రయాణించే ప్రయాణికులు తెలిపారు. కేవలం లారీ బాడీ మాత్రమే మిగిలింది. కేరింగి బీటీ రోడ్ నిర్మాణం కొరకు ఎట్ మిక్స్ లారీలతో కింద నుంచి ఏజెన్సీ రోడ్ నిర్మాణం కొరకు కాంట్రాక్టు తీసుకెళుతున్నారు. ఈ సంఘటన చోటు చేసుకోవడం కాంట్రాక్టర్‌కి తీవ్ర నష్టం వాటిల్లినట్లు పలువురు అంటున్నారు. ఈ రహదారి నిర్మాణం ఐటిడిఏ ఇంజనీరింగ్ శాఖ పరివేక్షణలో నిర్వహిస్తున్నారు.

## భూ కబ్జా వివాదమే హత్యాయత్నానికి కారణం : డీఎస్ పి భవ్యరెడ్డి



రామభద్రపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ధనంజయపై హత్యాయత్నం రామభద్రపురం మండల కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగిన జనసేన నాయకుడు మహంతి ధనంజయ నాయుడుపై అదే గ్రామానికి చెందిన బోని అక్కు నాయుడు హత్యాయత్నం చేయబోయాడు మండల కేంద్రంలో పశు వైద్యశాల స్థల విషయంలో ధనంజయ పోరాటం సాగించారు పాటు హైకోర్టులో పిటిషన్ వేయించారు ఆ స్థలం ఒక నాయకుడు కబ్జా చేయడంతో కోర్టు ఆశ్రయించాడు. అప్పటినుంచి అతనిపై కక్ష పెంచుకుని అతని హత్య చేస్తే ఆ స్థలం క్లియరెన్స అవుతుంది. ఆశతో మద్యం మత్తుతో అతను తలపై దాడి చేసి చంపబోయాడు వేనుక భాగంపై కత్తితో నరకడంతో బాగా గాయం అయింది. ఈ విషయం పోలీసులకు తెలియడంతో వెంటనే స్పందించి బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుండి విజయనగరం తరలించారు హత్య యత్నం ఘటన స్థలంలో ముద్దాయి ఉపయోగించే కత్తి ని మేడలో గొలుసు ను చెప్పులు సిజ్ చేసి ముద్దాయిని కోర్టు కు తరలించి నట్టు డీఎస్ పి భవ్య రెడ్డి చెప్పిరి ఈమె నిర్వహించే విలేకరుల సమావేశంలో సి ఐ నారాయణ రావు ఎస్సై వెలమల ప్రసాద్ రావు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు అని తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

కురుపాం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



విద్యార్థులకు నియమాలు నిబంధనలపై కురుపాం మండలంలో గల కురుపాం, నీలకంఠాపురం పోలీస్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంగళవారం కురుపాం బస్టాండ్ వద్ద ఎస్సై పి నారా యణరావు ఆధ్వర్యంలో కురుపాం ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు ట్రాఫిక్ నిబంధనలపై పలు అంశాలను వివరించి అవగాహన కల్పించారు. అలాగే మండ లంలో నీలకంఠాపురం పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నీలకంఠరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నీలకంఠాపురం బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో సిబ్బంది పాల్గొన్నారు.

## విద్వాన్ జూనియర్ కాలేజీకి పలువురు అభినందనలు




బొబ్బిలి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

బొబ్బిలి ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో విద్వాన్ కాలేజి అదిపత్యం స్పష్టంగా కనిపించింది. ఆనాటి నుండి ఈనాటి వరకు ఇంటర్‌లో వారి ఆదిపత్యంలో కొనసాగుతు వస్తుండటం విశేషం. వరుసుగా విజయకేతనం ఎగరవేస్తూ వస్తున్నారు 988 మార్కులు సాధించిన బి.దేలారాణీ, జి.మోహన్ రావు, 465 మార్కులు సాదించిన దీక్షా, పూజ్యతను పలువురు అభినందంచారు. అలాగే 900 మార్కులు పైబడిన వారు 71 మంది జూనియర్ ఇంటర్‌లో 400 మార్కులు పైబడిన వారు 86 మంది ఉండటం విశేషం. 'బొబ్బిలిలో ఎన్నో కాలేజీలు ఉన్నప్పటకీ విద్వాన్ కాలేజీ ఆధిక్యం ఎవరూ తగ్గించలేకపోయారు. ఇంతటి విజయాన్ని సాధించిన కాలేజి కరస్పాండెంట్ మరిపి వేణుగోపాల్ మరియు ధర్మారావుతో పాటు సిబ్బందిని అభినందించారు.

## వైద్య సేవలు మెరుగుపరచాలి : జిల్లా వైద్యాధికారి జీవనరాణి



దత్తిరాజేరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు వైద్య సేవలును మెరుగుపరచాలని జిల్లా వైద్యాధికారి జీవనరాణి అన్నారు మంగళ వారం దత్తిరాజేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు కేంద్రంలో ఉన్న అన్నీ రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు సిబ్బంది పనితీరుపై ఆరాతీశారు ఆరోగ్య కేంద్రానికి.రోజుకీ. ఎన్ని ఓపీలు వస్తున్నాయి ఎన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారని ప్రాథమిక వైద్యులు డాక్టర్ సతీష్ కుమార్‌ని అడిగి తెలుసుకున్నారు గర్భిణీలుకు అత్యవసర సమయంలో వైద్య సేవలు అందించాలన్నారు అన్ని వ్యాధులకు సంబంధించిన.టీకా మందులు కేంద్రంలో ఎల్లప్పుడూ ఉంచాలని కాలం చెల్లిన మందలను. బైటకు విసిరేయాలని ఫార్మసిస్టరుపై. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పనితీరు బాగుందని సంతృప్తి చెందారు.

## సమస్యల పరిష్కారానికి సామూహిక రాయబారం...



చీపురుపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో గల శ్రీ వెంకట రామ పౌల్ట్రీస్ కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈనెల 16న సామూహిక రాయబారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్మిక సంఘాల ప్రతినిధులు మంగళవారం నాడు చీపురుపల్లిలో విలేకరులకు తెలిపారు. పౌల్ట్రీ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 8వ తేదీ నుంచి నిరసన తెలియజేస్తున్నప్పటికీ యాజ మాన్యం కనీసం పట్టించుకోకపోవడంతో ఇటువంటి కార్యక్రమాల్ని చేపడుతున్నట్లు కార్మికులు వివరించారు. అక్రమంగా తొలగించిన కార్మికులందరినీ డిసిఎల్ డైరెక్షన్‌కు లోబడి విధులకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక యువకులకే 75% ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాల ని ఈ మేరకు స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు కార్యాలయం వరకు సామూహిక రాయబారం (పాదయాత్ర) కార్యక్రమాన్ని చేపడుతున్నామని వారు వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను నిరసన తెలియజేస్తున్న టెంటు వద్ద విడుదల చేశారు. నాయకులు టివి రమణ,ఏ గౌరినాయుడు, ఐ.గురునాయుడు, టి. ఈశ్వరరావు, సూరిబాబు, గొల్లబాబు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## మే 12న పైడితల్లి అమ్మవారి దేవర మహోత్సవం

### ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎన్‌విడివి ప్రసాద్



విజయనగరం, ఏప్రెల్ 15, ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి దేవర మహోత్సవాన్ని మే 12న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ కెఎన్‌విడివి ప్రసాద్ తెలిపారు. తన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేవర ఉత్సవం గురించి వివరించారు. మే 12వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు పైడితల్లి అమ్మవారి వనం గుడివద్ద భారీ ఊరేగింపు ప్రారంభమై, గంట స్థంభం మీదుగా హుకుంపేట చేరుకుంటుందని తెలిపారు. తిరిగి రాత్రి 10 గంటలకు హుకుంపేట లోని అమ్మవారి చదురు వద్ద పూజల అనంతరం బయలుదేరి, మంగళవారం ఉదయానికి మూడు లాంతర్లు సమీపంలోని అమ్మవారి చదురుగుడికి చేరుకుంటుందని చెప్పారు. ఈ ఉత్సవంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పైడితల్లి ఆలయ సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు మాట్లాడుతూ, అమ్మవారి దేవర ఉత్సవాన్ని సంప్రదాయబద్ధంగా, అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

## దాడిలో గాయపడ్డ జన సైనికుడ్ని పరామర్శించిన పడాల అరుణ



గజపతినగరం, ఏప్రిల్15, ప్రభాతవార్త

కత్తితో జరిగిన దాడిలో గాయపడ్డ రామభద్రపురం గ్రామ జన సైనికుడు ధనుంజయను మాజీ మంత్రి, జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ మంగళవారం పరామర్శించారు. విజయనగరం తిరుమల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జన సైనికుడు ధనుంజయను కలిసి ధైర్యం చెప్పారు. ధనంజయకు పార్టీ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా పడాల అరుణ అన్నారు. వైకాపా కార్యకర్తలు కత్తితో చేసిన ఈ దాడిపై జిల్లా ఎస్పీ, కలెక్టర్కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల అధ్యక్షుడు మునకాల జగన్, మండల లక్ష్మునాయుడు, బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ గిరిడ అప్పలస్వామి ఉన్నారు.

## మే 10న జాతీయ లోక్ అదాలత్



పార్వతీపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడానికి, వివాదాలను ముందు దశలోనే పరిష్కరించడానికి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా కమిటి అధ్యక్షులు ఎస్ . దామోదర రావు మంగళవారంతెలిపారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి మే 10వ తేదీన మొదటి జాతీయ లోక్ అదాలత్ జిల్లా కోర్ట్ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు లోక్ అదాలత్ ద్వారా ప్రజలు పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. లోక్ అదాలత్‌లో బాధితులకు న్యాయం త్వరగా లభించే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క కక్షిదారుడు వినియోగించుకుని లబ్ది పొందాలని ఆయన తెలిపారు.

## అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం



గరివిడి ఏప్రిల్,15 ప్రభాతవార్త

అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం వాటిల్లింది. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షంతో ప్రధానంగా జీడీ మామిడిపంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికందే పంట నేల రాలడంతో రైతన్న మోముల్లో దిగులు చోటు చేసుకుంది. మామిడి కాయలు పరిపక్వానికి వచ్చే స్థాయిలో ఉన్న నేపథ్యంలో నేల రాలడంతో రైతుకి తీవ్ర నష్టం జరిగింది. వఈ దశలో ప్రకృతి కన్నెర్రతో మామిడి రైతుకి నష్టం వాటిల్లడంతో వారిలో దిగులు చోటుచేసుకుంది.

## ఆశ వర్కర్స్‌కి సిహెచ్ డబ్ల్యులకు వేతనాలు పెంచాలి

పార్వతీపురం, ఏప్రిల్15, ప్రభాతవార్త



ఆశ వర్కర్స్ కి సిహెచ్ డబ్ల్యులకు వేతనాలు పెంచాలి ఒప్పంద జీవోలను అమలు చేయాలి అని ఏపీ ఆశ వర్కర్స్, సిహెచ్డబ్ల్యు యూనియన్ రాష్ట్ర నాయకులు కే.ధనలక్ష్మి అన్నారు. మంగళ వారం ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్య క్షులు కే.గౌరీ అధ్యక్షతన జరిగిన సదస్సులో రాష్ట్ర నాయకులు ధనలక్ష్మి మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ఏర్పడి 20సం.లు అయిందని అనేక సమస్యలు పరిష్కారం కోసం పోరాడి సాధించామని అన్నారు. ప్రధా నంగా ఒకప్పుడు ఆశా వర్కర్లకి పనికి తగ్గ పారితోం నుండి పదివేల రూపాయలు వేతనం సాధించామ న్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు రూ.400 నుండి 4 వేల వేతనం సాధించాం అని అన్నారు. కానీ వీళ్లకు కనీస వేతనం అమలు కావడం లేదని అన్నారు. ఆ సంఘం గౌరవ అధ్యక్షులు కార్యదర్శి శివాని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు డి రమణా రావు, సిఐటియు నాయకులు బివి రమణ, ఆశలు సిహెచ్‌డబ్ల్యులు పాల్గొన్నారు.

## విద్యార్థిపై దాడిని ఖండించిన విద్యార్థి సంఘాలు



మక్కువ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం పరిధిలో గల అనస భద్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు స్కూల్లో ఆదివారం రాత్రి 8గంటలు నుండి 12:30 వరకు విద్యార్థుల అందరిపై పైశాచికంగా ఇబ్బందికర ఆస నాలు వేయించి కర్రతో దాడి చేయడం జరిగింది. ఈ దాడికి సంబంధించిన విషయాలను విషయాలను పేరెంట్స్కు తెలియజేస్తే మీ తల్లిదండ్రులకు తెలియజేస్తే టీసి ఇచ్చి పంపిస్తారని బెదిరించడం జరిగింది ఇవ్వడం జరింగింది. ఆదివారం రోజున అక్కడ పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్త అనే వర్కర్ బట్టల దొంగలించారని నెపంతో అదే రోజు రాత్రి 8 నుండి 12:30గంటల వరకు విద్యార్థులపై దాడి చేశాడు. ఈ విషయాన్ని సోమవారం సాయంత్రం తీసుకున్న తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ తల్లిదండ్రులు సభ్యులందరూ బయలుదేరి మంగళవారం ఉదయం 10గంటలకు చేరుకొని ప్రిన్సిపాల్ త్వరగా ప్రిన్సిపాల్‌కి నాకేమీ తెలియదని సమాధానం చెప్పడం జరిగింది. దానికి తల్లిదండ్రులు ఆడపిల్ల బట్టలు మగ పిల్లలు ఎలా తీస్తారని వాళ్ళు తీయవలసిన పని ఏముందని అడిగి ఉన్నారు. సదరు ఉపాధ్యాయుడు ప్రిన్సిపాల్ మాటలకు ఏకే భవించని తల్లిదండ్రులు ఈ ఘటనపై ఐటిడిఏ పిఓ, కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని అటువంటి ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలని కోరనున్నట్లు మీడియాతో తెలియజేశారు.

## నాటు సారాతో పట్టుబడిన నలుగురు వ్యక్తుల అరెస్టు : సీఐ శ్రీనివాసులు



కురుపాం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

నాటు సారాతో పట్టుబడిన నలుగురు వ్యక్తులకు అరెస్టు చేసినట్లు కురుపాం ఎక్సైజ్, ప్రోబిహిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. కురుపాం మండలం గుమ్మ చాపరాయిగూడ వద్ద తనిఖీలు చేయగా 30 లీటర్ల నాటు సారాతో బిడ్డిక శ్రీనును పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఒరిస్సా గ్రామం సందుబడి గ్రామానికి చెందిన మందంగి గోపాల్ వద్ద సారాను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలుపగా అతనిపై కూడా కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే కురుపాం గ్రామానికి చెందిన కలప రాజేష్ వద్ద 100 నాటుసారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇతనికి విచారించగా రేగులపాడు గ్రామానికి చెందిన విండో అనే వ్యక్తి వద్ద తాను కొనుగోలు చేసినట్లు తెలపగా బిందువును కూడా విచారించి అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు సిఏ.శ్రీనివాసరావు తెలిపారు.

పబ్లిక్ నోటీసు
ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి. నెం ABC - CS/006/2015
HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.
ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిష్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
|---|---|---|
| 1 | Sri Saripalli V S S N Sarma ,GI.No:92759 S/o S Venu Gopal Rao Smt Saripalli Anuradha GI.No:68967 W/O S V S S N Sarma #11-75,T V COLONY,Opp Govt Hospital, Simhachalam,Gopalapatnam Visakhapatnam-530027 Ph:7799607770,9290240222 | The property which is an extent of undivided and unspecified site of 26.25 Sq.yards out of 8954 Sq.Yards of RCC residential apartment building under the name and style of " Dolphin Heights", Ground floor, A4 Block, Flat No:A4/111, D.No:27-23-1 Lane, With plinth area of 600 sft (including common area), 80 sft car parking, in R.S Nos:817/138P, 139,140 & 817/78(P), South Ward, ward No. 27, Asst No: 1093066025, Situated at Lakshmi Sagaram @ Yerra cheruvu Jaladharam, Dasannapeta, Maharajupeta, Vizianagaram District-535002. Value: Rs. 20.87 Lakhs. |

VIZIANAGARAM
Date: 15.04.2025

Branch Manager
M V N MURTY
Cell: 9281029462/8555833588

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



కవిటి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

కవిటి మండలం కొత్తపుట్టుగ గ్రామానికి చెందిన నర్తు నేతాజీ (27) కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నాడు. ఇతని తండ్రి కొన్నేళ్ల క్రితం మరణించగా కుటుంబ పోషణ భారం వృద్ధురాలైన తన తల్లి మీద పడడమే కాకుండా నూరేళ్లు బతకాల్సిన కుమారుడు ప్రాణాంతకమైన వ్యాధి బారిన పడడం ఆ తల్లి హృదయం తల్లడిల్లి తన సొంత కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చింది. కానీ చికిత్స కోసం దాదాపు పది లక్షల వరకు ఖర్చవుతుందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అంత ఖర్చు భరించలేని సదరు కుటుంబీకులు సహాయం కోసం అర్థిస్తున్నారనే విషయం తెలుసుకున్న కవిటి మండలం బైరిపురం గ్రామానికి చెందిన యువతి, యువకులు, గ్రామస్తులు మూడు రోజుల్లో దాదాపు 67,600 రూపాయలు సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంత పెద్ద మొత్తం సహాయం చేసిన బైరిపురం గ్రామం యువతి, యువతకు మరియు గ్రామస్తులకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఇంకా ఎవరైనా దాతలు స్పందించి బాధిత యువకునికి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయవల్సిందిగా సామాజిక మాధ్యమాలు ద్వారా, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా గ్రాముస్తులు కోరుతున్నారు.

## బస్ షెల్టర్‌కు ప్రారంభోత్సవం

కంచిలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



కంచిలి మండలం పోలేరు పంచాయతీ ఆంధ్ర-ఒరిస్సా బోర్డర్‌లో గల గంగాధరపురం గ్రామంలో సాధారణ సంఘ ఎంపీపీ నిధులు 5లక్షల వ్యయంతో బస్ షెల్టర్ నిర్మాణం పూర్తి చేసుకుని సర్పంచ్ బల్ల చారుమతిదేవి, తిరుపతిరావుల ఆధ్వర్యంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి,శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మాజీ ఎఎంబి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాశి ధర్మారావు, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మాజీ ఎఎంబి మెంబర్ తలగాన తిరుపతిరావు, మాజీ సర్పంచ్ ప్రతినిధి గుమ్మడి గోపాలరావు, ముంగారి రఘునాథ్, ముంగారి నందేష్, చిన్నారావు, బుడ్డెపు మోహన రావు, లోహిదాస్, మోహనరావు, కేశవరావు, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ ఎల్ట్రికికల్ ఒకేషనల్ కోర్సులపై విద్యార్థులకు ఇంటర్న్‌షిప్



కొత్తూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తూరు లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహించినట్లు కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎ.గోవింద రావు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రికల్ ఒకేషనల్ కోర్సులకు సంబంధించి ఇంటర్న్‌షిప్ నిర్వహించారు. కొత్తూరులోని అయ్యంగారు బేకరీ, విశాఖ బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్‌లో ఫుడ్ ప్రాసెసింగ్, నిఖిల్ ఎలక్ట్రికల్ సెంటర్‌లో ఎలక్ట్రికల్‌కు సంబంధించి ఇంటర్న్‌షిప్ విజయవంతంగా జరిగిందని ప్రధానోపాధ్యాయులు వివరించారు. అలాగే ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ కోర్సులు పాఠశాలలో ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, ఈ కోర్సులు అభ్యసించిన వారికి భవిష్యత్తులో మంచి ఉద్యోగావశాకాలు ఉంటాయని ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్స్ శిమ్మ భరత్‌కుమార్, వావిలాపల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిరీస్ విడుదల

టెక్కలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

భారతదేశంలో తన గేమ్ ఛేంజింగ్ ట్యూన్ సిరీస్ 2ని లాంచ్ చేసినట్లు జెబిఎల్ ప్రకటించింది. ఇది రోజువారీ ఆడియో అనుభవాలకు అదనపు పొర లయను జోడిస్తుందని హామీ ఇస్తుంది. కొత్త సిరీస్ మూడు విభిన్న శైలులను పరిచయం చేస్తోంది. బడ్స్ 2, బీమ్ 2, ఫ్లెక్స్ 2 ప్రతి ఒక్కటి విభిన్న జీవనశైలి ప్రాధాన్యతలు మరియు శ్రవణ అనుభవాలకు సరిపోయేలా రూపొందించబడింది. ట్యూన్ 2 సిరీస్ అడాప్టివ్ నాయిస్ క్యాన్సిలింగ్, మెరుగైన డ్రైవర్లు మరియు స్పేషియల్ సౌండ్ వంటి మొదటిసారి ఫీచర్లతో ఆడియో ఎక్సలెన్స్ యొక్క కొత్త యుగానికి జెబిఎల్ నాంది పలుకుతుంది.

## అధునాతన ఫీచర్

గార, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లో భద్రత, సౌకర్యం సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్‌గ్రేడ్‌లను ప్రవేశపెట్టినట్లు టీకేఎం సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ హెడ్ వరీందర్ వాధ్వా తెలిపారు. ఈ మేరకు అర్బన్ క్రూయిజర్ వాహనాల శ్రేణి ర్యాలీని ఆయను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి సెల్ఫ్ చార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ ఎస్ యూవీగా గుర్తింపు పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇప్పటికే 1 లక్ష వాహనాల అమ్మకాల మైలురాయిని దాటిందన్నారు. ఇది దాని వినూత్న సాంకేతికత, అసాధారణమైన ఇంధన సామర్థ్యం, శక్తివంతమైన పనితీరు, ప్రీమియం డ్రైవింగ్ అనుభవంతో హృదయాలను గెలుచుకుంటూనే ఉందన్నారు.

## అగ్నిప్రమాద నివారణ పద్ధతులు పాటించాలి..


### అగ్నిమాపక అధికారి పిఆర్‌రెడ్డి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

అగ్నిప్రమాద నివారణ పద్ధతులు పాటిం చడంలో గల మెలకువలు తెలుసుకోవా లని స్థానిక అగ్నిమాపక ఇన్‌చార్జ్ అధికారి పీ.ఆర్. రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా మంగళవారం కొత్తపేట జంక్షన్, కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డుపై అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా మంగళారం కొత్తపేట జంక్షన్, కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డుపై అగ్నిమాపక సిబ్బంది చేసిన విన్యాసాలు చూసిన ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సాధారణంగా మండే వస్తువులు దూరంగావేయాలి. విద్యుత్, గ్యాస్ తదితర వస్తువులు ఐఎస్ఐ మార్కు ఉన్న వస్తువులు మాత్రమే కొనుగోలు చేయాలి. ముఖ్యంగా ఇంట్లో చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు ఇతర మండే పదార్థాలు అందుబాటులో ఉంచవద్దన్నారు. అలాగే ఇంట్లో నీటిని ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు వంట గదిలోకి వెలుతురు ఉండేటట్లు చూసుకోవాలని, గ్యాస్ లీకవతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపి వేయాలని, అటువంటి సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్ ఆఫ్ ఆన్ చేయవద్దని అన్నారు. అలాగే వంట గదిలో కిరోసిన, గ్యాస్ అదనంగా ఉంచకూడదన్నారు. అగ్నిమాపక సిబ్బంది ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు గూర్చి దుకాణదారులకు, వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోడపత్రికలను పంపిణీ చేశారు. అగ్నిమాపక సిబ్బంది కె.విశ్వనాథం, ఎం.ధనుంజయ తదితరులు ఉన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు కరపత్రాలు ఆవిష్కరణ


సీతంపేట, ఏప్రిల్ 15 ప్రభావార్త




అగ్నిమాపక శాఖ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే వారోత్సవాలు దృష్టిలో పెట్టుకుని ఐటీడీఏ పీఓ యశ్వంత్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. మంగళవారం తన కార్యాలయంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది పులిపుట్టి భారతి ఇంటర్నేషనల్ పాఠశాల స్కౌట్స్ మరియు గైడ్స్, గ్లోబల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ గేదెల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. పీఓ మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు సంభవించేట ప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు వంటి అంశాలను పాఠశాలకు చెందిన విద్యార్థులకు వివరించాలన్నారు. స్కౌట్స్ మాస్టర్ ఆర్.శ్రీను పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక తనిఖీలు

వీరఘట్టం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



ఐటిడిఏ పీఓ ఆదేశాల మేరకు వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పరిసర గ్రామీణ ప్రాంత గర్భిణీ స్త్రీలకు, పాలకొండ ఏరియా ఆసుపత్రి డాక్టర్ రౌతు భారతి, వీరఘట్టం పిహెచ్‌సి డాక్టర్ బొడ్డేపల్లి ప్రదీప్‌కుమార్‌లు 55 మంది గర్భిణీలకు మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఇందులో 15 మంది హై రిస్క్ గర్భిణీలుగా గుర్తించారు. వీరందరికీ ప్రత్యేక సలహాలు సూచనలను వారు అందించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలందరికీ డ్రై ఫ్రూట్, నువ్వ ఉండలు, పౌష్టికాహారం శ్రీగురజాడ విద్యాసంస్థల అధినేత జీవి స్వామినాయుడు తల్లిదండ్రులు గుంట్రెడ్డి జగ్గునాయుడు, గౌరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వితరణ గావించారు. ఇందులో వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది మరియు శ్రీసత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా సంస్థ కమిటీ సభ్యులు, వీరఘట్టం సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులాహ్వానం

### ఏపీ ఎస్సీ పిసిఆర్ సభ్యులు సీతారాం



ఆముదాలవలస, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లాలో ప్రతిభ కనబర్చిన 5-18 ఏళ్లు (31 జూలై 2025) లోపు వయస్సు గల బాలల నుంచి కేంద్ర ప్రభుత్వ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, జాతీయ ప్రధానమంత్రి రాష్ట్రీయ్ బాల్ పురస్కారాలను ప్రదానం చేసేందుకు ధరఖాస్తులను ఆహ్వానిస్తుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (పీఎస్సీపిసిఆర్) సభ్యులు గొండు సీతారం తెలిపారు. మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం,విద్య, ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సంగీతం, నృత్యం,పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైనవాటిలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత సంతతికి చెందిన ఆసక్తిగల బాలలు ఈ ఏడాది జూలై 31 తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులను పంపించాలని సూచించారు. కేంద్రం నియమించిన కమిటీ ద్వారా పరిశీలించి, ఎంపిక కాబడ్డ బాలలకు న్యూఢిల్లీలో 2026 జనవరిలో దేశ రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని జ్ఞాపికను అందజేయనున్నారని చెప్పారు. మన రాష్ట్రంలో ప్రతిభ గల ఆయా రంగాల బాలలను వెన్ను తట్టి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీఎస్సీ పిసిఆర్) రాష్ట్రంలోని వివిధ శాఖల ద్వారా వీటిపై విరివిగా అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, సదస్సులు నిర్వహించి ఆంధ్ర రాష్ట్ర బాలల ప్రతిభా పాఠవాలు దేశవ్యాప్తంగా ఇనుమడింపజేసేలా చర్యలు చేపట్టాలని తమ కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్లు సీతారాం తెలిపారు.

## పక్షులను రక్షిద్దాం అనే వినూత్న కార్యక్రమం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండలంలోని దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో మంగళవారం పక్షులను రక్షిద్దాం అనే వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వేసవిలో జలవనరులన్నీ ఇంకిపోవడం వలన త్రాగడానికి నీరు దొరకక పెద్ద సంఖ్యలో పక్షుల చనిపోతున్నాయి. వీటిని ఎలా రక్షించగలం అనే దానిపై విద్యార్థులలో అవగాహన కల్పించారు. ఈ మేరకు స్థానిక కుమ్మరివారితో మట్టిపాత్రలు తయారు చేయించి అవి విద్యార్థులు కొనేటట్లు ప్రేరేపించి ఇంటిపై కప్పులో నీటిపాత్రలను ఏర్పాటు చేసినట్లయితే ఎన్నో జీవ జాలాలకు, మూగజీవులకు ప్రాణదానం చేసిన వాళ్లమవుతామనే సదుద్దేశ్యంతో పక్షులను రక్షిద్దామనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం కోత చైతన్య మాట్లాడుతూ ఇది ఒక బృహత్తరమైన స్ఫూర్తిదాయకమైన కార్యక్రమమని, తద్వారా మనం ఎన్నో జీవరాశులకు ప్రాణదానం చేసినవారం అవుతామని, విద్యార్థుల్లో జీవకారుణ్యం, దయాగుణం అనే మంచి లక్షణాలు అలవడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి సుమారు 100 మంది విద్యార్థులు ముందుకు వచ్చి మట్టిపాత్రలు కొనుగోలు చేశారు. మట్టిపాత్రలు కొనుగోలు చేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులందరూ వీటిని మీమీ ఇంటి పైకప్పులపై కానీ, ప్రహరీగోడలపై కానీ ఏర్పాటు చేసి ప్రతిరోజు నిత్యం క్రమం తప్పకుండా వాటిని నీటితో నింపి పక్షులకు ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. మన పాఠశాలలో కూడా 5 చోట్ల ఇవి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మీరు మీ తోటి విద్యార్థులకు, గ్రామస్తులకు ఆదర్శప్రాయంగా ఉండి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి మీరు ఒక హరిత యోధుడుగా, బ్రాండ్ అంబాసిడర్‌గా ఉపయోగపడాలని ఇది ఒక ఉద్యమంలా రూపొందించాలని ఉద్బోదించారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మీకాంతం, నాగేశ్వరరావు, లక్ష్మి పార్వతి, రాము, ఉమ, చిన్నారావు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, దయాసాగర్, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వలస ఓటర్లును నిరోధించండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



వలస ఓటర్లును నిరోధించాలని తెలుగుదేశం పార్టీ 3వ వార్డు కౌన్సిలర్ పత్రి తవిటయ్య కోరారు. స్థానిక రోటరీ హాలులో నియోకవర్గస్థాయి బిఎల్ఓలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల నియామవళి ఓటర్ల నమోదుపై శిక్షణ ఇచ్చారు. రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి శిక్షణ అందజేశారు. ఫారం 6,7,8పై అవగాహన కల్పించారు. చాలా మంది ఓటర్లు నివశించిన ప్రదేశాల్లో ఓటు హక్కు వినియోగించుకోకుండా ఇతర ప్రదేశాలు,వార్డుల్లో వినియోగిం చుకుంటున్నారని అన్నారు. జనసేన నాయకులు దాసరి రాజు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్న ఓటర్లుకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆర్.చిట్టిబాబు, బిఎల్ఓలు ఓట్లు తొలగిస్తున్నారి చెప్పారు. ఈ సమావేశంలో ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట తహాశీల్దార్‌లు వెంకటరావు, మోహనావు, రమేష్, అప్పలస్వామిలు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



రత్తకన్న వద్ద బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. బహిరంగంగా మద్యం విక్రయిస్తున్న బొరివంకకు చెందిన దొళాయి సుకంతి వద్ద 7 మద్యం సీసాలు, కుసుంపురంనకు చెందిన కె.దుర్యోధన వద్ద పది మద్యం సీసాలతో అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే పెదిని శంకర్ అనే వ్యక్తి 48 ఒరిస్సా టిన్‌బీర్లు ద్విచక్ర వాహనంలో తరలిస్తుండగా సీజ్ చేసి అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## 21న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఈ నెల 21 సోమవారం పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వైకుంఠరావు చెప్పారు. మోడల్ స్కూల్ వెబ్‌సైట్‌లో అప్లికేషన్ ఐడి, పుట్టిన తేదీ నమోదు చేసి హాల్ టిక్కెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు. శనివారం స్కూల్ వద్దకు వివరాలతో వస్తే హాల్ టిక్కెట్ డౌన్‌లోడ్ చేసి ఇస్తామని చెప్పారు. ఉదయం 9.30లోపు పరీక్ష కేంద్రంలోకి హాజరు కావాలని కోరారు.

## నాకు న్యాయం చేయాలని తహాశీల్దార్‌కు మొర

ఆముదాలవలస, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



కృష్ణాపురం రెవెన్యూ పరిధి మెయిన్‌రోడ్డు వెంకటేశ్వర ఆలయం వద్ద ఉన్న నా ఇంటిని తొలగించి కొంత మంది దౌర్జన్యంగా అడ్డుకుంటున్నారని నాకు న్యాయం చేయాలని ఎమ్మార్వో, ఎస్సైల వద్ద వేడుకున్నాడు. గతంలో రెండు సార్లు తన ఆస్తిపై కొంత మంది దౌర్జన్యంగా ఇంటిని తొలగించి విద్యుత్ మీటరు మిగిలిన సామాగ్రిని ధ్వంసం చేశారని ఎంతో కష్టపడి ఆ స్థలాన్ని కొనుగోలు చేశానని వారి వద్ద విన్నవించారు. గతంలో రెండు సార్లు దౌర్జన్యం చేసినప్పటికీ పోలీస్ ఉన్నతాధికారి ఆదేశాలతో దౌర్జన్యం కారణంగా నిలువరించారని, తిరిగి తన స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకోవాలని ప్రయత్నిస్తుంటే దానిని అడ్డుకుంటున్నారని ఎమ్మార్వో రాంబాబు వద్ద మంగళవారం వాపోయాడు. సర్వే నెంబర్ 135లో 88.8 చదరపు గజాల స్థలాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు చలానా చెల్లించి సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో దస్తావేజు నెంబర్ 1370/2023 భోగి రాజేశ్వరమ్మ, సూర్య ఆనంద్‌ల నుంచి క్రయం పొంది ఉన్నానని, అక్కడ విద్యుత్ మీటర్ సర్వీస్ నెంబరు 14747 ఆనాడే ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆస్తితో సంబంధం లేనటువంటి వ్యక్తులను నాతో జత చేసి బైండోవర్ కేసులు నమోదు చేసేందుకు నోటీసు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ ధరఖాస్తులు రెవెన్యూ అధికారి, పోలీస్ వారితో పాటు ఎస్పీ గ్రీవెన్స్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు వెంకటరమణ తెలిపారు.

## ఇద్దరికి తీవ్ర గాయాలు



రేగిడి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండలం ఉంగరాడమెట్ట సమీపంలో మోటార్ సైకిల్‌పై నుంచి జారిపడి ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈఎంటీ మీసాల ఈశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఉంగరాడ గ్రామంకు చెందిన పల్లె నారాయణరావు పల్లె అప్పలనాయుడు ఉంగరాడ నుంచి మెట్టకు వస్తున్నప్పుడు మెట్ట సమీపంలో మోటార్ సైకిల్ అదుపు తప్పి పడిపోవడంతో వారిద్దరికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. సంఘటన చూసిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో స్థానిక 108 సిబ్బంది ఈఎంటీ ఈశ్వరరావు, పైలెట్ గర్భాపు నారాయణరావులు సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించండి

సంతబొమ్మాళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ఉపాధి వేతనదారులకు గిట్టుబాటు వేతనం అందేలా అలాగే ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధి సిబ్బందికి పలువురు నాయకులు కోరారు. సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురంలో మంగళవారం ఉపాధి పనులు పంచాయతీ పెద్దలు ప్రారంభించారు. తంగి రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ సర్పంచ్‌లు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావులు మాట్లాడుతూ ఇది పేదల కోసం ప్రవేశపెట్టిన కార్యక్రమం అని దీని ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నారు. చల్ల జగ్గారావు, అల్లు రమేష్, కూచెట్టి భానుప్రకాష్, ఉపాధి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## 6వ తరగతి ప్రవేశ పరీక్ష వాయిదా



జలుమూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

కరవంజి ఏపీ మోడల్ స్కూల్‌లో ఈ నెల 20న జరగబోయే 6వ తరగతి ప్రవేశ పరీక్షను ఈస్టర్ పండుగ సందర్భంగా 21వ తేదీ సోమవారంనకు వాయిదా పడిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. కావున 6వ తరగతి ప్రవేశ పరీక్ష రాయబోయే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు గమనించాలని ఆయన కోరారు.

## పలాస కాశీబుగ్గలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలి

నందిగాం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా పరిధిలో ఉన్న పలాస కాశీబుగ్గ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులను దృష్టిలో పెట్టుకుని ఇండోర్ స్టేడియాన్ని పలాస పట్టణంలో ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బద్రి సీతమ్మ యాదవ్ కోరారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ఇండోర్ స్టేడియం మంజూరుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ ప్రాంతానికి చెందిన క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో నైపుణ్యం చూపిస్తున్నారని వారికి అవసరమైన ఇండోర్ స్టేడియం లేకపోవడం వలన వారి నైపుణ్యం గుర్తించలేని పరిస్థితి ఉందన్నారు. మత్స్యకార గ్రామాలు అత్యధికంగా క్రీడాకారులు తన నైపుణ్య ప్రతిభను చూపిస్తుండడం వలన పలాస కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన క్రీడాకారులు తయారు చేయవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పార్లమెంట్ పరిధిలో ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టి సారించాలని కోరారు. దీనికి పూర్తి సహాయ సహకారాలను మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు చొరవ చూపాలని బద్రి సీతమ్మ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## గిరిజన సమస్యలపై పీఓకు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి వినతి

కొత్తూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు రెడ్డి శాంతి, కొత్తూరు మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపిపి) ఎస్.సావిత్రితో కలిసి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సీతంపేట ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి (పిఓ)ను మంగళవారం ఐటిడిఏ కార్యాలయంలో కలిశారు. ఈ మేరకు మండలంలోని పలు గిరిజన సమస్యల గురించి ఆయనతో ఆమె మాట్లాడారు. ప్రధానంగా వేసవి కాలం సందర్భంగా ఎండ తీవ్రత వలన చాలా గ్రామాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా నెలకొందన్నారు. అలాగే రహదారులు సౌకర్యం సరిగా లేకపోవడంతో కొన్ని గ్రామాలకు రేషన్ బియ్యం పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే పీఓ దృష్టికి తీసుకు వెళ్లారు. వీటితో పాటు చాలా చోట్ల గిరిజనుల వేలిముద్రలు తీసుకుని బియ్యం పంపిణీ చేయడం లేదన్న విషయాన్ని ఆమె పీఓకు వివరించారు. ఇదే సమస్యను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నా పట్టించుకునే దాఖలాలు లేవని ఆమె అన్నారు. ఇప్పటికైనా తమరు గిరిజన సమస్యలపై దృష్టి పెట్టి గిరిజనులకు తగిన న్యాయం చేయాలని ఆమె ప్రాజెక్ట్ ఆఫీసర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డిని కోరారు. అనంతరం పలు గిరిజన సమస్యలపై మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పీఓకు వినతిపత్రం అందజేశారు. ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డిని కలిసిన వారిలో ఎమ్మెల్యే రెడ్డి శాంతితో పాటు కొత్తూరు ఎంపిపి ఎస్.సావిత్రి, మండల వైకాపా కన్వీనర్ గండివలస ఆనందరావు, ఎంపిపి ప్రతినిధి ఎస్.రమేష్, పసుపురెడ్డి అశోక్‌లతో పాటు పలువురు గిరిజనులు ఉన్నారు.

## గర్భిణీలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



బిడ్డ గర్భంలో ఉన్నప్పటి నుంచి (270 రోజులు) పుట్టిన తర్వాత రెండు సంవత్సరాలు వరకు మొత్తం వెయ్యి రోజులు బిడ్డ పోషణ పెరుగుదల విషయంలో పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్ సూచించారు. పోషకాహారం పక్షోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన మండలం సీతన్నపేట అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బిడ్డలపై తీసుకోవల్సిన ఆహార నియమాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ హైమావతి, ఏసీడీపీఓ రూపలత, సూపర్‌వైజర్ సత్యప్రియ, రూప తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థంధ్వజస్తంభ నిర్మాణానికి తనయుడు భారీ విరాళం

కొత్తూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పరిధిలోని నిర్వాసిత గూనభద్ర ఆర్‌అండ్ ఆర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ భీమలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న విషయం అందరికీ తెల్సిందే. ఈ మేరకు అదే గ్రామానికి చెందిన కీ.శే.గూనాపు తవిటినాయుడు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు గూనాపు అప్పలరాజు రమాదేవి దంపతులు మరియు కుటుంబ సభ్యులు శ్రీశ్రీశ్రీ భీమలింగేశ్వర ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యమై తమ వంతుగా ఆలయ ధ్వజస్తంభం (గంటస్తంభం) నిర్మాణం కోసం 3.50 లక్షల రూపాయలు భారీ విరాళంగా అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తన తండ్రి స్వర్గీయ గూనాపు తవిటినాయుడు జ్ఞాపకార్థం భారీ విరాళం అందజేసిన గూనాపు అప్పలరాజు, రమాదేవిలతో పాటు వారి కుటుంబ సభ్యులకు స్వామి కరుణాకటాక్షములు, ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు, విరాళ కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై కరపత్రాలు పంపిణీ

వీరఘట్టం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండో రోజున మండల కేంద్రం వీరఘట్టంలో పాలకొండ అగ్నిమాపక శాఖ అధికారి జామి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలకు అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను అందజేశారు. అలాగే అగ్నిమాపక నీటి విన్యాసాలను కస్పావీధి జంక్షన్, తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు మరియు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతిపై కేసు నమోదు

సంతకవిటి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండలంలోని మందరాడ గ్రామానికి చెందిన బోనాలు లచ్చయ్య (78) శ్రీకాకుళంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్.గోపాల్ తెలిపారు. వివరాల్లోకి వెళితే లచ్చయ్య ఈ నెల 12వ తేదీన స్నానంకువెళ్లి తిరిగి వస్తుండగా సచివాలయం దగ్గర స్పృహతప్పి పడిపోయాడు. అతన్ని గ్రామంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా వారు శ్రీకాకుళం రిఫర్ చేయడం జరిగింది. శ్రీకాకుళం ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం చనిపోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వెల్లడించారు. లచ్చయ్య మృతదేహాన్ని సోమవారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

## యంత్ర పరికరాలను రైతులు వినియోగించుకోవాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

కమ్యూనిటీ హైలింగ్ సెంటర్‌ల్లో రాయితీపై అందించిన వ్యవసాయ యంత్ర పరికరాలను అద్దె ప్రాతిపదికన రైతులు వినియోగించుకోవాలని టెక్కలి ఏడీఏ బి.వి.తిరుమలరావు అన్నారు. మంగళవారం మండలం రేగులపాడు సచివాలయం పరిధిలో గల కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో అద్దెకు కావల్సిన పరికరాల వివరాలను నమోదు చేసుకుంటే వాటిని రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వేసవి దుక్కులకు రైతులు ఈ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, వీఏఏ కె.భవాని, ఎంపీటీసీ పట్ట సింహాచలం, రైతులు పాల్గొన్నారు.

16 -4pg9Cheli.qxd:16 -4pg9Cheli.qxd 1/1/02 7:23 AM Page 1




# రక్తపోటుకు కారణాలు..

ఒత్తిడి, డీహైడ్రేషన్, నిద్రలేమి మొదలైన వాటి కారణంగా తలనొప్పులు వస్తుంటాయి. అధిక రక్తపోటు కూడా తీవ్రమైన తలనొప్పికి కారణమవుతుంది.



పైగా ఇది మామూలుగా వచ్చే తలనొప్పులకు భిన్నమైంది. హైపర్‌టెన్సివ్ క్రైసిస్‌గా పిలిచే విపత్కర పరిస్థితికి దీన్ని సంకేతంగా భావించాలి.

సాధారణంగా అధిక రక్తపోటు ప్రత్యక్షంగా ఎలాంటి లక్షణాలనూ ప్రదర్శించదు. అయితే రక్తపోటు అధికంగా ఉన్నప్పుడు దానివల్ల తలనొప్పులు, తలతిప్పడం, అలసట, దృష్టి సంబంధ సమస్యలులాంటివి తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. మెదడులోని రక్తనాళాల్లో ఒత్తిడి పెరగడం వల్ల అధిక రక్తపోటు సంబంధిత తలనొప్పులు వస్తాయి. రక్తపోటు గణనీయంగా పెరిగినప్పుడు, మెదడులో రక్తనాళాల వ్యాకోచానికి దారి తీస్తుంది. దీంతో ఒత్తిడి, నొప్పి పెరుగుతాయి. రక్తసరఫరా మందగించడంతో మెదడు కణజాలానికి ఆక్సిజన్ లభ్యత తగ్గుతుంది. దీంతో తలనొప్పి వేధిస్తుంది. అధిక రక్తపోటు కారణంగా వచ్చే తలనొప్పి మామూలు తలనొప్పి, పార్శ్వపునొప్పి కంటే భిన్నమైంది. పొడుస్తున్నట్లుగా ఉండి, తల వెనకభాగంలో, కపాలం కింది భాగానికి కొంచెం పై భాగంలో నొప్పి ఉంటుంది. పట్టేసినట్లుగా, ఒత్తిడిగా అనిపిస్తుంది. కొంతమంది దీన్నే తలలో ఏదో తిరుగుతున్నట్లుగా అనుభూతి చెందుతారు. అధిక రక్తపోటుతో వచ్చే తలనొప్పులు ఉదయం నిద్ర లేస్తూనే తట్టుకోలేనంతగా బాధిస్తాయి. తల తిరుగుతున్నట్లుగా, కళ్లు మసకబారినట్లుగా అనిపిస్తుంది. అధిక రక్తపోటు రక్త ప్రవాహాన్ని ఆటంకపరుస్తుంది. దీంతో కంటిచూపులో ఆటంకాలు ఏర్పడతాయి. పెయిన్ కిల్లర్‌లతో ఈ సమస్యకు ఉపశనమం దొరకదు. రక్తపోటు విపరీతంగా పెరిగినప్పుడు వైద్య చికిత్స తీసుకుంటే మంచిది. ఇలాంటి సమయాల్లో నెమ్మదిగా శ్వాస తీసుకోవాలి. దీంతో రక్తనాళాలు ఉపశమని పొందుతాయి. రక్తపోటు తగ్గుతుంది. లేదంటే ఓ గ్లాసు నీళ్లు తాగాలి. దీంతో రక్త సరఫరా మెరుగవుతుంది. రక్తపోటు నియంత్రణ లోకి వస్తుంది. కండరాలు బిగుసుకుపోవడం కూడా తలనొప్పిని తీవ్రం చేస్తుంది. కాబట్టి కణతలు, మెడ, భుజాల భాగంలో నెమ్మదిగా మసాజ్ చేసినా కూడా రక్త సరఫరా మెరుగుపడుతుంది. అల్లం మొదలైన వాటితో చేసే టీలు సహజంగానే రక్తపోటును తగ్గించే గుణాన్ని లిగి ఉంటాయి. అరటిపండ్లు, పాలకూర, చిలగడదుంప, నారింజలులాంటి పొటాషియం ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. ★



పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యంపై అధిక స్క్రీన్ సమయం చెడుగా కనిపిస్తుందని ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిస్తోంది, దీన్ని పరిమితం చేయకపోతే పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని చెబుతోంది. ఈ సమయంలో తాజాగా సింగపూర్ ప్రభుత్వం ఈ విషయంపై కఠిన నిబంధనలను రూపొందించింది. అమేటంటే.. ప్రీస్కూల్ నుంచే పిల్లల స్క్రీన్ సమయాన్ని

# పిల్లలకు స్క్రీన్ సమయంలో పరిమితులు

తగ్గించాలి. దీనికోసం ఆయా స్థాయులకు తగ్గట్లు పిల్లలు నియమాలను పాటించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలి. వాళ్ల లైఫ్ స్టైల్‌ను తీర్చిదిద్దాలి. ఇకపై ఏడాదిన్నర నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు ఇంట్లో కేవలం పాఠ్యాంశాలు బోధించడానికి మాత్రమే స్క్రీన్ వినియోగించేలా చూడాలి. ప్రైమరీ, సెకండరీ స్కూల్ పిల్లలకూ ఇదే నియమం. తరగతి గదిలోకి ఫోన్‌తో ప్రవేశం లేదు. ఒకవేళ పాఠశాలకు తెచ్చినా వాటిని బయటే భద్రపరచాలి. తరగతిలో డివైస్ వినియోగం కూడా పరిమితం. అలాగే స్కూల్ తర్వాత స్కూల్ నిర్వాహకులు క్రీడలు, తోట పెంపకం వంటి పనుల్లో పిల్లలను నిమగ్నం చేయాలి. మూడు నుంచి ఆరేళ్ల పిల్లలకు రోజులో గంట మాత్రమే స్క్రీన్ సమయం ఉండేలా తల్లిదండ్రులు పరిమితి విధించాలి. స్కూల్ వర్క్ కలిపి కూడా ఇదే సమయాన్ని పిల్లలు వినియోగించేలా చూడాలి. 7 నుంచి 12 ఏళ్ల వయసు లోపువారు రెండుగంటలకన్నా ఎక్కువగా స్క్రీన్ ముందు ఉండకూడదు. మొబైల్స్, సోషల్మీడియాపట్ల ఆసక్తి పెరగకుండా పెద్దవాళ్లు ఓ కన్నేసి ఉంచాలి. లేదా ఎక్కువ స్క్రీన్ సమయం పిల్లల్లో జీవన నైపుణ్యాలను కొరవడేలా చేస్తుంది. వాళ్ల శారీరక, మానసికా రోగ్యాలు ప్రభావితమవుతాయి. అలాకాకుండా ఉండా లంటే బాల్యం నుంచీ వ్యాయామాలు, తోటివారితో కలిసి ఆటల్లో పాల్గొనడం, పుస్తకపఠనం, తోటపని వంటివాటిలో పిల్లలను నిమగ్నం చేయడానికి ప్రయత్నించాలి. జీవనశైలిలో మంచి మార్పులు తేగలిగితేనే భవిష్యత్తులో వాళ్లంతా ఉన్నతస్థాయిలకు చేరుకోగలుగుతారు. ★

# బూడిద గుమ్మడి జ్యూస్

తెల్ల గుమ్మడి, కూష్మాండం, వింటర్ మెలన్, వాక్స్ గార్డ్, చైనీస్ వాటర్ మిలన్ ఇలా అనేక పేర్లతో పిలుచుకునే బూడిదగుమ్మడితో చేసే హల్వా, వడియాలు ప్రసిద్ధం. ఇది ఔషధంగానూ పనిచేస్తుంది. ఇందులో పోషకాలు అధికమే. దీని జ్యూస్ ఎంతో మంచిది. బూడిద గుమ్మడి కాయను కడిగి చెక్కు తీసి, గింజలు పూర్తిగా తీసేయాలి. చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి, కాస్త అల్లం, కొద్దిగా ఉప్పు కలిపి గ్రైండ్ చేయాలి. దాన్ని వడకట్టి



తాగితే సరిపోతుంది. ఇందులో మజ్జిగ, నిమ్మరసం, మిరియాలపొడి లాంటివి కూడా కలపొచ్చు. ఈ రసం తాగటం వల్ల శరీరానికి పొటాషియం, కాల్షియం, ఫోలేట్, పీచు, బి1, బి9, సి విటమిన్లు అందుతాయి. రక్తంలో చక్కెర స్థాయి క్రమబద్ధంగా ఉంటుంది. ఊబయాకం రాదు. అరుగుదల బాగుంటుంది. వేళకు ఆకలి వేస్తుంది. శరీరంలో చేరిన హానికరమైనవి బయటకు వెళ్లిపోతాయి. కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉంటాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం పొడిబారదు. కాంతి వస్తుంది. ఇది యాంటిబయాటిక్‌గాను పనిచేసి జ్వరం, దగ్గు నుంచి బయటపడటంలో సాయపడుతుంది. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. ★

## ఆధ్యాత్మికం

# ప్రారబ్ధ కర్మ

ఎవరైనా, ఎంత గొప్పవారైనా ప్రారబ్ధ కర్మను అనుభవించి తీరాల్సిందే అని చాలామంది చెబుతుంటారు. అయితే భగవన్నామస్మరణ చేస్తే సూర్య కిరణాలకు మంచు కరిగినట్లుగా ప్రారబ్ధం కరిగి పోతుందని, బిల్వమంగళుని కథలోని పరమార్థం ఇదే అని అంటారు భగవాన్ సత్యసాయి. బిల్వమంగళుడు 500 సంవత్సరాల క్రితం కేరళలో జీవించినవాడు.

శ్రీకృష్ణుని భక్తుడు. ఎంత గొప్ప భక్తుడంటే ఆయన పిలిచిన వెంటనే శ్రీకృష్ణుడు ఆయన ముందు ప్రత్యక్ష మయ్యేవాడు. ఒకసారి చాలా కాలంగా కడుపునొప్పితో బాధపడే ఒక వ్యక్తి బిల్వ మంగళునితో నా ఈ కడుపునొప్పిఎలా తగ్గుతుందో, ఎప్పుడు తగ్గుతుందో నీవు కృష్ణున్ని అడిగి తెలుసుకొని చెప్పు అన్నాడు. అతని ప్రారబ్ధం అతడు అనుభవించ వలసినదే, కానీ దొర్లటం ఆగితే మాత్రం తగ్గి పోతుంది, అన్నాడు శ్రీకృష్ణుడు. దొర్లటం అంటే బాధ కల్గినపుడు అటు, ఇటు దొర్లటం అనుకున్నాడు ఆ దుర దృష్టవంతుడు. ఒక జన్మ నుంచి మరొక జన్మకు దొర్లటం అని అనుకున్నాడు బిల్వమంగళుడు. ఆ బాధపడే వ్యక్తి దొర్లకుండా ఉండటం దుర్లభమనుకొని ఇంకా గొప్ప జ్ఞానిని కలిసి నివారణ మార్గాన్ని కనుగొనటానికి కేరళనుండి కాశీకి వెళ్లదలిచాడు. దారిలో ఒకచోట కూరూరమ్మను కలిశాడు. ఆమె ఒక అన్నదాన సత్ర నిర్వాహకురాలు. ఆమెతో తన కష్టాన్ని తెలిపాడు. తాను గంగానదిలో దూకి చావాలనుకొన్నట్టు చెప్పాడు. ఆమె అతని తెలివి తక్కువతనానికి నిందించి 'గోపీజన వల్లభాయి నమః' అను మంత్రాన్ని నిరంతరం స్మరించు, అన్ని బాధలు తొలగుతాయి అని చెప్పింది. అతడు అలాగే చేశాడు. ఆశ్చర్యంగా అతని బాధ అదృశ్యమైంది. అతడు కాశీయాత్ర పూర్తి చేసికొని ఇంటికి తిరిగి వచ్చాడు.అది ఎలా సాధ్యం, కృష్ణుని మాటల అర్థం ఏమిటి? అనుకొన్నాడు బిల్వ మంగళుడు.కృష్ణుడి కనపడి ప్రాపంచిక విషయాల్లో మనసు దొర్లకుండా ఉంటే తగ్గుతుందని తాను చెప్పినట్లు వివరించాడు. భగవన్నామ స్మరణ చేస్తూ అన్యచింతన లేక పోవటం వల్ల అతనికి నొప్పి తగ్గింది, ప్రారబ్ధ కర్మ నశించింది. ★

## దోసగింజల పొడి

దోసగింజలు అరకప్పు, మినప్పప్పు అరకప్పు, నువ్వులు పావుకప్పు, సెనగపప్పుపావుకప్పు, ఎండుమిర్చి 20, జీలకర్ర పావుకప్పు, కరివేపాకు రెండు రెబ్బలు, వెల్లుల్లి ఐదు. వెల్లుల్లి తప్పించి తక్కిన వాటిని విడివిడిగా వేయించి దోసగింజల్ని, ఎండుమిర్చి మిక్సీ పట్టుకోవాలి. తక్కినవాటిని కూడా మిక్సీ పట్టుకుని వెలుల్లి వేసి మిక్సీ పట్టుకుంటే దోసగింజల పొడి సిద్ధమవుతుంది. ఇడ్లీలోకి నెయ్యి వేసుకుని తింటే ఆరోగ్యానికి మంచిది.

# మసాజ్‌కు నూనెలు..

మసాజ్.. అందాన్ని పెంపొందించుకోవడానికి, శారీరక నొప్పులను దూరం చేయడానికి ఎంతగానో సహకరిస్తుంది. అయితే ప్రత్యేకించి కొన్ని నూనెలను మసాజ్‌లో భాగంగా ఉపయోగిస్తే ఆరోగ్యానికీ పలు ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు.

ఆలివ్ నూనె అన్ని చర్మతత్వాల వారికీ సరిపోతుంది. ఈ నూనెతో మసాజ్ చేయించుకోవడం వల్ల శరీరంలోని కండరాలు దృఢమై మంచి శరీరాకృతి సొంతమవుతుంది. అలాగే రక్తప్రసరణ మెరుగై.. బిపి, గుండె కొట్టుకునే వేగం అదుపులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. ఈ నూనెతో మర్దన చేయించుకోవడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందని అధ్యయనంలో తేలింది.

నిమ్మగడ్డి నూనె అలసటను తగ్గించి శరీరాన్ని పునరుత్తేజితం చేస్తుంది. ఈ నూనెతో మసాజ్ చేయించుకోవడం వల్ల తలనొప్పి తగ్గడంతో పాటు నాడీవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. కండరాల నొప్పిని తగ్గించి, వాటిని దృఢంగా మార్చడంలో నిమ్మగడ్డి నూనె ఉపకరిస్తుంది.

చర్మానికి, జుట్టుకు పోషణనిచ్చే నువ్వుల నూనెతో శరీరంపై మర్దన చేసుకోవడం వల్ల కండరాలు, ఎముకలు దృఢమవుతాయి. కీళ్లు ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. నాడీ వ్యవస్థ పనితీరునూ మెరుగుపరుస్తుంది నూనె. అంతేకాదు.. సుఖనిద్రకూ ప్రేరేపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. చర్మం తేమను కోల్పోయి నిర్జీవంగా తయారైనప్పుడు ఈ నూనెతో మసాజ్ చేయించుకుంటే మంచి ఫలితం ఉంటుంది. దీనికి కారణం ఇందులో అధిక మొత్తంలో ఉండే పోషకాలే! ఇవి చర్మాన్ని తేమగా ఉంచడానికి సహాయ పడతాయి.



అలాగే బాదం నూనెతో మసాజ్ చేయించు కోవడం వల్ల కండరాల నొప్పుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ★

## చెలి చిట్కాలు

కలబంద రసంలో పసుపు కలిపి కాలిన గాయాల మీద రాస్తే గాయాలుతగ్గుతాయి.

# జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నుండి మొక్కజొన్న హైబ్రిడ్ రకాలు విడుదల

**అత్తాపూర్ ఏప్రిల్15,ప్రభాతవార్త :** ఇటీవల భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు లో నిర్వహించిన అఖిల భారత మొక్కజొన్న పరిశోధన సమన్వయ సమావేశంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇటీవల రూపొందించిన ఐదు ఉత్తమమైన మొక్కజొన్న హైబ్రిడ్ రకాలను విడుదల చేశారని విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. నూతనంగా విడుదలైన హైబ్రిడ్ రకాలు దక్కన్ హైబ్రిడ్ మక్కా () 144, డి.హెచ్.యం. 182, డి.హెచ్.యం.193, డిహెచ్.యం.206,డిహెచ్.యం.218 లతో కలిపి ఈ విశ్వవిద్యాలయం నుండి మొత్తం 24 మొక్కజొన్న హైబ్రిడ్ రకాలు విడుదల అయ్యాయి. ఇందులో డి.హెచ్.యం. 144 (తెలంగాణ మక్క 6) రకంలో అధిక పిండి పదార్థాలు ఉండటం వలన ఇథనాల్ ఉత్పత్తికి బాగా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అదే విధంగా డి.హెచ్.యం. 206 (తెలంగాణ మక్క 3) మెట్ట సాగుకు అనుకూలమైనదని మరియు ఎండు తెగులును సమర్థ వంతంగా తట్టుకుంటుందని తెలియజేశారు. అంతేకాకుండా ప్రస్తుతం రైతాంగానికి అందుబాటులో ఉన్న వివిధ మొక్కజొన్న వంగడాలతో పోల్చితే డి.హెచ్.యం. అన్ని విధాలుగా మేలైందని పరిశోధనలో తేలింది. కాబట్టి ఈ సదవకాశాన్ని రాబోయే కాలంలో రైతాంగం వినియోగించుకోవలసిందిగా విశ్వవిద్యాలయ అధికారులు కోరుతున్నారు.

16 పంట రకాలకు కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటిత రకాలుగా గుర్తింపు: ఈ మధ్య కాలంలో జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన 16 వివిధ పంటల రకాలకు ఇటీవల కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖలో జరిగిన సమీక్ష సమావేశంలో అధికారిక ప్రకటిత రకాలుగా (నోటిఫైడ్ వైరైటీస్) గుర్తిస్తూ ప్రకటన విడుదల చేసారు. తద్వార జయశంకర్ వర్సిటీ విడుదల చేసిన ఈ పంట రకాలను కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ ద్వారా విత్తనోత్పత్తి ప్రణాళికలు రూపొందించి ఈ రకాలను రైతాంగానికి అందుబాటులోనికి తేవడానికి సహకరిస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ విత్తన సంస్థలు ఈ రకాల మూల విత్తన సరఫరా కొరకు విశ్వవిద్యాలయాన్ని సంప్రదించాలని విశ్వవిద్యాలయ అధికారులు సూచిస్తున్నారు.



# గోవుల మృతి అసత్య ప్రచారాలపై భూమనపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - భక్తుల మనోభావాలు దెబ్బతీశాడని ఆగ్రహం
### - తిరుపతి జిల్లా ఎస్పీకి టిటిడి బోర్డు సభ్యుడు ఫిర్యాదు

**తిరుమల,ఏప్రిల్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో పవిత్రమైన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం గోశాలను గోవధశాలగా మార్చారంటూ మాజీఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని టిటిడి బోర్డు సభ్యుడు పేర్కొన్నారు. గోశాలలో గోవులు మరణించాయని భక్తుల మనోభావాలు దెబ్బతీశాడని దీనిపై టిటిడి చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా మంగళవారం టిటిడి పాలకమండలి తరపున బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి తిరుపతి జిల్లా ఎస్పీ వి.హార్షవర్ధన్‌రాజును కలసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం సంచలనం కలిగించింది. ఆయనపై ఐటి యాక్ట్ 74,బిఎన్ఎస్ 356క్రింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్వీగోశాలలో వంద ఆవులు మరణించాయని, పవిత్రమైన గోశాలను గోవధశాలగా మార్చారని ఆరోపణలు చేశారన్నారు.వారి హయాంలో మరణించిన గోవుల ఫోటోలు మార్ఫింగ్‌చేసి ఇప్పుడు జరిగినట్లు కలకలం సృష్టించారన్నారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. గతంలో టిటిడి ఛైర్మన్‌గా ఉన్నపుడే కరుణాకర్‌రెడ్డి పెద్ద సంఖ్యలో గోవులు మృత్యువాత పడ్డాయన్నారు. వైసిపి హయాంలో పురుగులు పట్టిన ఆహారాన్ని, దాణాను గోవులకు పెట్టారని ఆరోపించారు. ఆయన హయాంలో జరిగిన అక్రమాలను ఆధారాలతో సహా బయటపెట్టామన్నారు. టిటిడిలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని భానుప్రకాశ్‌తెలిపారు. ఎస్వీగోశాలపై అసత్యప్రచారాలు చేస్తూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా భూమన వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోవిందుడు, గోవులతో ఆటలాడవద్దని వైసిపి నేతలకు భాను హెచ్చరించారు.ఎస్పీని కలసి ఫిర్యాదు చేసినవారిలో బిజెపి నాయకులు తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మునిసుబ్రమణ్యం, అజయ్‌కుమార్ ఉన్నారు.

# ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు

### శ్రీకాళహస్తీశ్వరాలయం సారె బహూకరణ
### మూడు రోజుల జాతరకు శ్రీకారం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంలో శక్తి నిలయాలుగా బాసిల్లుతున్న ఆలయాల్లో ఒకటైన ముత్యాలమ్మ ఆలయంలో సాంప్రదాయ పద్దతుల్లో జాతర ఉత్సవం ప్రారంభమైంది. ప్రతి ఏడాది ఎంతో అనందోత్సాహాలతో నిర్వహించే ముత్యాలమ్మ జాతరను ఆదివారం రాత్రి చాటింపుతో జాతర ప్రారంభం అయ్యింది. మంగళవారం ఉదయం గెరిక ఉత్సవంతో అమ్మవారి జాతరకు శ్రీకారం చుట్టారు. మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్దతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా



ముత్యాలమ్మ అమ్మవారికి సారెను సమర్పిస్తున్న దృశ్యం

నిర్వహించనున్నారు. స్థానికంగా గ్రామ దేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగుబంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. భక్తజనాల కోర్కెలను అమ్మవారు మన్నిస్తూ కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా బాసిల్లుతుంది. భక్తజన బాంధవిగా బాసిల్లుతున్న అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాలను వైభవంగా ప్రత్యేక సాంప్రదాయ పద్దతుల్లో నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**గెరిక ఉత్సవంః** ముత్యాలమ్మ జాతరను పురస్కరించుకొని అమ్మవారి ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఆలయమంతా అరటి,మామిడి తోరణాలతో పచ్చగా కళకళలాడే విధంగా అలంకరించారు. విద్యుత్ దీపాలంకరణలతో కన్నులపండువగా ముస్తాబు చేశారు.పూల ముస్తాబులతో ఆకట్టుకునే రీతిలో తీర్చి దిద్దారు. మంగళవారం ఉదయం మూలవిరాట్టు శక్తిస్వరూపిణి ముత్యాలమ్మకు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వరాలయం నుండి సారెను తీసుకొచ్చి ఆలయ డెప్యూటి ఈ ఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి వారి సిబ్బంది సమర్పించారు. అనంతరం ఆలయం నుండి గెరిక తీసుకొని ఉత్సవంగా పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయా మూలస్థానాల్లో విశేష పూజలను నిర్వహించారు.

**మైలు ముగ్గులో అమ్మవారి దర్శనంః** ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని మైలుముగ్గుగా తీర్చిదిద్దారు. ఈ మైలుముగ్గుకు విశేష పూజలను సాంప్రదాయపద్ధతుల్లో నిర్వహించారు. అనంతరం కుంభం వేసి బలిప్రసాదాలు సమర్పించి విశేష హారతులిచ్చారు. అనంతరం పెద్దఎత్తున స్థానిక భక్తులు అమ్మవారి విశ్వరూప మైలుముగ్గను దర్శించుకొని పూజలు నిర్వహించుకున్నారు. కాగా అమ్మవారి జాతరను పురస్కరించుకొని స్థానిక మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆలయ ఆవరణంలో పొంగళ్ళు పెట్టి సాంప్రదాయపద్ధతుల్లో మొక్కులు చెల్లించుకోవడంతో పాటు ఆలయం ఆవరణలో విచ్చేసిన భక్తులకు అంబళ్ళు పోసారు. పట్టణ నలుమూలల నుండి భక్తజనాలు తరలి వచ్చి అమ్మవారి దివ్యదర్శనాన్ని దర్శించుకొని పూజలు జరిపించుకున్నారు.

కాగా మంగళవారం రాత్రి అమ్మవారు శేషపాన్పు ముగ్గులో భక్తజనానికి దర్శనమిచ్చారు. సాయంత్రం సాంప్రదాయ పద్ధతుల్లో గంగపెట్టె ఊరేగింపు నిర్వహించి అనంతరం అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా శేషపాన్పు ముగ్గును తీర్చిదిద్దారు. సాంప్రదాయపద్ధతుల్లో కుంభం వేసి విశేష పూజలు నిర్వహించి హారతులిచ్చారు. అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని భక్తజనాలు దర్శించుకొని పూజలు జరుపుకున్నారు.

# అద్దె చెల్లించకపోవడంతో మూతపడుతున్న హాస్టళ్లు

### బకాయిలు చెల్లించాలి: బిసి సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త** ఐదు నెలల మెస్ బిల్లులు, మూడేళ్లుగా హాస్టల్ భవనాలు అద్దె బిల్లులు, ఏడాది కరెంటు బిల్లుల బకాయిలు చెల్లించకపోవడంతో హాస్టల్లో నిర్వహణ భారంగా తయారైందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. వారం రోజుల్లో బకాయిలు చెల్లించకపోతే మూసివేస్తామని స్వయంగా అధికారులు అంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ బకాయిలు చెల్లించడానికి బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మంగళవారం జరిగిన బిసి ప్రతినిధులు నీల వెంకటేష్, అంజి, పగిళ్ళ సతీష్, మోదీ రాందేవ్, ఉమేష్ యాదవ్, రాజేందర్, ఆశిష్ గౌడ్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు. 'కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత ఐదు నెలలుగా చెల్లించడం లేదు, దీనితో హాస్టళ్లకు వీటిని సరఫరా చేసి కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వేస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసి పరిస్థితి ఏర్పడింది.రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లో ఉన్నాయి. మూడేళ్ళ నుండి అద్దె చెల్లించడం లేదు. వీపరీత జాప్యం మూలంగా వాటి యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు.వెంటనే భవనాల అద్దె బకాయిలు మంజూరు చేయాలి' అని డిమాండ్ చేశారు.'హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్నాయి.పరీక్ష సమయంలో హాస్టళ్ళకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. పరీక్షలు ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై ఉంటుంది.గత మూడేళ్లుగా కాలేజ్ ఫీజుల బకాయిలు 4వేల కోట్లు ఉన్నాయి.విద్యార్థులు తీవ్ర ఇబ్బందలకు గురువుతున్నాడు.

తవిదేశాల్లో చదువుకుంటున్న బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల ఓవర్‌సిస్ స్కాలర్‌షిప్ బకాయిలు ఇవ్వక పోవడంతో విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత సంవత్సరం, ఈఏడాది దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ఓవర్‌సిస్ స్కాలర్‌షిప్‌లకు నిధులు విడుదల చేయాలి.బీసీ కాలేజీ హాస్టళ్ళ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి' అని కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

16-4-25 TERA PAGE 8.qxd:16-4-25 TERA PAGE 8.qxd 1/1/02 7:16 AM Page 1



# 'కుబేర' ఫస్ట్ సింగిల్ డేట్ అనౌన్స్‌మెంట్

శేఖర్ కమ్ముల కుబేర ఫస్ట్ సింగిల్ ఏప్రిల్ 20, 2025న విడుదల కానుంది. డేట్‌ని అనౌన్స్ చేశారు. పాట యొక్క మరిన్ని వివరాలతో ప్రోమోను విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. శేఖర్ కమ్ముల కుబేర దేవి శ్రీ ప్రసాద్ మ్యూజికల్, ఇది నేషనల్ అవార్డు గ్రహీత దర్శకుడు శేఖర్ కమ్ముల, నేషనల్ అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు డీఎస్పీ మొదటిసారి కలిసి చేస్తున్న చిత్రం! మరో ఎక్సయిటింగ్ విషయం ఏమిటంటే నేషనల్ అవార్డు గ్రహీత ధనుష్ ఫ్రేమ్‌లో ఉన్నారు! ఈ ముగ్గురూ కలిసి మాస్ డ్యాన్స్ నంబర్ ఇవ్వడం ఇదే మొదటిసారి. విడుదల చేసిన పోస్టర్‌లో ధనుష్ డ్యాన్స్, విజల్స్‌తో వేడుక వాతావరణం ఉంది. బ్యాక్ డ్రాప్‌లో డ్యాన్స్ చేస్తూ పెద్ద సంఖ్యలో జనం పండుగ మూడ్‌లో కనిపించారు. ఈ పాట ఫుట్ ట్యాపింగ్ మ్యూజిక్‌తో కూడిన మాస్ సాంగ్ అని హామీ ఇచ్చింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న పాన్‌ఇండియా చిత్రం కుబేర. ధనుష్, నాగార్జున అక్కినేని, రష్మిక మందన్న, జిమ్ సర్భ్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం గ్రిప్పింగ్ థ్రిల్లర్‌గా నిలుస్తుంది.



శేఖర్ కమ్ముల కుబేర ఎపిక్ సోషల్ డ్రామా రూపొందుతోంది. ఈ చిత్రం తమిళం, తెలుగు భాషల్లో ఒకేసారి భారీ స్థాయిలో చిత్రీకరించబడుతోంది. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తారు. అద్భుతమైన తారాగణం, నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్, ఆసక్తికరమైన కథాంశంతో సంచలనం సృష్టించబోతున్న శేఖర్ కమ్ముల కుబేర జూన్ 20, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# ఎమోషనల్ మూవీ 'అర్జున్ S/O వైజయంతి'

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**అర్జున్ S/O వైజయంతి మూవీ ఎలా స్టార్ట్ అయింది?**

కళ్యాణ్ రామ్‌తో ఒక సినిమా చేయాలనుకున్నాం. ఆయన ఎక్స్పెరిమెంటల్ ఫిలిమ్స్ ఎక్కువగా చేస్తున్నారు. ఒక మాస్ కమర్షియల్ సినిమాని ఆయనతో చేయాలని ఈ కథని సిద్ధం చేయించాం. కథ ఆలోచన దగ్గర నుంచి ప్రతిదీ కళ్యాణ్ రామ్ కోసం తయారుచేసినవే.



**దర్శకుడిగా ప్రదీప్‌ని ఎంపిక చేసుకోవడానికి కారణం?**

ప్రదీప్‌తో నేనొక వెబ్ ఫిల్మ్ చేశాను. ఆయనతో నాకు మంచి ఎక్స్పీరియన్స్ ఉంది. అయినా కమర్షియల్ మీటర్ తెలిసిన డైరెక్టర్. ఈ కథకు ఆయన బెటర్ అనిపించింది. హై ఎమోషన్ వున్న ఈ సినిమాని ఆయన అద్భుతంగా తీశారు.

**అశోక్ మీరు అలా ఎలా సినిమా చేసి పదేళ్లు అవుతుంది. మళ్లీ ఈ సినిమా చేయడం ఎలా అనిపించింది?**

అలా ఎలా సినిమా నా ఫ్రెండ్ అనీస్ కోసం చేశాను. అందులో సునీల్ కూడా ఉన్నారు. ఆ సినిమాని సునీల్ నే ప్రమోట్ చేశారు. కళ్యాణ్ నా ఫ్రెండ్. అందరం కలసి ఒక సినిమా చేద్దామని ఈ ప్రాజెక్ట్ చేయడం జరిగింది.

**విజయశాంతి పాత్ర గురించి?**

లేడీ పోలీస్ ఆఫీసర్ అనగానే విజయశాంతి గుర్తుకు వస్తారు. కర్తవ్యం సినిమా స్ఫూర్తితో తీర్చిదిద్దిన పాత్రలో కనిపిస్తారు. ఈ కథని ఆమె ఒకే చేస్తారని మాకు గట్టి నమ్మకం. మా నమ్మకం ప్రకారం ఈ సినిమాని ఆమె ఒప్పుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇందులో చాలా పవర్ ఫుల్ రోల్ చేశారు.

**ఫైనల్ అవుట్ పుట్ చూసుకున్నాక మీ అంచనాలు అందుకున్నట్లు అనిపించిందా?**

కచ్చితంగా. మేము అనుకున్న దాని కంటే సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.

# 'ఓదెల 2' ప్రిరిలీజ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల 2లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. చార్మింగ్ స్టార్ శర్వా చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ ప్రిరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రిరిలీజ్ ఈవెంట్లో హీరో శర్వా



మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కొన్ని కొన్ని సినిమాలు ప్లాన్ చేయాల్సిన అవసరం లేదు. ఆ మంచి వాటంత అదే జరిగిపోతుంది. ఓదెల 2 టీజర్ చూడగానే అరుంధతి, అమ్మోరు సినిమాలు చూసిన ఫీలింగ్ వచ్చింది. ఏదో మ్యాజిక్ జరగబోతుందనే ఫీలింగ్ నాకుంది. సంపత్ నందితో ఏడాదిగా ట్రావెల్ చేస్తున్నాను ఆయన ఒక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు సినిమాలు చేశారంటే మామూలు విషయం కాదు. తమన్నాని హీరోయిన్ అని పిలవడం నాకు ఇష్టం లేదు తను వండర్ఫుల్ ఆర్టిస్ట్ అన్నారు. హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మా సినిమాకి ఎంతో సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్యూ. ఈ సినిమా ఏప్రిల్ 17న పాన్ ఇండియా థియేటర్స్‌లో వస్తుంది. తప్పకుండా వెళ్లి చూడండి. ఈ సినిమా సంపత్, మధు కోసం గొప్పగా ఆడాలని కోరుకుంటున్నాను. 20 ఏళ్లుగా ఎన్నో ప్రొడక్షన్స్ లో పనిచేశాను. కానీ ఇంత పాషన్ వున్న ప్రొడ్యూసర్, క్రియేటర్స్ చాలా అరుదుగా ఉంటారు. ఈ సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. శివశక్తి పాత్ర, ఈ సినిమా నా కెరీర్లో చాలా స్పెషల్‌గా ఉండబోతుంది. 17 ఏప్రిల్ కోసం చాలా ఈగర్ వెయిట్ చేస్తున్నాను. మధు ఈ సినిమాని చాలా అద్భుతంగా అన్ని జాగ్రత్తలు తీసుకుని నిర్మించారు. ప్రతి ప్రమోషన్ మెమోరబుల్‌గా చేశారు. ఈ ఈవెంట్ కొచ్చి మమ్మల్ని విష్ చేసిన శర్వానంద్‌కి థాంక్యూ. శర్వానంద్, నేను ఎప్పుడూ మీట్ కాలేదు. ఆయనతో కలిసి నటించాలనుంది. శివశక్తి పాత్రను నాకు ఇచ్చినందుకు సంపత్, అశోక్ తేజకు కృతజ్ఞతలు. వశిష్ఠ అద్భుతంగా నటించారు. అజినీస్ ఈ సినిమాకి సోల్ ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు.

# శ్రీ లక్ష్మీ మూవీస్ 'మదరాసి'

శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మదరాసి. శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా అద్భుత స్థాయిలో రూపొందుతోంది. ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్టైనర్ యాక్షన్‌ప్యాక్డ్ గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. సెప్టెంబర్ 5న సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో శివకార్తికేయన్ ఇంటెన్స్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. తన ఇంటెన్సీవ్ నెరేటివ్ గ్రిప్పింగ్ స్టోరీ టెల్లింగ్‌తో ఆకట్టుకునే ఎఆర్ మురుగదాస్ మదరాసితో సరికొత్త ఎక్సయిటింగ్ యాక్షన్‌ప్యాక్డ్ కథను చూపించబోతున్నారు. ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక



పాత్రల్లో నటిస్తున్నా రు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ కొరియోగ్రఫీని కెవిన్ మాస్టర్, దిలీప్ మాస్టర్ పర్యవేక్షిస్తారు.




# 'డియర్ ఉమ' విడుదలకు రెడీ

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా డియర్ ఉమ అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా సుమయ రెడ్డి మీడియాతో ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.

**సుమయ రెడ్డి మీ నేపథ్యం ఏంటి?**

మాది అనంతపూర్. మోడలింగ్ రంగం నుంచి ఇటు వైపు వచ్చాను. నాకు చిన్నప్పటి నుంచీ సినిమాలంటే ఇష్టం. మొదట్లో సినిమాలు చేయడం అంటే చాలా ఈజీ అనుకున్నాను. కానీ అది అంత సులభం కాదు అని అర్థమైంది.

**డియర్ ఉమ కథను రాయడానికి, సినిమా చేయడానికి స్ఫూర్తి ఏంటి?**

కరోనా టైంలో నాకు ప్రతీ రోజూ ఓ కల వస్తూనే ఉండేది. అది నన్ను వెంటాడుతూ ఉన్నట్టుగా అనిపించింది. అలా ఆ కలలో వచ్చిన పాయింట్ మీదే కథను రాసుకున్నాను. అందరికీ కనెక్ట్ అయ్యేలా మా చిత్రం ఉంటుంది.

**డియర్ ఉమ చిత్రంలోకి పృథ్వీ అంబర్ ఎలా వచ్చారు?**

తెలుగు హీరోని ట్రై చేశాం. కానీ చాలా కారణాల వల్ల మిస్ అవుతూ వచ్చాం. కానీ పృథ్వీ అంబర్‌కి కథ చెప్పిన వెంటనే ఓకే చేశారు. కొత్త ప్రొడక్షన్ అని కూడా చూడకుండా కథ నచ్చిన వెంటనే ఓకే చెప్పారు.

**డియర్ ఉమ చిత్రంలో వైద్య రంగం మీద విమర్శలు గుప్పిస్తున్నారా?**

కార్పొరేట్ హాస్పిటల్స్‌లో జరిగే వాటిని చూపించబోతున్నాం. డాక్టర్లు, పేషెంట్స్‌కి మధ్యలో ఉండే పర్సన్స్ సరిగ్గా లేకపోతే ఏం జరుగుతుందో చూపిస్తాం.

**డియర్ ఉమ చిత్రం ఎలా ఉండబోతోంది?**

డియర్ ఉమ చిత్రం కాస్త ఫిక్షనల్. కాస్త రియల్. సోషల్ మెసెజ్ అని కాకుండా ఓ సొల్యూషన్‌ని కూడా చెబుతాం. అందరికీ అవగాహన కల్పించేలా చిత్రం ఉంటుంది. హీరోయిన్‌గా ఉండి నిర్మాతగానూ సినిమాను చేయాలని అనుకోలేదు. కానీ అలా చేయాల్సి వచ్చింది.

**ఈ చిత్రానికి బడ్జెట్ పెరిగిందా?**




డియర్ ఉమ సినిమాకి ముందు అనుకున్న దానికంటే ఎక్కువే పెరిగింది. కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్టర్ ఇలా అందరినీ పెద్ద వాళ్లని తీసుకున్నాం. ఆర్టిస్టుల్ని కూడా చాలా పెద్ద వాళ్లని తీసుకున్నాం. అలా ముందుకు వెళ్తూ ఉన్న కొద్దీ బడ్జెట్ పెరుగు తూనే వచ్చింది.

# 'శంబాల' మేకింగ్ వీడియో రిలీజ్

యంగ్ హీరో ఆది సాయి కుమార్ కెరీర్ డిఫరెంట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అవుతోంది. ప్రతి సినిమాలో వైవిధ్యం చూపిస్తూ దూసుకుపోతున్న ఈ హీరో ప్రస్తుతం ఆడియెన్స్‌ను నూతన ప్రపంచంలోకి తీసుకెళ్లే సినిమా చేస్తున్నారు. ఆ సినిమానే శంబాలా. కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లేలా శంబాల చిత్రాన్ని పూర్తి చేస్తున్నారు ఆది సాయికుమార్. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాకు ఏ యాడ్ ఇన్ఫినిటమ్ ఫేమ్ డైరెక్టర్ యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఖర్చులకు ఎక్కడా రాజీ పడకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఆది సాయి కుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుతున్న దర్శకనిర్మాతలు.. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇప్పటికే శంబాల మూవీ నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ మొదలుకొని.. వరుసగా వస్తున్న అన్ని అప్ డేట్స్ సినిమాపై అంచనాలు క్రియేట్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా శంబాలా మేకింగ్ వీడియో వదిలారు మేకర్స్. టీజర్ లోడింగ్ అంటూ వదిలిన ఈవీడియోలో సినిమా కోసం చిత్రయూనిట్ ఏ రేంజ్‌లో కష్టపడుతోందో చూపిస్తూ ఆసక్తిరేకెత్తించారు. తాజాగా విడుదల చేసిన ఈ వీడియో సినిమాపై ఉన్న అంచనాలకు రెక్కలు కట్టింది. చిత్రంలో భారీ యాక్షన్ ఎపిసోడ్స్ చూడబోతున్నామని ఈ వీడియో చెప్పకనే చెప్పింది. ఈ శంబాల చిత్రంలో ఆది సాయి కుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు. సూర్య 45వ చిత్రంలో భాగమైన శ్వాసిక ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండగా.. రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై ఇదివరకెన్నడూ టచ్ చేయని పాయింట్, కథతో ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో ఫిల్మ్ మేకింగ్‌లో శిక్షణ పొందిన యుగంధర్ ముని హాలీవుడ్ స్థాయి నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకుని హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో రూపొందిస్తున్నారు. ఈ మూవీలో విజువల్స్, సాంకేతికత అత్యున్నత స్థాయిలో ఉండేలా చూసుకుంటున్నారు. ఈ చిత్రానికి భారతీయ సంగీత విద్వాంసుడు శ్రీరామ్ మద్దూరి సంగీతాన్ని అందిస్తున్నారు. అతి త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్ సహా మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ వదులుతామని చిత్రయూనిట్ చెబుతోంది.



# థియేట్రికల్ ఫీలింగ్ మూవీ 'హిట్: ది థర్డ్ కేస్'

నేచురల్ స్టార్ నాని తన అప్ కమింగ్ 'హిట్: ది థర్డ్ కేస్'లో మోస్ట్ ఇంటెన్స్ అండ్ వైలెంట్ అవతార్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా గ్లింప్స్, టీజర్, పాటలు, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించారు. 'హిట్: ది థర్డ్ కేస్' మే 1న థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ వైజాగ్ సంగమ్ థియేటర్‌లో భారీగా తరలివచ్చిన అభిమానుల సమక్షంలో లాంచ్ చేశారు. అనంతరం హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, అందరికీ నమ స్కారం. పొద్దున్న వైజాగ్‌లో ట్రైలర్ లాంచ్ చేసాం. ట్రైలర్‌రిలీజ్ అయినప్పటి నుంచి నా ఫోన్ మెసేజ్‌లతో ఫుల్ అయింది. ట్రైలర్‌కి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ ఇది. చాలా ఆనందాన్నిచ్చింది. గత కొన్ని రోజులుగా మా టీమ్ అంతా చాలా కష్టపడ్డారు. ఈ మధ్యకాలంలో లాస్ట్ మినిట్‌లో ట్రైలర్స్



ఇస్తున్నారు. ఇంతకుముందు 20 రోజులు ముందు ట్రైలర్ వచ్చేది. ఆ నోస్టాల్జియా ఫీలింగ్ మళ్లీ ఇద్దామని ట్రైలర్‌ని ముందుగానే రిలీజ్ చేసాము. ట్రైలర్ కోసం టీం అంత డే అండ్ నైట్ పనిచేసింది. ట్రైలర్‌కి వస్తున్న రెస్పాన్స్ కారణం శైలేష్ అండ్ టీం. వారందరికీ థాంక్యూ అన్నారు. డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ, మీడియా ఫ్రెండ్స్ అందరికీ థాంక్యూ. ట్రైలర్ చూశారు. యూనిక్‌గా క్రియేట్ చేసాము. నాతో కలిసి ఈ సినిమా చేసిన నా టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్ అన్నారు. డిఓపి సాను జాన్ వర్గీస్ మాట్లాడుతూ, తెలుగులో నాలుగు సినిమాలు చేశాను. ఈ నాలుగు సినిమాలు కూడా నానితోనే వర్క్ చేశాను. ఈ సినిమా కూడా అలరిస్తుంది. ఇందులో నాని చాలా డిఫరెంట్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఈ సినిమా చాలా మంచి ఎక్స్పీరియన్స్ అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీ నాగేంద్ర మాట్లాడుతూ, నానితో ఇది నా ఫస్ట్ మూవీ. నా కెరీర్‌కి చాలా బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది.

# అల్లరి ఫరియా క్యూట్ అందం

జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ఫరియా అబ్దుల్లా అందరి దృష్టిని ఆకర్షించింది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు సొంతం చేసుకున్న ఈ అమ్మడు ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. కాస్త ఎక్కువ హైట్ ఉండటం వల్ల ఈమెకు ఆఫర్లు తక్కువ వస్తున్నాయి అనేది కొందరి అభిప్రాయం. హైదరాబాదీ అమ్మాయి అయినా కూడా టాలీవుడ్‌లో ఇతర తెలుగు అమ్మాయిలతో పోల్చితే ఎక్కువ ఆఫర్లు సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు, సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ అంతే కాకుండా నటనతో మెప్పించే స్వభావం కారణంగా అడపాదడపా ఆఫర్లను సొంతం చేసుకుంటూనే ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో మిలియన్ ఫాలోవర్స్ కంటే ఎక్కువగానే అభిమానులను సొంతం చేసుకున్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎప్పటిలాగే ఈ అమ్మడు అందమైన ఫోటోలతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు, చిలిపితనంతో కూడిన ఫోజ్ ఇవ్వడంలో ఫరియా అబ్దుల్లా ఎప్పుడూ ముందు ఉంటుంది అంటారు. అన్నట్లుగానే ఈ అమ్మడు మరోసారి ఈమె తన అల్లరి ఫోజ్‌లతో ఆకట్టుకుంది. సాధారణంగా హీరోయిన్స్ కవ్వించే చూపులతో అలరిస్తూ ఉంటారు. అయితే హీరోయిన్ అందంగా కనిపించడంతో పాటు క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ చూపు తిప్పుకోనివ్వదు. తాజా ఫోటోలు వైరల్ అవుతున్నాయి. స్కిన్ షో చేయకున్నా స్వచ్ఛమైన నవ్వుతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో, అల్లరి ఫోజ్ ఇస్తూ క్యూట్‌గా అందంగా ఫరియా అబ్దుల్లా ఉంది అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలకు కామెంట్ చేస్తున్నారు. పాపం ఫరియా ఇంత అందంగా ఉన్నా, నటనతో మెప్పిస్తున్నా కూడా లక్ కలిసి రావడం లేదని, అంతే కాకుండా తెలుగు అమ్మాయి కావడం వల్ల ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కెరీర్ ఆరంభంలో వరుసగా సినిమాలు చేసిన ఫరియా అబ్దుల్లా ఈమధ్య కాలంలో కాస్త స్లో అయింది. తిరిగి ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా కచ్చితంగా పాపులారిటీని సొంతం చేసుకుని వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. జాతిరత్నాలు సినిమాలో నవీన్ పొలిశెట్టికి జోడీగా నటించి చిట్టి పాత్రలో మెప్పించింది.




క్రిస్ గేల్


షాన్ మార్ష్


విరాట్ కోహ్లీ


డేవిడ్ వార్నర్


రాబిన్ ఉతప్ప


రుతురాజ్ గైక్వాడ్

# ఆరెంజ్ క్యాప్ హీరో?

## అత్యధిక రన్స్‌పై పోటీ

## అత్యధికసార్లు క్యాప్ గెలిచిన వార్నర్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టైటిల్ వేట రసవత్తరంగా సాగుతోంది. చాలా మ్యాచుల్లో లాస్ట్ ఓవర్ వరకు గెలుపు దోబూచులాడుతోంది. ప్రతి టీమ్‌లో నిమిషాల్లో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేయగల హిట్టర్లు ఉండటంతో చివరి వరకు ఎవరు గెలుస్తారో అంచనా వేయలేని పరిస్థితి. అయితే కొందరు ప్లేయర్‌లు స్థిరంగా పరుగులు చేస్తూ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ అటువంటి వారికి ప్రతి సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ అవార్డు ప్రత్యేకం. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడికి ఆరెంజ్ క్యాప్ ఇస్తారు. ఇప్పటికే ఈ రేసులో చాలా మంది ఉన్నారు. టోర్నీ ముగిసే సరికి పోటీ అమాంతం పెరుగుతుంది. మరి ఇంత పోటీ ఉండే అవార్డును వరుసగా రెండు సీజన్లలో గెలుచుకోవడం అంటే సాధారణ విషయమా? అవును ఐపిఎల్ చరిత్రలో ఏకైక ప్లేయర్ ఈ ఘనత దక్కింది. ఐపిఎల్ హిస్టరీలో వరుసగా రెండు సీజన్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న రికార్డ్ వెస్టిండీస్ స్టార్ క్రిస్ గేల్ పేరిట ఉంది. గేల్ వరుసగా రెండు సంవత్సరాలు 2011, 2012లో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. 2011లో ఆర్సీబీ తరఫున 608 రన్స్ కొట్టాడు. ఈ సీజన్‌లో బెంగళూరు ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ, చెన్నై చేతిలో ఫైనల్‌ఓడిపోయింది. 2012 ఆర్సీబీలో గేల్ 733 పరుగులు చేశాడు. దురదృష్టవశాత్తు ఈ సారి బెంగళూరు ప్లేఆఫ్స్‌కి కూడా చేరలేదు. 2008లో ఐపిఎల్ ప్రారంభమైనప్పటి నుంచి ఆరెంజ్ క్యాప్ ఉంది. మొదటి విజేత ఆస్ట్రేలియాకు చెందిన షాన్ మార్ష్. కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరఫున 616 పరుగులు చేశాడు. ఇక కోహ్లీకి 2016 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు తరఫున 973 పరుగులు చేశాడు. అందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. ఇవే ఇప్పటికీ ఒక సీజన్‌లో సాధించిన అత్యధిక పరుగులు కావడం గమనార్హం. 2024లో కూడా విరాట్ కోహ్లీ 741 పరుగులతో ఆరెంజ్ క్యాప్ సాధించాడు. అలాగే డేవిడ్ వార్నర్ అత్యధిక సార్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. 2015, 2017 2019లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున అత్యధిక పరుగులు చేశాడు. ఒకే సంవత్సరంలో ఆరెంజ్ క్యాప్, ఐపిఎల్ ట్రోఫీని ఇద్దరు ఆటగాళ్లు మాత్రమే గెలుచుకున్నారు. 2014లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున రాబిన్ ఉతప్ప, 2021లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున రుతురాజ్ గైక్వాడ్ ఈ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు.


దివ్య


వైశాలి


హంపీ

# దివ్య విజయంతో శుభారంభం

## హంపీ, వైశాలి డ్రా.. హారిక ఓటమి

**న్యూఢిల్లీ:** ఫిడే మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఈ సిరీస్‌లో భాగంగా తొలి రోజు నలుగురు భారత్ క్రీడాకారిణులు పాల్గొనగా, ప్రపంచ జూనియర్ ఛాంపియన్ దివ్య విజయంతో శుభారంభం చేసింది. ఇక భారత్ గ్రాండ్ మాస్టర్లు కోనేరు హంపి, వైశాలి తమ గేమ్‌లను డ్రా చేసుకోగా, ద్రోణవల్లి హారిక పరాజయం చవిచూసింది. పుణేలో జరిగిన తొలి రౌండ్ గేముల్లో భారత్‌కే చెందిన గ్రాండ్ మాస్టర్ వైశాలితో నల్ల పావులతో ఆడిన ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ హంపి 53 ఎత్తుల్లో డ్రా చేసుకుంది. చైనా గ్రాండ్ మాస్టర్ జూ జినెర్ 53 ఎత్తుల్లో హారికపై గెలుపొందింది. బల్గేరియాకు చెందిన నుర్గుల్ సలీమోవాతో జరిగిన గేమ్‌లో నల్లపావులతో పోటీపడ్డ దివ్య దేశ్‌ముఖ్ 53 ఎత్తుల్లో నెగ్గడం విశేషం. భారత్ ప్లేయర్ల గేమ్‌లన్నీ 53 ఎత్తుల్లోనే ముగియడం గమనార్హం. ఇతర తొలి రౌండ్ గేముల్లో బత్ఖుయాగ్ మున్‌గున్‌తుల్ 85 ఎత్తుల్లో జార్జియాకు చెందిన మెలియా సలోమీపైన, రష్యాకు చెందిఇన పొలీనా షువలోవా 57 ఎత్తుల్లో పోలాండ్‌కు చెందిన అలీనా కష్లిన్‌స్కాయపై గెలుపొందారు. మొత్తం 10 మంది ప్లేయర్ల మధ్య తొమ్మిది రౌండ్‌ల పాటు ఈ టోర్నీ జరగనుంది.

# ప్లేయర్ ఆఫ్ ద మంత్‌గా శ్రేయస్




**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) మెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డును ఇండియన్ స్టయిలిష్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ గెలుచుకున్నాడు. మార్చి నెలకు గాను ఈ ప్రతిష్టాత్మక పురుస్కారాన్ని అందుకున్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ, రచిన్ రవీంద్ర నుంచి పోటీ వచ్చినా, ఆ రేసులో అయ్యర్ టాప్‌లో నిలిచాడు. ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో ఇండియన్ బ్యాటర్ అత్యధికంగా 243 రన్స్ స్కోర్ చేశాడు. భారత జట్టు గెలుపుతో అతను కీలక పాత్ర పోషించాడు. అయితే వరుసగా ఇద్దరు ఇండియన్లకు ఈ అవార్డు దక్కింది. ఫిబ్రవరి నెలలో శుభమన్ గిల్ ఐసిసి మెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు వశం చేసుకున్నాడు. మిడల్ ఆర్డర్‌లో అయ్యర్ ఇటీవల కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. అద్భుతమైన స్ట్రోక్ ప్లే ప్రదర్శించాడు. కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. జట్టు ట్రోఫీ గెలవడంతో కీలకంగా వ్యవహించాడు. మొత్తంగా మార్చిలో ఆడిన మూడు వన్డేల్లో అతను 57 సగటుతో 172 రన్స్ చేశాడు. గ్రూపు ఏ మ్యాచ్‌లో కివీస్‌పై 79 రన్స్, ఆ తర్వాత సెమీస్‌లో ఆస్ట్రేలియాపై 45 రన్స్, ఇక ఫైనల్లో 48 రన్స్ చేశాడు. దీనిపై స్పందిస్తూ మార్చి నెలకు ఐసిసి అవార్డు దక్కడం సంతోషంగా ఉందని అయ్యర్ తెలిపాడు. ఈ గౌరవం తనకు ఎంతో ప్రత్యేకమైందన్నారు. ఐసిసి చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన నెలలోనే ఆ అవార్డు రావడంతో నిజంగా ఆ జ్ఞాపకాలను మరిచిపోలేమన్నారు.

## వరల్డ్ కప్ ఆర్చరీలో..

# ధీరజ్‌కు కాంస్యం




**న్యూఢిల్లీ:** ఆర్చరీ-2025 సీజన్ తొలి టోర్నమెంట్‌లో భారత్ క్రీడాకారులు తమ సత్తాను చాటారు. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలో ముగిసిన ప్రపంచ కప్ స్టేజ్-1 టోర్నమెంట్‌లో భారత్ నాలుగు పతకాలు గెల్చుకుంది. చివరి రోజు పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో భారత్ నవంబర్ వన్ బొమ్మదేవర ధీరజ్ కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. కాంస్య పతక మ్యాచ్‌లో 23 ఏళ్ల ధీరజ్ 6-4 (28-28, 28-29, 29-29, 29-28, 30-29) సెట్ పాయింట్లతో స్పెయిన్‌కు చెందిన అండ్రెస్ టెమినో మెడీల్‌పై విజయం సాధించాడు. అంతకు ముందు సెమీ ఫైనల్లో ధీరజ్ 1-7 (27-28, 28-30, 29-29, 26-30) సెట్ పాయింట్లతో జర్మనీకి చెందిన ఫ్లోరియన్ ఉన్‌రా చేతిలో ఓడిపోయి కాంస్య పతక పోరుకు అర్హత సాధించాడు. ఇక క్వాలిఫయింగ్‌లో 666 పాయింట్లు స్కోరు చేసి ఆరో స్థానంలో నిలిచిన ధీరజ్ బెర్ముడాకు చెందిన కెమిరిన్ పికెరింగ్, రెండో రౌండ్‌లో 7-1తో మెక్సికోకు చెందిన కార్లోస్ రొజాస్, మూడో రౌండ్‌లో 7-3తో భారత్‌కే చెందిన అతాను దాస్‌పై గెలుపొందాడు. అలాగే క్వార్టర్ ఫైనల్లో 6-4తో ఫ్రాన్స్‌కు చెందిన థామస్ చిరాల్ట్‌పై విజయం సాధించాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 11వ స్థానంలో ఉన్న ధీరజ్ ఇండియన్ ఆర్మీలో సుబేదార్‌గా పనిచేస్తున్నాడు. ఇక ఇదే టోర్నీలో ధీరజ్ రికర్వ్ టీమ్ ఈవెంట్‌లో అతాను దాస్, తరుణ్‌దీప్ రాయ్‌లతో కలిసి భారత్‌కు రజత పతకాన్ని అందించాడు. అలాగే ఇదే టోర్నీలో భారత్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ సహచరుడు రిషబ్ యాదవ్‌తో కలిసి కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు స్వర్ణ పతకాన్ని అందించింది. అభిషేక్ వర్మ, రిషబ్‌యాదవ్, ఓజస్ ప్రవీణ్‌లతో కూడిన భారత్ పురుషుల జట్టు కాంపౌండ్ టీమ్ విభాగంలో కాస్య పతకాన్ని దక్కించుకుంది.

## మహిళల వరల్డ్ కప్ క్వాలిఫయింగ్‌లో..

# పాక్ చేతిలో వెస్టిండీస్ చిత్తు



**న్యూఢిల్లీ:**నఐసిసి మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్ పోటీల్లో పాకిస్థాన్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఈ టోర్నీలో పాక్ హ్యాట్రిక్ విజయాలు సాధిస్తోంది. తాజాగా జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై పాకిస్థాన్ 65 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.5 ఓవర్లలో 191 పరుగులకు ఆలౌట్ అయింది. విండీస్ బౌలర్లలో అఫ్ ఫ్లెచర్, హేలీ మాథ్యూస్, కరిష్మ, రామ్హరాక్ తలో రెండు వికెట్లు తీయగా, అష్మిని మునిసర్, అలియా అలెన్ చెరో వికెట్‌ను దక్కించుకున్నారు. పాకిస్థాన్ బ్యాటర్లలో సిద్రా అమీన్ 54 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి రాణించగా, మునీబా అలీ 33 పరుగులు, సిద్రానవాజ్ 23 పరుగులు, అలియా రియాజ్ 20 పరుగులు, ఒమైమా సోహైల్ 16 పరుగులు, ఫాతిమా సనా 15 రెండంకెల స్కోర్లు చేశారు.. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన విండీస్ ఫాతిమా సనా (7-0-16-3), రమీన్ షమీమ్ (8.2-1-26-2), నష్రా సంధు (10-0-31-2), సదియా ఇక్బాల్ (8-1-31-1) రెచ్చిపోవడంతో 39.2 ఓవర్లలో 126 పరుగులకే కుప్పకూలింది.


# ‘బోయింగ్’ డెలివరీలు తీసుకోవద్దు: చైనా

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం రోజు రోజుకు తీవ్రమవుతోంది. ఇప్పటికే బీజింగ్ అరుదైన ఖనిజాలు, మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేసి వాషింగ్టన్‌ను దెబ్బకొట్టగా, తాజాగా మరో షాక్ ఇచ్చింది. అమెరికా వైమానిక రంగ దిగ్గజమైన బోయింగ్ నుంచి ఎటువంటి డెలివరీలు స్వీకరించవద్దని స్వదేశీ విమానయాన సంస్థలను ఆదేశించింది. ఈ విషయాన్ని బ్లూమ్‌బెర్గ్ కథనంలో వెల్లడించింది. అదే సమయంలో వైమానిక రంగంలో వినియోగించే విడిభాగాలను అమెరికా నుంచి కొనుగోళ్లు చేయవద్దని సూచించింది. అమెరికా వస్తువులపై 125 సుంకాలను విధిస్తూ ఇటీవల ఓ ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో ఆ దేశం నుంచి విమానాల విడి భాగాలను దిగుమతి చేసుకోవద్దని పలు సంస్థలకు సూచించింది. ఈ నిర్ణయంతో బోయింగ్ విమానాల నిర్వహణ కూడా చైనా సంస్థలకు భారంగా మారనుంది. అదే సమయంలో ఇప్పటికే బోయింగ్ నుంచి విమానాలను లీజుకు తీసుకొని నిర్వహిస్తున్న సంస్థలను ఆదుకొనే దిశగా చైనా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. చైనా-అమెరికా వాణిజ్య యుద్ధం దెబ్బకు బోయింగ్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే ఆ సంస్థ గత కొన్నేళ్లుగా తీవ్ర నష్టాల్లో కొనసాగుతోంది. ఆ సంస్థకు చైనా అతిపెద్ద మార్కెట్‌గా నిలిచింది. రానున్న 20 ఏళ్లలో ప్రపంచ విమానాల మార్కెట్లో 20శాతం వాటా చైనాదే అన్న అంచనాలున్నాయి. ఒక్క 2018లోనే 25శాతం బోయింగ్ విమానాలను బీజింగ్ సంస్థలు కొనుగోలు చేశాయి. కానీ, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా గత కొన్నేళ్లుగా చైనా నుంచి ఎటువంటి కొత్త ఆర్డర్లు బోయింగ్‌కు లభించలేదు. అమెరికా-చైనా వస్తువులపై 145 శాతం సుంకం విధించగా, డ్రాగన్ కూడా అంతే వేగంగా దూకుడు ప్రదర్శించింది. అగ్రరాజ్యం వస్తువులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరుగుతోన్న ట్రేడ్ వార్ ఎక్కడివరకు వెళ్తుందోనన్న ఆందోళన నెలకొంది. ట్రంప్ టారిఫ్‌లపై చైనా ప్రతిఘటించడంతో అమెరికాలో ఇతర దేశాల వస్తువులతో పోలిస్తే.. చైనా దిగుమతి వస్తువుల రేట్లు చాలా ఎక్కువగా ఉండనున్నాయి. ప్రతిఘటించని దేశాలకు 90 రోజుల విరామం ఇచ్చిన సంగతి తెలిసిందే.




# ‘ఉన్నతాధికారులతో బేరసారాలు’..వదలని పోలీసులు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** భారత సిబిఐ అధికారుల కోరిక మేరకు ప్రముఖ వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. రూ.13,500 కోట్ల పంజాబ్‌నేషనల్‌బ్యాంకు మోసం కేసులో మెహుల్‌పై అభియోగాలున్నాయి. దాంతో అతడిని అప్పగించాలని భారత్ కోరింది. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేసినట్లు తెలిసింది. చోక్సీని త్వరలోనే భారత్‌కు అప్పగించే అవకాశం ఉంది. చోక్సీ భారత్‌కు రాకుండా ఉండేందుకు గతంలో విశ్వప్రయత్నాలు చేసినట్లు కొన్నిసంస్థలు తెలిపాయి. ఈ మేరకు భారత్‌లోని ఉన్నతాధికారులకు లంచాలు కూడా ఇచ్చినట్లు గతంలో ఆలోపణలున్నాయి. చోక్సీలంచాల భాగోతంపై ప్రముఖరిపోర్టర్ కెన్నెత్ రిజోక్ తన బ్లాగ్‌లో గతంలో ఓ ఆర్టికల్‌ను పోస్ట్ చేశారు. ఆ న్యూస్ ఆర్టికల్‌లో అప్పట్లో కరేబియన్ దేశమైన ఆంటిగ్వాలో ఉంటున్న చోక్సీ భారత్‌కు రాకుండా ఉండేలా ఉన్నతాధికారులకు లంచాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఇక్కడ అతనిని అదుపులోకి తీసుకొని భారత్‌కు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్న ఇంటర్ పోల్ ప్రయత్నాలకు స్థానిక అధికారులు అడ్డుపడుతున్నారని చెప్పారు. అంతేకాకుండా న్యాయ విచారణ ఆలస్యంగా జరిగేలా ఆంటిగ్వా ప్రభుత్వ పెద్దలతో పాటు సీనియర్ పోలీస్ అధికారి ఆడోనిస్ హెన్రీ వంటి అధికారులకు లంచాలు ఇవ్వడం ద్వారా తన అప్పగింతను ఆలస్యం చేస్తున్నట్లు తేల్చారు. భారత్‌లో బ్యాంకుల్ని కొల్లగొట్టిన చోక్సీ ఆంటిగ్వాలో పెద్దఎత్తున రెస్టారెంట్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఆయనకు సొంతమైన జోలీ హార్బర్ రెస్టారెంట్‌లో పోలీసు ఉన్నతాధికారి హెన్రీని పలు మార్లు కలిసినట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఛీక్సీ హెన్రీని కలవడం మాత్రమే కాదని, లంచం ఇచ్చి న్యాయ విచారణ ఆలస్యంగా జరిగేలా మేజిస్ట్రేట్ కాన్లిఫ్ క్లార్క్‌ని సైతం ప్రభావితం చేశారని హైలెట్ చేశారు. క్లార్క్, హెన్రీలు కుట్రపన్ని ఇంటర్ పోల్ అధికారులకు చిక్కకుండా జాగ్రత్త పడుతున్నారని, అందుకు తగిన సాక్ష్యాదారాలు తనవద్ద ఉన్నాయని గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు.



# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, ఏప్రిల్ 15:** వివిధ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలను తాత్కాలి కంగా వాయిదా వేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ఆ సుంకాల జాబితా నుంచి తొలగిస్తూ చేసిన ప్రకటన మార్కెట్లలో కొత్త ఉత్సాహం నింపింది. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభపడ్డాయి. సెన్సెక్స్ 1500 పాయింట్లకు పైగా లాభపడగా, నిఫ్టీ 500 పాయింట్లు పైకెగసింది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క రోజులో రూ.8.7లక్షల కోట్లు పెరిగి రూ.410.24 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 76,852.06 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభ మైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 76,907.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి, చివరికి 1577.63 పాయింట్ల లాభంతో 76,734.89 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 500 పాయింట్లు లాభపడి 23,328.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.77గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,242 డాలర్ల వద్ద కొనసాగుతోంది. స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రతీకార సుంకాల నుంచి మినహాయిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయం మార్కెట్లో కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నేడు 3 శాతం మేర రాణించాయి. సెన్సెక్స్ 1577 రాణించడంలో ఈ రెండు బ్యాంకులే దాదాపు 638 పాయింట్ల మేర దోహదపడ్డాయి. ఆటో సెక్టార్‌కు కూడా టారిఫ్‌ల నుంచి మినహాయింపు లభిస్తుందన్న అంచనాలతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ మంగళవారం 3 శాతం మేర లాభపడింది. సంవర్ధనా మదర్‌సన్స్, భారత్ ఫోర్జ్, టాటా మోటార్స్ షేర్లు రాణించాయి. అమెరికా మార్కెట్లతో పాటు నేడు ఆసియా మార్కెట్లు రాణించడమూ మన మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపింది. జపాన్, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అమెరికా డాలర్ ఇండెక్స్ బలహీన పడడం మనలాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు కలిసొస్తోందని నిపుణులు చెబుతున్నారు. విదేశీ పెట్టుబడులు తరలిరావడం వల్ల రూపాయి మీద కూడా ఒత్తిడి తగ్గుతుంది.



## వాణిజ్యం

# టిసిఎస్ ఉద్యోగులకు ప్రమోషన్లు

**ముంబై, ఏప్రిల్ 15:** మన దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) గత ఆర్థిక సంవత్సరంలో 1.10 లక్షల మంది నిపుణులకు పదోన్నతులు (ప్రమోషన్లు) కల్పించింది. వృద్ధిని సమర్థవం తంగా నిర్వహించడానికి, ఉద్యోగుల వలసలను నిరోధించడానికి ఈ చర్య తీసుకుంది. వార్షిక వేతన పెంపు వాయిదా పడినప్పటికీ, కంపెనీ ఉద్యోగుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని దీనిని బట్టి తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా గత సంవత్సరం మాదిరిగానే 42,000మంది ఫ్రెషర్స్‌ను నియమించుకోవాలని టీసీఎస్ యోచిస్తోంది. పదోన్నతులు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల వల్ల కంపెనీ ఆర్థిక గణాంకాలపై దాదాపు 1 శాతం ప్రభావం పడిందని సీఎఫ్‌ఓ సమీర్ వెల్లడించారు. గతేడాది డిజిటల్ నైపు ణ్యాలు కలిగిన వారిని టీసీఎస్ ఎక్కువగా నియమించుకుంది. మొత్తం నియామకాల్లో ఈ విభాగం వాటా 40 శాతానికి పెరిగింది. అంతకుముందు ఏడాది చూస్తే ఇది కేవలం 17 శాతంగా ఉంది. ప్రారంభ స్థాయి ఉద్యోగుల కోసం టీసీఎస్ నేషనల్ క్వాలిఫైయర్ టెస్ట్‌ను నిర్వహిస్తోంది. ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా వారిని ప్రైమ్, డిజిటల్, నింజా వంటి వివిధ విభాగాల్లో నియమిస్తోంది. సంఖ్య 6,07,979కి చేరుకుంది. పూర్తి ఆర్థిక సంవత్సరంలో నికరంగా 6,433 మంది ఉద్యోగులు పెరిగారు. వేతన పెంపు వాయిదా పడినప్పటికీ, కంపెనీ వేరియబుల్ పే చెల్లింపులను కొనసాగిస్తోంది. నాల్గవ త్రైమాసికంలో 70 శాతం మంది ఉద్యోగులకు పూర్తి వేరియబుల్ పే చెల్లించగా, మిగిలిన వారికి వారి పనితీరు ఆధారంగా చెల్లింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఇక ఇటీవల డొనాల్డ్ ట్రంప్ సుంకాల నేపథ్యంలో తీవ్ర ఒడుదొడుకులకు లోనైన టీసీఎస్ స్టాక్ ఇప్పుడు పుంజుకుంటోంది. మంగళవారం ఇంట్రాడేలో దాదాపు 3 శాతం లాభంతో రూ.3314.40వద్ద గరిష్టాన్ని తాకినా మళ్లీ వెనక్కి తగ్గింది.




# లేఆఫ్స్‌పై డా.రెడ్డీస్ క్లారిటీ

**ముంబై, ఏప్రిల్ 15:** ప్రముఖ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, 25శాతం ఉద్యోగులను తగ్గించుకునే అవకాశం ఉందనే వార్తలపై తాజాగా సంస్థ అధికారికంగా స్పందించింది. ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఇలా వస్తున్న వార్తలను ఖండించింది. ఇది అవాస్తవమని స్పష్టం చేసింది. అలాంటి చర్యలేమీ తీసుకోలేది వివరించింది. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగానే కంపెనీ లేఆఫ్స్ కార్యక్రమాన్ని చేపట్టనుందని ఇటీవల వార్తలొచ్చాయి. కంపెనీలోని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న 50 నుంచి 55 సంవత్సరాల వయసున్న ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ ఆఫర్ చేసినట్లు పుకార్లు వచ్చాయి. అంతేకాకుండా వివిధ విభాగాల్లో యేడాదికి కోటి రూపాయల జీతం పొందుతున్న అనేక మంది ఉద్యోగులను రాజీనామా చేయాలని సంస్థ ఇప్పటికే కోరినట్లు ఆయా వార్తల్లో తెలిపారు. జాతీయ మీడియా సంస్థలతో సహా చాలా ప్రాంతీయ సంస్థలు ఈ మేరకు కథనాలు ప్రచురించాయి. దీనిపై కంపెనీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. సంస్థలో సిబ్బంది తగ్గింపు వార్తలు అవాస్తవమని స్పష్టం చేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.